07 . 01. 2026

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

బుధవారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 214 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper

## రంగు మారిన సోయాబీన్ పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

**జిల్లా సోయాబీన్ రైతుల సమస్యను అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే పాయల్ శంకర్**



**హైదరాబాద్ వెలుతురు జనవరి 06:** అదిలాబాద్ జిల్లా ప్రధానంగా వ్యవసాయంపై ఆధారపడిన జిల్లా అని, సోయాబీన్ ముఖ్య పంటగా రైతులకు ఆదాయ వనరుగా ఉందని ఎమ్మెల్యే

# కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్

- మన పిల్లలకు మంచి భవిష్యత్ కోసం తపన
- నగరంలోపల ఉన్న పరిశ్రమలను అవతలికి తరలింపు
- నగరంలో పీల్చే గాలి స్వచ్ఛంగా ఉండాలన్నదే లక్ష్యం
- పారిశ్రామక ప్రాంతాలను నివాస యోగ్యంగా మారుస్తాం
- హిల్ట్‌పాలసీపై ప్రకటన చేస్తూ.. మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి



**హైదరాబాద్,జనవరి6 వెలుతురు :** రేపటి తరాల భవిష్యత్ కోసం హిల్ట్‌పాలసీని తీసుకొస్తున్నామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. హిల్ట్‌పాలసీపై చర్చ సంరద్భంగా అసెంబ్లీలో ఆయన మాట్లాడారు. 'హిల్ట్‌పాలసీని సాదాసీదా భూమార్పిడిగా చూస్తున్నారు. దీనిపై సద్విమర్శలు చేస్తే స్వీకరిస్తాం. హిల్ట్ పాలసీ ద్వారా పారిశ్రామిక ప్రాంతం.. నివాస ప్రాంతంగా మారుతుంది. ఓఆర్ఆర్ లోపలి ప్రాంతాల్లో కాలుష్యం లేకుండా చేసేందుకు సీఎం యత్నిస్తున్నారు. నగరంలోని పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలివైపునకు తరలిస్తాం అని అన్నారు. ఈ పాలసీ మేము కొత్తగా చేస్తున్నది కాదు. దీనికోసం విస్తృతంగా చర్చలు జరిగాయి. వనరులు సమకూర్చుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుంది. హిల్ట్ పాలసీ గురించి తెలియకుండా ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారు. పారిశ్రామికవేత్తల భూములను.. ప్రభుత్వ భూములని ప్రచారం చేస్తున్నారు. జీవో ఎంఎస్ 19కు సంబంధించి లీజు భూములపై ప్రభుత్వానికి సర్వాధికారులు ఉంటాయని గత ప్రభుత్వం జీవో తెచ్చింది. స్వచ్ఛందంగా ముందుకు వస్తే భూములు కన్వర్ట్ చేస్తాం. నగరవాసులను కాలుష్యం నుంచి రక్షించాలన్నదే మా లక్ష్యం అన్నారు. మా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి హేతుబద్ధత, శాస్త్రీయత ఉండాలని చూస్తున్నాం. భవిష్యత్ గురించి ఆలోచించే మా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని మంత్రి శ్రీధర్‌బాబు వివరించారు. మనం ఇన్ఫర్మేషన్

# మార్చి నాటికి భూభారతి కొత్త పోర్టల్

- ఒకే గొడుగు కిందకు రెవెన్యూ, సర్వే, రిజిస్ట్రేషన్
- వారం రోజుల్లో మరో 3వేల మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లు
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్ వెలుతురు జనవరి 06:** రెవెన్యూ, స్టాంప్స్ & రిజిస్ట్రేషన్, సర్వే-ల్యాండ్ రికార్డ్స్ విభాగాలను భూభారతి పోర్టల్‌లో ఒకే గొడుగు కిందకు తీసుకువస్తున్నామని ఈ పోర్టల్‌ను మార్చి నాటికి పూర్తి స్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు, పారదర్శకంగా ఉండేలా ఈ పోర్టల్‌ను రూపొందించామని వెల్లడించారు. వ్యవసాయ, వ్యవసాయేతర భూములు, దేవాదాయ, అటవీ, వక్ఫ్ భూములు తదితర అన్ని వివరాలు కనిపించేలా పోర్టల్‌లో పొందుపరిచామని తెలిపారు. మంగళవారం నాడు నాంపల్లిలో తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ (

# సింగరేణిలో త్వరలో క్యాథ్ ల్యాబ్ - భట్టి



**హైదరాబాద్,జనవరి6 వెలుతురు:** సింగరేణి కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. 75 రోజుల్లో గోదావరిఖనిలో క్యాత్ ల్యాబ్ ప్రారంభిస్తామని చెప్పారు. సింగరేణిపై శాసనసభలో సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. 32మంది వైద్యుల కోసం నోటిఫికేషన్ ఇచ్చాం. త్వరలో భర్తీ చేస్తాం. 176 మంది పారామెడికల్ సిబ్బంది నియామక పక్రియ జరుగుతోంది. సింగరేణి ఆస్పత్రుల్లో మార్చి నాటికి వైద్యులు, సిబ్బంది ఖాళీలను భర్తీ చేస్తాం. విశ్రాంత ఉద్యోగులు అక్కడ మందులు అందించేలా చర్యలు చేపడతాం అని భట్టి విక్రమార్క తెలిపారు.

# కాలుష్య నివారణకు ఇవి పాలసీ అమలు

- ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు
- ఈవి వాహనాల ఛార్జింగ్ స్టేషన్ల పెంపునకు చర్యలు
- అసెంబ్లీలో మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



**హైదరాబాద్,జనవరి6 వెలుతురు :** ఈవి వాహనాల బ్యాటరీల సామర్థ్యం పెంపునకు కంపెనీలు చర్యలు చేపట్టాయని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈవి పాలసీ కింద తయారీదారులు, డీలర్లతో భేటీ ఏర్పాటు చేశామని అన్నారు. ఈవి వాహనాల ఛార్జింగ్ స్టేషన్ల సంఖ్య పెంపునకు చర్యలు ఉంటాయన్నారు. మంగళవారం శాసనసభలో పొన్నం మాట్లాడుతూ.. ఈవీ వాహనాల రాయితీ అమలుతో రూ.900 కోట్ల పన్ను నష్టం అని.. ఉద్యోగులు ఈవి వాహనాలు కొనుగోలు చేస్తే 20 శాతం తగ్గింపు ఉంటుందని పొన్నం తెలియజేశారు. ఉద్యోగులకు 20 శాతం వరకు తగ్గించాలని కంపెనీలను కోరామని అన్నారు. ఎంఎన్ సి కంపెనీలు ఈవి వాహానాలు కొనుగోలు చేసేలా విధానం ఉంటుందని, పిఎం ఈ డ్రైవ్ కింద 575 ఆర్టిసి బస్సులు నడుస్తున్నాయని చెప్పారు. కొత్తగా 200కు పైగా ఈవి బస్సులు వస్తున్నాయని, వరంగల్ లో 100, నిజామాబాద్



## 29వ జాతీయ యువజన ఉత్సవం-2026లో పాల్గొననున్న తెలంగాణ యువజన బృందం



# ఆస్పత్రిలో చేరిన సోనియా గాంధీ

- శ్వాసకోశ సంబంధ సమస్యలతో చేరిక



# మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటుదాం

**పార్టీ కేడర్‌కు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పిలుపు**



# వరంగల్ కోట భూ ఆక్రమణలు తొలగించండి

**కోట తెలంగాణ వారసత్వ సంపద**

**సీఎం రేవంత్‌కు కిషన్ రెడ్డి లేఖ**



**న్యూఢిల్లీ,జనవరి6 వెలుతురు:** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మంగళవారం లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. ప్రధానంగా వరంగల్ కోట భూములను భారత పురావస్తుశాఖకు చెందినవిగా గుర్తించాలని సూచించారు. కోట భూముల్లో చేపట్టిన అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. కోట భూముల్లోని ఆక్రమణదారులను తొలగించడం గురించి ఈ లేఖలో ప్రస్తావించారు.దాదాపు 250 సంవత్సరాల పాటు కాకతీయుల రాజధానిగా కీర్తిగడించి

# కేసీఆర్ చెప్పు ధూళికి కూడాసరితూగని రేవంత్

**తెలంగాణ తెచ్చిన మొనగాడు కెసిఆర్**

**రేవంత్ మాత్రం రియల్ బ్రోకర్**

**సర్పంచ్‌లతో ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్**




**జనగామ,జనవరి6 వెలుతురు:** సీఎం రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ చెప్పు ధూళికి కూడా సరితూగడని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. మంగళవారం జనగామలో బీఆర్ఎస్ తరఫున గెలిచిన సర్పంచ్‌లతో ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన .. సీఎం రేవంత్‌రెడ్డిపైన, కాంగ్రెస్ ప్రభుత్వంపైన విమర్శల వర్షం గుప్పించారు. తెలంగాణ తెచ్చిన మొనగాడు కేసీఆర్ అని, అందుకే ఆయన తన తండ్రి అని గర్వంగా చెప్పుకుంటానని కేటీఆర్ అన్నారు. అలాంటి మొనగాడిని సవాలు చేస్తున్న రేవంత్ రెడ్డి అనేటోడు ఆయన చెప్పు ధూళికి కూడా సరిపోడని వ్యాఖ్యానించారు. కేసీఆర్ ఒక్క ప్రెస్ మీట్ పెడితెనే రేవంత్ రెడ్డి ఆగమాగం అయితున్నడని, ఆయన అసెంబ్లీకి వచ్చి మాట్లాడితే అక్కడే గుండె ఆగి సస్తడని అన్నారు. రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో మంచి ఫలితాలను సాధిద్దామని ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ సూచించారు. కేసీఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రి చేయాలన్న ఆలోచనతోనే ఓటు వేసి ఆయనను గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన ప్రతి ఒక్క సర్పంచి మున్సిపల్ ఎన్నికల్లోనూ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయాలని కోరారు. వరంగల్ జిల్లాలో సర్పంచులు పెద్ద సంఖ్యలో గెలిచారని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని

# టీమ్ వర్క్‌తో రాష్ట్ర బ్రాండ్ నిర్మాణం

- పెట్టుబడుల వెల్లువతో ఆశాజనక పరిస్థితి,
- మంత్రులు, అధికారుల పనితీరే కారణం
- పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశంలో బాబు

**అమరావతి,జనవరి6 వెలుతురు:** 2025 ఏడాదిలో పెట్టుబడులు అద్భుతంగా వచ్చాయని... అదే ఉత్సాహంతో 2026లో పనిచేయాలని మంత్రులు, అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుసూచించారు. 2025లో అంతా కలిసి టీమ్ వర్క్ చేశామని... అందుకే మంచి ఫలితాలు వచ్చాయని అన్నారు. మంగళవారం నాడు సచివాలయంలో సీఎం అధ్యక్షతన 14వ ఎస్ఐపీబీ రాష్ట్ర స్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రాభివృద్ధికి మంత్రులు, అధికారులు అద్భుతంగా పని చేశారంటూ కితాబిచ్చారు. గత ప్రభుత్వ పాలనలో పోయిన బ్రాండ్ తిరిగి వచ్చిందని.. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు



వెలుతురు

## 29వ జాతీయ యువజన ఉత్సవం-2026లో పాల్గొననున్న తెలంగాణ యువజన బృందం

**హైదరాబాద్ వెలుతురు జనవరి 6, 2026:**

2026 జనవరి 9 నుంచి 12 వరకు ఢిల్లీలో జరగనున్న 29వ జాతీయ యువజన ఉత్సవం (ఎన్‌వైఎఫ్)- 2026లో తెలంగాణ రాష్ట్ర యువజన బృందం పాల్గొననుంది. ፡వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ (వీబీవైఎల్?డీ) 2026፡ కు ముందస్తు కార్యక్రమంగా కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా ఎంపికైన యువజన ప్రతినిధులను సన్మానించేందుకు తెలంగాణ ప్రభుత్వ యువజన సర్వీసుల శాఖ సమన్వయంతో ፡మై భారత్ తెలంగాణ፡ ఈ రోజు తెలంగాణ లోక్‌భవన్‌లో (రాజ్ భవన్) వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించింది. 29వ జాతీయ యువజన ఉత్సవం 2026లో పాల్గొనడానికి తెలంగాణ నుంచి మొత్తం 68 మంది యువజన ప్రతినిధులు ఎంపికయ్యారు. వీరిలో ፡వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్፡ విభాగంలో 45 మంది.. సాంస్కృతిక విభాగంలో 23 మంది ప్రతినిధులు ఉన్నారు. దేశవ్యాప్తంగా వచ్చే 3,000 మందికి పైగా యువతతో కలిసి వీరు ఈ ఉత్సవంలో పాల్గొంటారు. గౌరవనీయులైన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సమక్షంలో ፡వికసిత్ భారత్ ఏ2047፡ నిర్మాణానికి సంబంధించిన వినూత్న ఆలోచనలను వీరు పంచుకుంటారు. 2026 జనవరి 12న ఢిల్లీలోని భారత్ మండపంలో ఈ ఉత్సవ ముగింపు వేడుకలు జరగనున్నాయి. ఈ ప్రత్యేక కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ యువ ప్రతినిధులతో మాట్లాడారు. దేశ నిర్మాణానికి సంబంధించిన ఆలోచనలను ప్రధాన మంత్రి ముందు ఆత్మవిశ్వాసంతో పంచుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. యువజన ప్రతినిధులకు ፡వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ (వీబీవైఎల్?డీ) 2026፡ లక్ష్యాలు, ప్రాముఖ్యతను తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ (ఎస్ఏటీజీ) ఉపాధ్యక్షులు- కార్యనిర్వాహక డైరెక్టర్, యువజన సర్వీసుల కమిషనర్ (ఇన్‌ఛార్జ్) డాక్టర్ ఏ. సోనీబాల దేవి (ఏఎఫ్ఎశ్) వివరించారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ కార్యనిర్వాహక డైరెక్టర్ శ్రీ కే. వేణుగోపాల్ రావు, మై భారత్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ జీ. రాజేష్, హైదరాబాద్ జిల్లా యువజన అధికారి ఖుష్బూ గుప్త, రంగారెడ్డి జిల్లా యువజన అధికారి టీ. ఇషయా, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కేసీఆర్ చెప్పు ధూళికి కూడాసరితూగని రేవంత్

బెదిరింపులకు పాల్పడ్డా, ఒత్తిళ్లకు గురిచేసినా పార్టీ కోసం నిలబడ్డారని ప్రశంసించారు. బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు, నాయకుడికి ధన్యవాదాలు చెప్పారు. జనగామ ర్యాలీ చూస్తే 'కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి అయ్యారు' అనిపించిందని అన్నారు. ప్రజలు గులాబీ జెండాను చూడగానే చప్పట్లు కొడుతుంటే సంతోషం అనిపించిందని, కాళోజీ మాటలు గుర్తొచ్చాయని అన్నారు. కేసీఆర్ ఎప్పుడు ముఖ్యమంత్రి అయితారా అని ప్రజలు కసితో ఎదురుచూస్తున్నారని చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో ఏ పాత్ర లేకున్నా అన్ని పదవులు ఇచ్చిన పార్టీని వదిలి కడియం శ్రీహరి సీఎం రేవంత్ రెడ్డితో కలిశాడని విమర్శించారు. ఇక్కడి నిబద్ధత కలిగిన కార్యకర్తలు బీఆర్ఎస్ బలపర్చిన 150 మంది సర్పంచులను గెలిపించారని మెచ్చుకున్నారు. చాకలి ఐలమ్మ, షేక్ బందగీ, దొడ్డి కొమురయ్య, రాణి రుద్రమదేవి పుట్టిన గడ్డ ఇదని కేటీఆర్ కీర్తించారు. సీఎం రేవంత్‌రెడ్డిపైన, రాష్ట్ర ప్రభుత్వంపైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. రేవంత్‌రెడ్డి పాలన చేతగాక బీఆర్ఎస్ మీద నిందలు వేస్తున్నాడని ఆరోపించారు. ఏదో అడ్డిమారి గుడ్డిసూటిల సీఎం అయిన రేవంత్‌రెడ్డి.. మూడేళ్లు టైమ్‌పాస్ చేసిపోక అవాకులు, చెవాకులు పేలుతున్నాడని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డికి రైతులకు యూరియా ఇయ్య చేతగాదుగానీ.. అబద్ధాలు అనర్గళంగా వస్తయని ఎద్దేవా చేశారు.'కేసీఆర్‌ను మల్ల మొలకెత్తనియ్యను' అంటూ సీఎం రేవంత్‌రెడ్డి శపథం చేయడంపైనా కేటీఆర్ ÷రైయ్యారు. 'నువ్వేంది కేసీఆర్‌ను మొలకెత్తనియ్యకపోయేది' అని ఘాటుగా వ్యాఖ్యానించారు. మీ కాంగ్రెస్ పార్టీ 60 ఏండ్లు తెలంగాణను తొక్కిపట్టిందని, తెలంగాణను మొలకెత్తనివ్వమని విర్రవీగిందని, అసుంటి కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి తెలంగాణను మొలిపించిన మొగోడు, మొనగాడు కేసీఆర్ అని వ్యాఖ్యానించారు. రైతులకు యూరియా ఇవ్వడంలో రేవంత్‌రెడ్డి సర్కారు పూర్తిగా విఫలమైందని కేటీఆర్ విమర్శించారు. సరిపడా యూరియా అందక రైతులు గోస పడుతున్నరని ఆవేదన వెలిబుచ్చారు. 'రేవంత్ పాలనలో యూరియా షాప్‌ల లేదు, యాప్‌ల లేదు' అని ఎద్దేవా చేశారు. ఇప్పుడు కొత్తగా కార్డు అంటూ కొత్త పాట అందుకున్నరని అన్నారు. 'రైతులకు యూరియా తెలివిలేక నాటకాలాడుతున్న దద్దమ్మలు ఈ కాంగ్రెసోళ్లు' అని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో రైతులకు సరిపడా ఎరువులు అందాయని, ఎరువుల దుకాణాల ముందు రైతులు లైన్‌లలో నిలబడాల్సిన అసవరం రాలేదని కేటీఆర్ గుర్తుచేశారు. కేసీఆర్ స్వయంగా రైతు కాబట్టి రైతుల సమస్యలు తెలుసని, ఆయన రేవంత్‌రెడ్డిలా రియల్ ఎస్టేట్ బ్రోకర్ కాదని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

## రంగు మారిన సోయాబీన్ పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

పాయల్ శంకర్ అసెంబ్లీలో తెలిపారు. అయితే ఈ ఏడాది వాతావరణ పరిస్థితుల కారణంగా సోయాబీన్ పంటలో రంగు (Discolored) మారిందని పేర్కొన్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న FAQ (Fair Average Quality) నిబంధనల ప్రకారం రంగు మారిన సోయాబీన్ కొనుగోలుకు అర్హత లేకపోవడం వల్ల రైతులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంటున్నారు అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం ముందుకొచ్చి, రంగు మారిన సోయాబీన్ కొనుగోలులో వచ్చే నష్టాన్ని 50 శాతం వరకు భరించేందుకు సిద్ధంగా ఉందని స్పష్టం చేసిన విషయాన్ని సభ దృష్టికి తీసుకువచ్చారు. అందువల్ల, రైతుల ప్రయోజనాల దృష్ట్యా మిగిలిన నష్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించి, రంగు మారిన సోయాబీన్‌ను కూడా కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ గట్టిగా డిమాండ్ చేశారు. ఇలా చేస్తేనే అదిలాబాద్ జిల్లా రైతులకు న్యాయం జరిగి, వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని అన్నారు. రైతులను ఆదుకునే దిశగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఆయన అసెంబ్లీలో కోరారు.

## టీమ్ వర్క్‌తో రాష్ట్ర బ్రాండ్ నిర్మాణం

వచ్చాయన్నారు. భారీ పరిశ్రమలు ఏపీలో పెట్టుబడులు పెడుతున్నాయని తెలిపారు. టాటా, జిందాల్, బిర్లా, అదానీ, రిలయన్స్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి ప్రముఖ సంస్థలు ఏపీలో పెట్టుబడులు పెట్టాయని సీఎం అన్నారు. ఏ చిన్న పొరపాటు తావివ్వకుండా మంత్రులు, అధికారులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సులో ఫలితాలు రావాలనే లక్ష్యంతో పని చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు.. విద్యుత్ రంగంలో అద్భుతంగా పనిచేశామన్నారు. 13 పైసలు విద్యుత్ ఛార్జీలు తగ్గించామని సీఎం వెల్లడించారు. రూ. 4500 కోట్ల ట్రూఅప్ ఛార్జీల భారాన్ని ప్రజలపై వేయకుండా ప్రభుత్వమే భరించాలని నిర్ణయించామన్నారు. విద్యుత్ కొనుగోళ్ల ధరలను కూడా తగ్గించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం పడకుండా చూడడం తనకు చాలా సంతోషాన్నిచ్చిందని అన్నారు. విద్యుత్ రంగంలో ప్రభుత్వం చేసిన కృషి వల్లే డేటా సెంటర్లు వచ్చాయని సీఎం తెలిపారు. విద్యుత్ రంగంతో పాటు వివిధ రంగాల్లో పెట్టుబడులు బాగా వచ్చాయన్నారు. దావోస్ సదస్సుకు వెళ్లామని.. ఏపీ బ్రాండ్ ప్రమోట్ చేయగలిగామని అన్నారు. అలాగే విదేశీ కంపెనీలను ఆకర్షించగలిగామని సీఎం తెలిపారు. గూగుల్ సెంటర్ ఏపీకి తీసుకురావడానికి లోకేష్ కృషి చేశారని తెలిపారు. సక్సెస్ ఇచ్చే కిక్ అద్భుతంగా ఉంటుందని... ఆ కిక్ కోసం అందరూ పని చేయాలని సూచించారు.

## ఆస్పత్రిలో చేరిన సోనియా గాంధీ

న్యూఢిల్లీ,జనవరి6 :కాంగ్రెస్ పార్లమెంటరీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ అస్వస్థతకు గురయ్యారు. ఈ క్రమంలో ఆమెను కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆస్పత్రిలో చేర్పించారు. సోనియాగాంధీ తీవ్రమైన దగ్గుతో బాధపడుతున్న నేపథ్యంలో ఆమెను వైద్యులు పర్యవేక్షణలో ఉంచారు. ఆస్పత్రి వర్గాల సమాచారం ప్రకారం.. సోనియా గాంధీకి సీనియర్ పల్మనాలజిస్ట్ పర్యవేక్షణలో చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి స్థిరంగానే ఉన్నట్లు తెలుస్తోంది. ఢిల్లీలో నెలకొన్న తీవ్ర వాయు కాలుష్యం కారణంగానే సోనియా గాంధీకి ఈ అనారోగ్యం ఏర్పడినట్లు ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. కాలుష్య స్థాయిలు పెరగడంతో శ్వాసకోశ సంబంధిత సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉందని వైద్యులు సూచించారు. వైద్యుల సూచనల మేరకు సోనియాగాంధీకి అవసరమైన పరీక్షలు నిర్వహిస్తున్నారు. పరిస్థితిని నిశితంగా వైద్యులు గమనిస్తున్నట్లు సమాచారం. కాగా గతంలోనూ సోనియాగాంధీ పలు ఆరోగ్య సమస్యలతో ఆస్పత్రిలో చికిత్స పొందిన విషయం తెలిసిందే.

## మార్చి నాటికి భూభారతి కొత్త పోర్టల్

(ట్రెస్సా) 2026 డైరీని మంత్రిగారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆనాటి ప్రభుత్వ పదేళ్ల పాలనలో రెవెన్యూ వ్యవస్థలో ఎదుర్కొన్న సమస్యల నుంచి విముక్తి లభిస్తుందనే నమ్మకంతో తెలంగాణ ప్రజానీకం ఇందిరమ్మ ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పదేళ్ల కాలంలో భ్రష్టు పట్టిన రెవెన్యూ వ్యవస్థను ఒక్కో మెట్టు పేర్చుకుంటూ గ్రామ స్థాయి వరకు బలోపేతం చేశామని ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చామని అయితే ఇవి సరిపోవని ఇంకా చేయాల్సింది ఎంతో ఉందని మంత్రి గారు అన్నారు. రాష్ట్రంలో దశాబ్దాలుగా సాగుతున్న భూవివాదాలకు శాశ్వత పరిష్కారం లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచనకు అనుగుణంగా గడచిన




రెండేళ్లలో ఎన్నో విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకున్నామని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి పోర్టల్ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. తెలంగాణ రైతుల భూములకు సంబంధించి గుండెకాయలాంటి సర్వే విభాగాన్ని పటిష్టపరుస్తున్నామని ఇందులో భాగంగా ఇప్పటికే 3500 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లను తీసుకోవడం జరిగిందని వారం రోజుల్లో మరో మూడువేల మందిని తీసుకోబోతు న్నామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు తమ ప్రభుత్వం అర్థం చేసుకుందని, రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక ఇబ్బందుల వల్లే కొంత ఆలస్యం జరుగుతుందని ప్రభుత్వం తరపున ప్రభుత్వ ఉద్యోగులకు అందాల్సిన అన్ని ప్రయోజనాలను అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రెస్సా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వంగా రవీందర్ రెడ్డి, గౌతమ్ కుమార్, కోశాధికారి రమణారెడ్డి, కల్చరల్ డైరెక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి, టిఎన్‌జీవో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏలూరి శ్రీనివాస్, జగదీష్, ఆర్డీవో ఉపేందర్ రెడ్డి జిహెచ్ఎంసీ జోనల్ కమీషనర్ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ కోట భూ ఆక్రమణలు తొలగించండి

ఘనమైన చారిత్రక నేపథ్యం, సాంస్కృతిక వైభవంతో అలరారిన ఓరుగల్లు పట్టణం.. తెలంగాణ వారసత్వ సంపదకు నిలయంగా విరాజిల్లుతోందని వ్యాఖ్యానించారు కిషన్‌రెడ్డి. కాకతీయుల కాలంలో ఇతర రాజ్యాల నుంచి ఎదురయ్యే దండయాత్రల నుంచి రాజధానికి రక్షణ కల్పించటం కోసం ఒక ప్రణాళిక ప్రకారం 7 ప్రాకారాలతో వరంగల్ కోటను ఎంతో పకడ్బందీగా నిర్మించారని పేర్కొన్నారు. ఢిల్లీ సుల్తానులు, హైదరాబాద్ నవాబుల దాడులను ఎదుర్కొన్న కోటని అభివర్ణించారు. నేటికీ కాకతీయుల శౌర్య పరాక్రమాలకు ప్రతీకగా నిలిచిందని చెప్పుకొచ్చారు. ప్రతిరోజూ వేలాదిమంది పర్యాటకులు ఈ కోటను సందర్శించి కోటలో దాగి ఉన్న శిల్ప సంపద, నిర్మాణ నైపుణ్యం, వందలాది ఆలయాలు, వాటి నేపథ్యం, కోట ప్రాధాన్యం గురించి తెలుసుకుంటున్నారని వెల్లడించారు కిషన్‌రెడ్డి. పర్యాటకులను మరింతగా ఆకర్షించేందుకు కేందప్రభుత్వం ఇటీవలే సౌండ్, ఇల్యూమినేషన్ లైటింగ్ వ్యవస్థను కూడా ఏర్పాటు చేసిందని వివరించారు. ఆర్కియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (ం÷ూఎ) పర్యవేక్షణలో ఉన్న వరంగల్ కోట పరిరక్షణకు, నిర్మాణాల పునరుద్ధరణకు కేంద్ర ప్రభుత్వం నిరంతరం చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. ఎంతో చారిత్రక నేపథ్యం కలిగిన ఈ వరంగల్ కోటకు చుట్టూ ఉన్న 7 ప్రాకారాల్లో ప్రస్తుతం 3 ప్రాకారాలు మాత్రమే మిగిలి ఉన్నాయని తెలిపారు కిషన్‌రెడ్డి. 3 ప్రాకారాలతో పాటు ఇతర ప్రాకారాలను కొంతమంది స్థానికులు ఆక్రమించి కోట భూముల్లో అనేక అక్రమ కట్టడాలు నిర్మించారని వెల్లడించారు. వరంగల్ కోట అధీనంలో ఉన్న ఒక స్మారక ప్రదేశమని, దీనికి సంబంధించిన భూములను ఆక్రమించడం, అందులో అక్రమంగా నిర్మాణాలను నిర్మించడం చట్టరీత్యానేరమని చెప్పుకొచ్చారు. వెంటనే ఆక్రమించిన భూములను ఖాళీ చేయాలని కోరుతూ ం÷ూఎ అధికారులు ఆక్రమణదారులకు పలుమార్లు నోటీసులు ఇచ్చారని ప్రస్తావించారు కిషన్‌రెడ్డి. దే విషయాన్ని తెలియజేస్తూ తాను కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ం÷ూఎ అధికారులు 04.11.2022న అలాగే, ఇటీవల 01.12.2025న వరంగల్ జిల్లా కలెక్టర్‌కి పలుమార్లు లేఖలు రాశానని గుర్తుచేశారు. తాను లేఖ రాసిన కోట భూములను పరిరక్షించటానికి వరంగల్ జిల్లా కలెక్టర్ ఎటువంటి చర్యలు ఎందుకు చేపట్టలేదని ప్రశ్నించారు. వెంటనే అక్రమ నిర్మాణాలను తొలగించాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

## కాలుష్య నివారణకు ఇవి పాలసీ అమలు

లో 50 బస్సులు వస్తున్నాయని పేర్కొన్నారు. 15 ఏళ్లు దాటిన వాహనాలను స్క్రాప్ చేయాలని, స్క్రాప్ పాలసీ కింద ప్రోత్సాహం ఇచ్చేలా జివో తీసుకువచ్చామని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. మంగళవారం శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా మంత్రి ఈ కీలక ప్రకటన చేశారు. తాము అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ఈవీ పాలసీని తీసుకువచ్చామని, ఈ ఏడాది కాలంలో లక్ష ఈవీ వాహనాలు అమ్ముడయ్యాయని వెల్లడించారు. కాలుష్యం తగ్గాలంటే ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగాలని భాజపా ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాలపై కేంద్రం సబ్సిడీ ఇస్తోందని.. రాష్ట్ర ప్రభుత్వం కూడా అలా ఇస్తోందా? అని ప్రశ్నించారు. ఛార్జింగ్ స్టేషన్లు లేకపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో ఈవీలను తక్కువగా వినియోగిస్తున్నారు. రాష్ట్రం మొత్తంపై ఆ తరహా వాహనాలు 70 వేలే నడుస్తున్నాయి. కాలుష్యం తగ్గాలంటే ఈ సంఖ్య పెరగాలి. రోడ్ ట్యాక్స్, వెహికిల్ ట్యాక్స్ మినహాయిస్తూ ప్రభుత్వం ప్రోత్సహించాలి. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు ఎలక్ట్రిక్ వాహనాలు వాడాలి. ప్రభుత్వం ఆ దిశగా కృషి చేయాలని వెంకట రమణారెడ్డి అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల మీద కేంద్రం సబ్సిడీ ఇస్తుంది.. తెలంగాణ ప్రభుత్వం ఎలక్ట్రిక్ వాహనాల మీద సబ్సిడీ ఇస్తుందా? కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి ప్రశ్నించారు. గ్రామీణ ప్రాంతాల్లో 40శాతం మాత్రమే ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం ఉందని తెలిపారు.ఛార్జింగ్ స్టేషన్లు లేకపోవడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఎలక్ట్రిక్ వాహనాలను వాడటం లేదని.. తెలంగాణలో 70 వేల ఎలక్ట్రిక్ వాహనాలే నడుస్తున్నాయని వెల్లడించారు. పొల్యూషన్ తగ్గాలంటే ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగాలి.. రోడ్ ట్యాక్స్, వెహికిల్ ట్యాక్స్ మినహాయిస్తూ.. ప్రోత్సహించాలని కోరారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు ఎలక్ట్రిక్ వాహనాలు వాడాలని తెలిపారు. ప్రభుత్వం ఆ దిశగా కృషి చేయాలని చెప్పారు. త్రీ వీలర్, ఫోర్ వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలపై ప్రమోట్ చేయాలని సిర్పూర్ బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు తెలిపారు. 'హైదరాబాద్‌ను పొల్యూషన్ ఫ్రీ చేయాలంటే.. ఎలక్ట్రిక్ వాహనాలను వాడాలి.. ఎలక్ట్రిక్, సోలార్ ప్యానెల్ తో నడిచే వాహనాలను ప్రోత్సహించాలి.. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగాలంటే పెద్ద ఎత్తున సబ్సిడీలు కల్పించాలి.. పార్కింగ్ స్థలాల్లో ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలి.. ఇవీ పాలసీని తీసుకుని వస్తున్నందుకు ధన్యవాదాలు' అని ఎమ్మెల్యే వెల్లడించారు. హైదరాబాద్‌ను కాలుష్య రహితంగా మార్చాలంటే ఈవీలను వాడాలని చెప్పారు. వినియోగం పెరిగేందుకు పెద్ద ఎత్తున సబ్సిడీలు కల్పించాలని.. పార్కింగ్ స్థలాల్లో ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈవీ పాలసీ తీసుకొస్తున్నందుకు ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్

రెవల్యూషన్‌లో ఉన్నామని, అంతరిక్షంలో ఇళ్లు కట్టుకోబోతున్నామని గొప్పలు చెప్పుకుంటున్నాం కానీ, ఈ భూమిపై పుట్టిన జీవికి స్వచ్ఛమైన గాలి, నీరు అందించలేని అసమర్థ నాగరికతలో ఉన్నామనేది చేదు నిజం. అభివృద్ధి పేరిట జరుగుతున్న పర్యావరణ విధ్వంసాన్ని ఆపి, రాబోయే తరాలకు ఒక 'క్లీన్ ఎన్విరాన్ మెంట్'ను అందించడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం 'హిల్ట్' పాలసీకి శ్రీకారం చుట్టిందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. చాలా మంది హిల్ట్ పాలసీని కేవలం పారిశ్రామిక ప్రాంతాలను నివాస ప్రాంతాలుగా మార్చే ఒక సాదాసీదా 'ల్యాండ్ ట్రాన్స్‌ఫార్మేషన్' పక్రియగా చూస్తున్నారు. కానీ ఇది కేవలం రెవెన్యూ రికార్డుల్లో మార్పు కాదు. 'పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలికి తరలించి, మన పిల్లలకు పీల్చేందుకు స్వచ్ఛమైన గాలిని, తాగేందుకు విషరహితమైన నీటిని అందించాలన్నదే మా సంకల్పం. ఇది రాబోయే తరాల కోసం మా ప్రభుత్వం వేస్తున్న ఆరోగ్యకరమైన పునాది అని మంత్రి వివరించారు. 1970వ దశకంలో హైదరాబాద్ పారిశ్రామిక ప్రస్థానం మొదలైంది. అప్పట్లో బాలానగర్, సనత్ నగర్, ఉప్పల్, జీడిమెట్ల వంటి ప్రాంతాలు నగరం వెలుపల ఉండేవి. కానీ నేడు..ఈ ప్రాంతాలు నగరం నడిబొడ్డున చేరాయి. ఫ్యాక్టరీ గోడ పక్కనే అపార్ట్‌మెంట్లు వెలిశాయి. పరిశ్రమల చిమ్నీల నుండి వచ్చే విషపూరిత పొగ నేరుగా బెడ్‌రూమ్‌ల్లోకి ప్రవేశిస్తోంది. నివాస గృహాలకు, పరిశ్రమలకు మధ్య ఉండాల్సిన 'బఫర్ జోన్' మాయమైపోయింది. మనం మన పిల్లల కోసం కోట్ల ఆస్తులు కూడబెట్టవచ్చు కానీ, వారు పీల్చే గాలి, తాగే నీరు విషతుల్యం అయితే ఆ ఆస్తుల వల్ల ఉపయోగం ఏంటని మంత్రి ప్రశ్నించారు. ఇది 'బిడ్డలకు బంగారు గిన్నెలో విషం ఇచ్చి తాగమన్నట్టు' ఉంటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి ఒక్కసారి నాశనమైతే తిరిగి రాదని, మనం ఈ భూమికి యజమానులం కాదని, కేవలం ధర్మకర్తలం మాత్రమేనని గుర్తుచేశారు. చరిత్రలో గొప్ప మార్పులన్నీ ఒకే అడుగుతో మొదలవుతాయని, అభివృద్ధి పేరిట జరుగుతున్న విధ్వంసాన్ని ఆపడానికి ఆ మొదటి అడుగు తెలంగాణ నుండే ఎందుకు పడకూడదని మంత్రి శ్రీధర్ బాబు ఉద్ఘాటించారు. రాజకీయ విమర్శలు పట్టించుకోకుండా, నేల మనుగడ కోసం, పిల్లల ప్రాణాలను కాపాడటం కోసం ఈ చారిత్రక బాధ్యతను ప్రభుత్వం భుజానెత్తుకుందని ఆయన స్పష్టం చేశారు. పరిశ్రమలను జనావాసాలకు దూరంగా తరలించడం ద్వారా హైదరాబాద్‌ను కేవలం కాంక్రీట్ వనంగా కాకుండా, ఒక నివాసయోగ్యమైన మహా నగరంగా మార్చడమే 'హిల్ట్' పాలసీ అంతిమ లక్ష్యమని ఆయన వ్యాఖ్యానించారు.

## సింగరేణి భూ సేకరణ వ్యవహారం

- ఇండ్లను కూల్చివేతపై మండిపడ్డ గ్రామస్థులు
- ఆందోళనకు దిగడంతో ట్రాఫిక్ జామ్

**పెద్దపల్లి,జనవరి6( వెలుతురు):**

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం బుధవారంపేట గ్రామ పంచాయతీ పరిధిలో మంగళవారం తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. రామగుండం 3 ఏరియా ఓసీపీ 2 విస్తరణలో భాగంగా సింగరేణి యాజమాన్యం భూసేకరణ పనులను ప్రారంభించడంతో గ్రామస్తులు ఆందోళనకు దిగారు. తమకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా.. ఎలాంటి నోటీసులు జారీచేయకుండానే ఇండ్లను కూల్చివేశారని బాధితులు ఆగ్రహం వ్యక్తంచేశారు. కొద్దిరోజుల క్రితమే బుధవారంపేటలో ఉన్న పాత నిర్మాణాలకు ఇంటి నెంబర్లు కేటాయించిన అధికారులు, కొత్తగా వెలిసిన ఇండ్లకు అనుమతి ఇవ్వకుండా ఆదేశాలిచ్చారు. బుధవారంపేట గ్రామాన్ని పూర్తిగా సింగరేణి సేకరించాలని, లేదంటే పనులను అడ్డుకుంటామని గ్రామస్తులు హెచ్చరించినా కొద్ది రోజులుగా ఆ గ్రామంలో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ నేపథ్యంలో మంగళవారం రామగిరి పర్యటనకు వచ్చిన జిల్లా కలెక్టర్, రెవెన్యూ, సింగరేణి అధికారుల సమక్షంలో అక్రమ కట్టడాలనే నెపంతో బుధవారంపేటలోని పలువురు బాధితుల ఇండ్లను కూల్చివేశారు. 'అయితే ఈ కూల్చివేతకు ముందు తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వలేదని, ఆ ఇండ్ల వద్ద ఎవరులేని సమయంలోనే అధికారులు యంత్రాలతో ఇళ్లను నేలమట్టం చేశారని బాధితులు వాపోయారు. దాంతో ఆగ్రహించిన బుధవారంపేట గ్రామస్తులు మంథని?పెద్దపల్లి ప్రధాన రహదారిపై ధర్నా చేపట్టారు. సొంత పట్టా భూముల్లో ఇండ్లు నిర్మించుకుంటే ఎలా అక్రమమవుతాయి? నోటీసులు



లేకుండా కూల్చివేతకు ఎవరు అనుమతి ఇచ్చారు?' అంటూ బాధితులు అధికారులను ప్రశ్నించారు.'జిల్లా కలెక్టర్ స్వయంగా అక్కడే ఉండి కూల్చివేతకు ఆదేశాలు ఇచ్చారని ఆరోపిస్తూ, కలెక్టర్ వచ్చి సమాధానం చెప్పేవరకు ఆందోళన విరమించేది లేదని భీష్మించారు. ధర్నా కారణంగా మంథని–పెద్దపల్లి ప్రధాన రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోయి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమాచారం అందుకున్న గోదావరిఖని వన్, టూ టౌన్ సీఐలు, ఎస్సైలు శ్రీనివాస్, దివ్యతోపాటు స్పెషల్ పార్టీ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని గ్రామస్తులతో చర్చలు జరిపారు. అయినప్పటికీ బాధితులు తమ ఆందోళనను విరమించేందుకు ససేమిరా అన్నారు.దనంతరం గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ ఘటనా స్థలానికి చేరుకొని బాధితులను శాంతింపజేస్తూ సానుకూలంగా చర్చలు జరిపారు. తమ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు ఆందోళనను విరమించారు. అయితే నోటీసులు లేకుండా, బాధితులకు సమాచారం ఇవ్వకుండా జరిగిన కూల్చివేతపై సమగ్ర విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని గ్రామస్తులు, ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటుదాం



**సంగారెడ్డి,జనవరి6 వెలుతురు:**

రానున్న మున్సిపల్ ఎన్నికల్లో సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాల్టీల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని పార్టీ కేడర్‌కు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ టి. జగ్గారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం సంగారెడ్డిలో స్థానిక, సదాశివపేట మున్సిపల్ ఎన్నికల సమావేశాన్ని జగ్గారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మాట్లాడుతూ.. తనను మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి పిలవద్దని కేడర్‌కు స్పష్టం చేశారు. భవిష్యత్ ఎమ్మెల్యే అభ్యర్థి నిర్మలా జగ్గారెడ్డిని ఈ ఎన్నికల ప్రచారానికి పిలవాలని పార్టీ కేడర్‌కు ఆయన సూచించారు. ఈ ఎన్నికల్లో టికెట్ల కోసం తన వద్దకు ఎవరూ రావద్దన్నారు. తాను ప్రచారానికి రాకున్నా.. ఈ జగ్గారెడ్డిని సంగారెడ్డి పట్టణ ప్రజలు నమ్ముతారని విశ్వాసం వ్యక్తం చేశారు. మీ గెలుపు కోసం చేసే వాగ్దానాలన్నీ తానే తీరుస్తానంటూ కేడర్‌కు ఈ సందర్భంగా జగ్గారెడ్డి భరోసా ఇచ్చారు. తన జీవితంలో మొత్తం పోలీసులను ఎదిరించి రాజకీయం చేశానని గుర్తు చేశారు. పోలీసులను అడ్డు పెట్టుకుని తానెప్పుడు రాజకీయం చేయలేదని చెప్పారు. అధికారంలో ఉన్నామని.. పోలీసులను అడ్డం పెట్టుకొని గెలవాలని చూడవద్దని పార్టీ నేతలకు ఈ సందర్భంగా ఆయన హితవు పలికారు. ఈ ఎన్నికల్లో టికెట్ల కోసం గాంధీ భవన్‌కు వెళ్లి పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌ను కలిసి ఇబ్బంది పెట్టొద్దన్నారు. ఎన్నికల ప్రచారంలో మీరు ఏం హామీలు ఇస్తారో.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి వాటిని నెరవేర్చే బాధ్యత తనదని జగ్గారెడ్డి స్పష్టం చేశారు. ఈ ఎన్నికల బరిలో పార్టీ నిలబెట్టిన అభ్యర్థులను ఓడించాలని చూసే వారిపై వేటు ఖాయమని నేతలను జగ్గారెడ్డి హెచ్చరించారు. సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా కూన సంతోష్ ఉంటారని ఈ సందర్భంగా జగ్గారెడ్డి ప్రకటించారు. బీసీ, బీసీ మహిళా, జనరల్ ఇలా ఏ కేటగిరి అయినా.. ఆయనే మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా ఉంటారని స్పష్టం చేశారు. సంగారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ అభ్యర్థిగా షఫీ హాఫీజ్ ఉంటారని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

## దేశ భవిష్యత్తును నిర్మించే మౌన కర్మాగారం

# సరస్వతి శిశు మందిర్




- నవ భారతాన్ని నిర్మించే శిల్పులు శిశుమందిర్ గురువులు
- నేను ఇదే స్కూల్లో రేకుల షెడ్డు కింద చదువుకున్నా..
- సంస్కారం సైన్స్, స్పోర్ట్స్, శిశుమందిర్
- సంస్కారం, క్రమశిక్షణ, దేశభక్తి శిశు మందిర్ లోనే నేర్చుకున్నా
- నా పార్లమెంట్ పరిధిలోని శిశు మందిర్ లకు పక్కా భవనాలు నిర్మిస్తా
- శిశు మందిర్ లోని 9, 10వ తరగతి విద్యార్థులందరికీ సైకిళ్లు ఇస్తున్నా
- ల్యాప్ టాప్ లు, ఇతర సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తా
- శిశు మందిర్ లో చదువుకోవడం నా అదృష్టం చదువుకోలేకపోవడం నా పిల్లల దురదృష్టం
- పాలకుల నిర్లక్ష్యంవల్ల పాఠశాలల్లో విద్యా వ్యవస్థ నిర్వీర్యమవుతోంది
- కనీస సౌకర్యాల్లేక అల్లాడుతున్నాయి
- విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డు ఊసే లేదు
- యువతకు స్కూటీ హామీ జాడే లేదు
- ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు టెన్త్, ఇంటర్, డిగ్రీ, పీజీ వారీగా డబ్బులిస్తామని ఆశ చూపారు
- సర్కార్ హామీలు, నిధులపై ఆధారపడకుండా పిల్లల భవిష్యత్తుకు పాటుపడుతున్న సంస్థ శిశు మందిర్
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు
- కరీంనగర్ సరస్వతి శిశు మందిర్ లో క్రీడా జ్యోతిని వెలిగించి 'ఖేల్ ఖుద్ద కార్యక్రమాన్ని ప్రారంభించిన బండి సంజయ్

**కరీంనగర్ వెలుతురు జనవరి 06:**
దేశ భవిష్యత్తును నిర్మించే మౌన కర్మాగారం సరస్వతి శిశు మందిర్ అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. నవ భారతాన్ని నిర్మాణానికి క్రుషి చేసే శిల్పులు శిశుమందిర్ గురువులని కొనియాడారు. ఇంత గొప్ప స్కూల్ లో చదువుకోవడం గర్వంగా ఉందన్నారు. సంస్కారం, క్రమశిక్షణ, దేశభక్తి, ధర్మం వంటి అంశాలు శిశు మందిర్ లోనే నేర్చుకున్నానని తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని సరస్వతి శిశు మందిర్ పాఠశాలలన్నింటికీ పక్కా భవనాలు నిర్మించడంతోపాటు ల్యాప్ టాప్ సహా ఇతర సౌకర్యాలన్నీ కల్పించేందుకు క్రుషి చేస్తానని హామీ ఇచ్చారు. కరీంనగర్ లోని హౌజింగ్ బోర్డు కాలనీలోని సరస్వతి శిశు మందిర్ లో రెండు రోజుల పాటు నిర్వహించే ఆటల పోటీల (ఖేల్ ఖుద్) ప్రారంభ కార్యక్రమానికి బండి సంజయ్ విచ్చేశారు. అఖండ జ్యోతి వెలిగించి ఆటల పోటీలను ప్రారంభించారు. పిల్లలతో కలిసి వాలీబాల్ ఆడారు. టీచర్లతో కలిసి ఫోటోలు దిగారు. అంతకుముందు పిల్లలను ఉద్దేశించి కేంద్ర మంత్రి మాట్లాడారు. ఏమన్నారంటే... సరస్వతి శిశు మందిర్ మీ స్కూలా? నా స్కూలా?... ఇది మన స్కూల్. ఈ శిశు మందిర్ లో చదువుతోపాటు సంస్కారం కూడా నేర్పుతారు. శిశు మందిర్ అంటే ఒక బిల్డింగ్ గురించి కాదూ హంగు అర్భాటం కాదు...దేశ భవిష్యత్తును మౌనంగా నిర్మిస్తున్న కర్మాగారం. మానవీయ విలువలను









పెంపొందిస్తూ దేశ భవిష్యత్ కోసం నవ తరాన్ని తయారు చేయడంలో సరస్వతి శిశు మందిర్ విద్యాలయాలు ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఇందులో చదువుకోవడం మన అద్రుష్టం. శిశుమందిర్ లో చదువుకున్న ఎంతో మంది అధికారులు అయ్యారు. సాఫ్ట్ వేర్ ఉద్యోగులు అయ్యారు. రాజకీయ నేతలయ్యారు. శిశు మందిర్ లో చదువుకోవడంవల్లే నేను ఈ స్థాయికి చేరుకుని ప్రజలకు సేవ చేయగలుగుతున్నా. ఇక్కడ చదువుకున్న విద్యార్థులు ఆర్మీలో చేరి దేశానికి సేవ చేసేలా క్రుషి చేయాలని కోరుతున్నా. కార్పొరేట్ విద్యా సంస్థలు వచ్చాక డబ్బు సంపాదనలో పడి విద్య అనే పదాన్ని పూర్తిగా మార్చేశాయి. చదువు అంటే ర్యాంకులు, మార్కులు, ప్యాకేజీలు, ఫారిన్ కోసమే అన్నట్లుగా తయారైంది. శిశు మందిర్ వ్యాపారం చేయదు. సరస్వతి శిశు మందిర్ అంటే ప్రభుత్వ పాఠశాల కాదు. ప్రైవేట్ పాఠశాల అసలే కాదు. ప్రజల మనసుల్లో నడిచే విద్యా ఉద్యమం. ఇది లాభం కోసమో, ఫలితాల కోసం నడిపే సంస్థ కాదూ ఒక లక్ష్యం కోసం నడిచే సంస్థ. భవిష్యత్తు కోసం పని చేసే సంస్థ. అణువణువూ దేశభక్తిని బోధించే సంస్థ. మార్కులు మనిషిని తయారు చేస్తాయా? ర్యాంకులు విలువలను నేర్పుతాయా? ప్యాకేజీలు దేశభక్తిని పెంచుతాయా? అసలు మన భారతదేశానికి ఎట్లాంటి విద్య కావాలి? మార్కులు, ర్యాంకులే కాదు దేశభక్తిని, సంపూర్ణ మనిషిని నిర్మించే విద్య కావాలి. అది సరస్వతి శిశు మందిర్ లోనే దొరుకుతుంది. ఉదయం ప్రార్థన, వందే మాతరం, భారత మాత చిత్రానికి నమస్కారం వంటి కార్యక్రమాలతో పిల్లల రక్తంలో విలువలను నేర్పుతారు. పిల్లలకు రామాయణం, మహా భారతం గొప్పతనాన్ని, అందులోని విలువలను నేర్పుతారు. గీతా సారాన్ని అర్థమయ్యేలా చెబుతారు. అదే సమయంలో మ్యాథ్స్, సైన్స్, టెక్నాలజీ విద్యను బోధిస్తారు. అందుకే సంస్కారం ం సైన్సం స్పోర్ట్స్గా శిశు మందిర్ విద్య అవుతుంది. సరస్వతి శిశుమందిర్ లో గురువు అంటే జీతం చూసే ఉద్యోగి కాదు, టైమ్ చూసే క్లర్క్ కాదు ఒక సాధకుడు. వీళ్లకు పెద్ద జీతాలు లేవు. పెద్ద పెద్ద వ్యాపార ప్రకటనలు ఉండవు. కానీ పెద్ద బాధ్యత ఉంది. దేశ భవిష్యత్తు భుజాల మీద వేసుకుంటారు. "దేశాన్ని నిర్మించే అసలైన శిల్పులు శిశుమందిర్ గురువులు. "విద్యతో సంపాదన రావచ్చు. కానీ విద్యతో సంస్కారం రాకపోతే ఆ సంపాదన కుటుంబానికి, సమాజానికి భారమే. ఇది గమనించే సరస్వతి శిశుమందిర్ పిల్లలను ఉద్యోగార్థులుగా కాదు, దేశ సేవకులుగా తయారు చేస్తుంది. ఇక్కడి విద్యార్థి తన గురించి మాత్రమే కాదు, సమాజం గురించి ఆలోచిస్తాడు. ఇదే నిజమైన విద్య. సరస్వతి శిశుమందిర్ అంటే ఒక భవనం కాదు, ఒక బ్లాక్ బోర్డు కాదు... ఒక సంకల్పం, ఒక సంస్కార దీపం. భారత మాత సేవ. "సరస్వతి శిశుమందిర్ పిల్లలకు విద్య ఇస్తుంది కాదు. దేశానికి దిశ చూపిస్తుంది. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యా వ్యవస్థను కాంగ్రెస్ పాలకులు నిర్వీర్యం చేస్తున్నారు. ప్రతి విద్యార్థికి 5 లక్షల భరోసా కార్డు ఇస్తామని మోసం చేశారు. గత నాలుగేళ్లుగా దాదాపు రూ.10 వేల కోట్ల ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు ఇవ్వకుండా విద్యార్థులను, యాజమాన్యాలను ఇబ్బంది పెడుతున్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి యువతికి ఎలక్ట్రిక్ స్కూటర్ ఇస్తామన్నారు. ఆ ఊసే లేదు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు టెన్త్ పాసైతే రూ.10 వేలు, ఇంటర్ పాసైతే 15 వేలు, డిగ్రీ చేస్తే 25 వేలు, పీజీ చేస్తే లక్ష రూపాయలు ఇస్తామన్నారు. నయాపైసా ఇయ్యలేదు. ఆఖరికి తమ జీవితం మొత్తాన్ని స్కూల్ కు, ప్రభుత్వానికి అంకితం చేసిన రిటైర్డ్ టీచర్లు, ఉద్యోగులు దాచుకున్న సొమ్మును ఇవ్వాలని అడిగిన పాపానికి కాంగ్రెస్ ప్రభుత్వం వారిని అరెస్ట్ చేసి ఇబ్బంది పెడుతుంది. ప్రభుత్వం మీద ఆధారపడకుండా విద్యను బోధిస్తున్న సంస్థ శిశు మందిర్. నేను ఈ స్కూల్ లోనే చదువుకుని ఇంత వాడినయ్యానని కాలర్ ఎగరేసి చెప్పగలను. విద్య, సభ్యత, సంస్కారం, దేశభక్తి కూడా ఇక్కడే నేర్చుకున్నా. ధర్మ రక్షణ కోసం ఒక లక్ష్యన్ని ఏర్పరచుకుని ముందుకు వెళుతున్న. శిశు మందిర్ విద్యార్థులంతా ఒక లక్ష్యన్ని నిర్దేశించుకుని కష్టపడి భవిష్యత్తును నిర్మించుకోవాలని కోరుతున్నా. శిశు మందిర్ లను ఆదరించండి. ప్రోత్సహించండి.

## దోషికి కరుణ, బాధితులకు

# అన్యాయం

- బీజేపీ పాలనలో న్యాయం ఓటు రాజకీయాలకు బలి
- రామ్ రహీమ్ పరోల్‌లపై మహిళా కాంగ్రెస్ తీవ్ర ఖండన



**హైదరాబాద్ వెలుతురు జనవరి 06:**
అత్యాచారం, హత్య వంటి ఘోర నేరాల్లో దోషిగా తేలిన వ్యక్తికి పదేపదే పరోల్‌లు మంజూరు కావడం దేశ న్యాయవ్యవస్థకు, మహిళల భద్రతకు తీవ్రమైన ప్రమాదకర సంకేతమని మహిళా కాంగ్రెస్ పేర్కొంది. చట్ట పాలనను కాపాడాల్సిన ప్రభుత్వం, ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం నేరస్తులకు రాయితీలు ఇవ్వడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని స్పష్టం చేసింది.

### గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్

2017లో అత్యాచార కేసులో, 2019లో హత్య కేసులో దోషిగా తేలిన ఈ వ్యక్తి జీవిత ఖైదు శిక్ష అనుభవించాల్సి ఉన్నా, ఎన్నికల ముందు మరియు రాజకీయంగా సున్నితమైన సందర్భాల్లో పదేపదే విడుదలలు పొందడం యాదృచ్ఛికం కాదని మహిళా కాంగ్రెస్ ఆరోపించింది.

### మహిళా కాంగ్రెస్ తీవ్ర నిరసన

ఈ వ్యవహారాన్ని మహిళా కాంగ్రెస్ ఘాటుగా ఖండిస్తూ, అత్యాచార దోషులకు కరుణ చూపడం మహిళల గౌరవం, భద్రత పట్ల ప్రభుత్వానికి ఉన్న నిజమైన వైఖరిని బట్టబయలు చేస్తోందని పేర్కొంది. బాధిత మహిళల హక్కులను ఓటు లెక్కల కోసం తాకట్టు పెట్టడం అంగీకారయోగ్యం కాదని స్పష్టం చేసింది.

### రాజకీయ లాభాల కోసం న్యాయానికి ముప్పు

రామ్ రహీమ్‌కు ఇచ్చిన ప్రతి పరోల్ ఎన్నికల సమీపంలోనే రావడం, ఇది కరుణ చర్య కాకుండా పథకం ప్రకారం సాగుతున్న రాజకీయ సహకారమనే అనుమానాలకు బలం చేకూరుస్తోందని మహిళా కాంగ్రెస్ తెలిపింది. ఇలాంటి చర్యలు న్యాయంపై ప్రజల నమ్మకాన్ని దెబ్బతీస్తాయని హెచ్చరించింది.

### మోదీ మౌనంపై ప్రశ్న

ప్రధాని నరేంద్ర మోదీ మహిళా సాధికారత, బేటీ బచావో అంటూ ప్రసంగాలు చేస్తూనే, ఆయన పాలనలో అత్యాచార దోషులు పదేపదే విడుదల అవుతున్నారని మహిళా కాంగ్రెస్ ఆవేదన వ్యక్తం చేసింది. ఈ మౌనం తటస్థత కాదని, బాధితుల పట్ల అన్యాయానికి మౌన సమ్మతినే సూచిస్తుందని పేర్కొంది.

### బీజేపీ ప్రభుత్వంపై ఆరోపణ

భారతీయ జనతా పార్టీ చట్టాన్ని పాలన సాధనంగా కాకుండా ఎన్నికల ప్రయోజనాల కోసం వినియోగిస్తోందని మహిళా కాంగ్రెస్ ఆరోపించింది. న్యాయం షరతులపై ఆధారపడే పరిస్థితిని దేశం అంగీకరించదని స్పష్టం చేసింది.

### మహిళా కాంగ్రెస్ డిమాండ్లు

1. రామ్ రహీమ్‌కు మంజూరైన పరోల్‌లను తక్షణమే రద్దు చేయాలి.
2. నేరస్తులకు రాజకీయ రక్షణ కల్పించిన వారిపై బాధ్యత నిర్ణయించాలి.
3. బాధిత మహిళలకు పూర్తి భద్రత, న్యాయం, గౌరవం నిర్ధారించాలి.

బాధిత మహిళలకు న్యాయం జరిగే వరకు మహిళా కాంగ్రెస్ తన పోరాటాన్ని కొనసాగిస్తుందని స్పష్టం చేసింది.



డా. రేఖ బోయలపల్లి
వైస్ ప్రెసిడెంట్ తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్

# గత పాలకుల అశాస్త్రీయ విభజనను సరిదిద్దుతాం

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్ వెలుతురు జనవరి 06:**
రాష్ట్రంలో గత పాలకుల హయాంలో అశాస్త్రీయంగా జరిగిన మండలాలు, రెవెన్యూ డివిజన్లను, జిల్లా లను పునర్వ్యవస్థీకరిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. మంగళవారం శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు రామ్మోహన్ రెడ్డి, వీరేశం, పాల్వాయి హరీష్ తదితరులు లేవనెత్తిన ప్రశ్నలకు మంత్రి పొంగులేటి సమాధానమిచ్చారు. గత ప్రభుత్వ హయాంలో మండలాల ఏర్పాటు మొదలుకొని జిల్లాల పునర్వ్యవస్థీకరణ వరకు ఇష్టానురీతిలో మొక్కుబడిగా జరిగాయని, దీనివలన ఒకే నియోజకవర్గంలోని నాలుగు మండలాలు నాలుగు జిల్లాల్లో ఉండే పరిస్థితి ఏర్పడిందన్నారు. అదేవిధంగా తమను పొగిడినవారి కోసం ఒక విధంగా, పొగడని వారికోసం మరో విధంగా, తమ అదృష్టసంఖ్యను ఊహించుకొని అశాస్త్రీయంగా జిల్లాల విభజన చేశారని అన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కొత్త మండలాలు, డివిజన్ల ఆవశ్యకతను కూడా గుర్తించామని చెప్పారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి నాయకత్వంలో మంత్రి వర్గం చర్చించి రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల పునర్వ్యవస్థీకరణ చేపడతామని తెలిపారు. దీనికోసం ప్రత్యేకంగా నివేదిక తెప్పించి ఇదే శాసనసభలో చర్చించి అందరి ఆమోదంతో పునర్వ్యవస్థీకరణ చేస్తామని హామీ ఇచ్చారు.




# సంపాదకీయం.. రాజకీయ అవినీతికి శిక్ష ఏదీ ?



రాజకీయ అవినీతికి శిక్షలు లేకుండా పోయాయి. విచారణలు ఏళ్లకు ఏళ్లు సాగుతుంటాయి. ఆధారాలు ఉండవు. ఉన్నా వాటిని మాయం చేస్తారు. భారతదేశంలో రాజకీయ అవినీతి కారణంగా రాజకీయ పార్టీలు ఆడిందే ఆటగా సాగుతోంది. ఉభయ తెలుగు రాష్ట్రాలను తీసుకుంటే విభజన తరవాత ఉమ్మడి ఎపి నష్టపోయినంతగా గతంలో ఏ రాష్ట్రం కూడా నష్టపోలేదు. ఈ విభజన కేవలం కెసిఆర్ కుటుంబాన్ని, జగన్ కుటుంబాన్ని మాత్రమే కోటీశ్వరులను చేసింది. విభజనతో తెలంగాణ దగాపడ్డదన్నది ముమ్మాటికీ నిజం. ఉద్యమకారుల ముసుగులో నాటి పాలకులు వ్యూహాత్మకంగా ప్రజలను నమ్మించి మోసం చేశారు. ఈ క్రమంలో అప్పులు చేసి రెండు రాష్ట్రాలను అప్పుల ఊబిలోకి నెట్టారు. బంగారు తెలంగాణ, ధనిక తెలంగాణ అంటూ కెసిఆర్ తడిబట్టతో గొంతు కోశారు. వీరి నేరాలను రుజువు చేసేదెవరు? ఎందుకంటే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో రెండేళ్లయినా కెసిఆర్ అవినీతిపై విచారణ జరగడం లేదు. ఏ కేసులోనూ అవినీతిని రుజువు చేసే చర్యలు చేపట్టలేదు. అలాగే చంద్రబాబు నాయుడు కూడా జగన్ అవినీతి వ్యవహారాలపై మాట్లాడడం లేదు. విచారణలు జరగడం లేదు. జగన్‌ను తిట్టిపోయ డమే తప్ప చేసిదేమీ లేదు. దీనిని బట్టి రాజకీయ పార్టీలు అవగాహనతో ఉంటున్నాయన్న అనుమానం ప్రజల్లో ఉంది. అయితే తాజాగా కవిత తన సొంత కుటుంబం పైనా, బిఆర్ఎస్ వ్యవహారాల పైనా చేసిన ఆరోపణలు పరిశీలిస్తే.. గత పదేళ్లుగా ప్రజలు ఇవే అంశాలపై చర్చించారు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత ఎంతగా నష్టపోయామో కుమిలిపోయారు. అందుకే కెసిఆర్‌ను ఓడించి సంబుర పడ్డారు. అయితే ఇప్పుడ చెబుతున్న విషయాలపై ఆనాడు కవిత వేటికీ స్పందించలేదు. లక్షల కోట్లకు కెసిఆర్ కుటుంబం, ఆయన అనుచరులు, ఆనాటి మంత్రులు, ఇలా అంతా పడగలెత్తారు. కానీఒక్కటంటే ఒక్కటి కూడా బయటకు రాలేదు. ఓ ఉద్యోగి వేయి రూపాయలు లంచం తీసుకుంటే పట్టుకుంటున్న పోలీసులు కూడా వారిని పట్టుకునే ప్రయత్నం చేయడం లేదు. దీనిపై కేంద్రం కూడా నాలుగు రాళ్లు వేసి ఊరుకుంటుందే తప్ప పట్టించుకోవడం లేదు. ఇలా ఏళ్లుగా అవినీతి కేసుల నుంచి రాజకీయ పార్టీల నేతలు సమర్థంగా తప్పించు కుంటున్నారు. లాలూ ప్రసాద్ యాదవ్ కేసే ఇందుకు పెద్ద ఉదాహరణ. తాజాగా కెసిఆర్ తనయ కవిత ఇప్పుడు సంచలన ఆరోపణలు చేశారు. ఎంతగా అవినీతి జరిగిందో తెలియచేశారు. తండ్రి, బావ అన్నలతో పాటు ఆనాటి మంత్రులు ఎవరెవరు ఎంతగా మేశారో చెప్పారు. వీటి ఆధారంగా చర్యలు తీసుకోవాల్సి ఉంది. దీనిపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచంద్రరావు కూడా స్పందించి, చర్యలకు డిమాండ్ చేశారు. ఇప్పుడు నిజాయితీ నిరూపించుకోవాల్సిన బాధయత సిఎం రేవంత్‌పై ఉంది. అవినీతి పట్ల ఆచన వైఖరి ఏంటన్నది తెలియాలి. తెలంగాణ వచ్చాక మంచి జరుగుతుందని ప్రజలకు ఆశ ఉండేదని, కానీ, వారి ఆశలన్నింటినీ పదేళ్ల కాలంలో అడియాసలు చేశారని కవిత స్వయంగా ప్రకటించారు. ఉద్యమకారులకు గుర్తింపు ఇవ్వలేదు సరికదా.. తెలంగాణ కోసం పోరాడిన లక్షలాదిమంది ఉద్యమకారులకు గౌరవం కూడా దక్కలేదు. చివరికి, అమర వీరుల స్మారక స్తూపం, అంబేద్కర్ విగ్రహం నిర్మాణంలోనూ అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చిన తరవాత ఆమె తరచూ అవినీతిపై ఆరోపణలు చేస్తూ వచ్చారు. తనది ఆత్మగౌరవ పోరాటమని, ఆస్తుల పంచాయితీ కాదని అంటోంది. అయితే ఆస్తుల పంచాయితీ అని ఇప్పుడు స్పష్టంగా తేలిపోయింది. ఎందుకంటే లక్షల కోట్ల అవినీతి సొమ్మును దాచుకుని తనకు వాటా ఇవ్వలేన్న బాధతోనే ఆమె బయటకు వచ్చారు. లేదా ఆస్తి అడిగతే గెంటివుంటారు. ఈ రెంటిలో ఏదో ఒకటి అయివుంటుంది. అందుకే ఆమె బాధను మింగలేక తన తండ్రి కేసీఆర్‌పైనా, ఆయన పాలనపైనా తీవ్ర ఆరోపణలు చేశారు. కొద్ది రోజులుగా తనలో దాచుకున్న ఆక్రోశాన్ని వెళ్లగక్కుతూ భావోద్వేగానికి గురయ్యారు. కొత్తగా వచ్చినవాళ్లు, ఉద్యమంతో సంబంధం లేని వాళ్లు సైతం తెలంగాణ ఉద్యమంలో తన పాత్ర ఏమిటని ప్రశ్నిస్తున్నారని, అందుకే ఈ విషయాలు చెబుతున్నానని కవిత వ్యాఖ్యానించారు. ఇక కాళేశ్వరం కెసిఆర్ ఎటిఎంగా మారిందని స్వయంగా ప్రధాని మోడీ, అమిత్ షాలు పదేపదే ఆరోపించారు పదేళ్లలో రూ.1.89 లక్షల కోట్లు ఖర్చు చేసి 14 లక్షల ఎకరాలకే నీళ్లు ఇచ్చారని, అవే డబ్బులతో 25 లక్షలమంది పేదలకు ఇళ్లు ఇవ్వవచ్చునని తాజాగా కవిత కూడా వ్యాఖ్యానించారు. ఉద్యమకారుల సమస్యలు కేసీఆర్‌కు చేరకుండా అడ్డుగోడ కట్టారని విమర్శించిన కవిత ఆనాడు తానూ ఓ సిఎం కూతురుగా, ఎంపిగా ఉన్నానన్న విషయం మరచి పోయారు. ఈ విషయాలన్నీ ఆనాడే అంతర్గతంగా అయినా లేవనెత్తి ఉంటే వాటికి విలువ ఉండేది. తెలంగాణలో అవినీతి లేని పారదర్శక విధానాన్ని చూడాలనుకున్నామని, కానీ జరగలేదని కవిత వ్యాఖ్యానించారు. అంటే కెసిఆర్ అవినీతి పాలన నిజమే అని కవత చెప్పేశారు. పారదర్శకత అన్నది ముసుగు అన్నది కూడా తేలిపోయింది. పార్టీలో, ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతిని కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయిందని కవిత వెల్లడించారు. కొంతమంది ప్రజా ప్రతినిధులు చేస్తున్న అవినీతిని అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు లేవని వివరించారు. అమరజ్యోతి, సచివాలయం, అంబేద్కర్ విగ్రహం, కలెక్టరేట్ల నిర్మాణంలో అవినీతి జరిగింది. సిద్దిపేట, సిరిసిల్లలో కట్టిన కలెక్టరేట్లు ఒక్క వర్షానికే మునిగిపోయాయి. 1969 ఉద్యమకారులనూ గుర్తించలేదు. నీళ్లు, నిధులు, నియామకాల ట్యాగ్‌లైన్‌కు గండికొట్టేశారు. ఇసుక దందాల కారణంగా నేరెళ్ల లాంటి దురాగతాలు జరిగాయని, అయినా అప్పట్లో చర్యలు తీసుకోలేదని తెలిపారు. తెలంగాణ వచ్చాక కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ వ్యవస్థను రద్దు చేయకపోగా పెంచి పోషించారని తప్పుబట్టారు. ధర్నా చౌక్‌ను తీసేయాలని నిర్ణయించినప్పుడు తాను వ్యతిరేకించానని, తెలంగాణ వచ్చాక ధర్నా చౌక్ ఎందుకని.. అన్ని సమస్యలనూ పరిష్కరిస్తామని కేసీఆర్ చెప్పారని, కానీ, అవేవీ అమలు కాలేదని తప్పుబట్టారు. మొత్తంగా కవిత తను చేసిన ఆరోపణలకు కట్టుబడి ఉండాలి. తన వద్ద ఉన్న ఆధారాలను ప్రభుత్వానికి లేదా విచారణకు సమర్పించాలి. తెలంగాణకు జరిగిన అన్యాయాలపై గళమెత్తాలి. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే బాధలు పోతాయన్న వాదనలు తప్పని తేలింది. ఆంధ్రావాళ్లను అన్యాయంగా నిందించిన తెలంగాణ ఉద్యమకారులు ఇప్పుడు కళ్లు తెరవాలి. అసలు ద్రోహులు తెలంగాణ వారే అని గుర్తించి మరో ఉద్యమానికి సిద్ధం కావాలి.

## వెనెజువెలా అధ్యక్ష భవనం వద్ద కాల్పులు

**- మాకు సంబంధం లేదని ప్రకటించిన అమెరికా**



**కారకాస్,జనవరి6( వెలుతురు):** వెనెజువెలా రాజధాని కారకాస్‌లోని అధ్యక్ష భవనం వద్ద భారీ కాల్పులు, పేలుళ్లు కలకలం రేపాయి. అధ్యక్షుడు నికోలస్ మదురోను యూఎస్ భద్రతా సిబ్బంది అరెస్ట్ చేసి తీసుకెళ్లిన తరువాత వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలిగా డెల్సీ రోడ్రిగ్జ్ ప్రమాణం స్వీకారం చేశారు. ఇది జరిగిన గంటల వ్యవధిలోనే అంటే సోమవారం రాత్రి సమయంలో కారకాస్‌లోని అధ్యక్ష భవనంపై గుర్తు తెలియని డ్రోన్ సంచరించింది. దీనిని గమనించిన భద్రతా దళాలు.. డ్రోన్‌పై అటాక్ చేశాయి. భారీగా కాల్పులు జరిపాయి. ప్రస్తుతం అక్కడ వాతావరణం ప్రశాంతంగా ఉన్నట్లు సమాచారం. కాగా, ఈ కాల్పులకు ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఇదిలాఉంటే.. ఈ కాల్పుల ఘటనకు అమెరికాకు సంబంధం లేదని వైట్‌హౌస్ నుంచి ఒక ప్రకటన వచ్చింది. డ్రోన్ విషయంలో అమెరికా ప్రమేయం ఏమాత్రం లేదని ప్రకటనలో పేర్కొంది వైట్‌హౌస్. ఇకపోతే అమెరికా డెల్టా ఫోర్స్ సైన్యం జనవరి 3వ తేదీన వెనెజువెలాపై దాడి చేసి ఆ దేశ అధ్యక్షుడు నికోలస్ మదురోను, ఆయన భార్య సిలియా ఎ÷–లోర్స్‌ను కస్టడీలోకి తీసుకుంది. తాజాగా నికోలస్ మదురోను, ఆయన భార్య సిలియాను అమెరికా అధికారులు న్యూయార్క్ కోర్టులో ప్రవేశపెట్టారు. కోర్టులో మదురో తన వాదనలు వినిపిస్తూ.. తాను ఏ తప్పూ చేయలేదని, తనను కిడ్నాప్ చేశారని జడ్జి ముందు స్టేట్‌మెంట్ ఇచ్చారు. మదురోపై ఉన్న నార్కో టెర్రరిజం ఆరోపణలను జడ్జి ఆల్విన్ హెల్లర్ స్టీన్ చదివి వినిపించగా.. అందుకు మదురో సమాధానం ఇస్తూ, తాను నిర్దోషినని, తనకు ఏమీ తెలియదని జవాబు ఇచ్చారు. అంతకు ముందు మదురోను కోర్టుకు తీసుకెళ్తున్న విజువల్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆ వీడియోలో మదురో కుంటుతున్నట్టు నడుస్తున్నారు. మదురో చేతికి సంకెళ్లు వేసి ఉన్నాయి. బూడిద రంగు ట్రాక్‌సూట్ ధరించి ఉన్న ఆయన సాయుధ ట్రక్కు నుంచి దిగి నెమ్మదిగా హెలికాప్టర్ వైపు నడుస్తున్నారు. ఆ వీడియో చూసిన వాళ్లు మదురోకు గాయాలు అయినట్టు అనుమానిస్తున్నారు. మదురో ఇప్పటికీ తనను తాను వెనెజువెలా అధ్యక్షుడిగా న్యాయమూర్తికి పరిచయం చేసుకున్నారు. తాను అక్కడ కిడ్నాప్‌నకు గురయ్యానని చెప్పారు. కాగా, మదురో భార్య సిలియా ఫ్లోర్స్ కూడా న్యాయమూర్తికి తన వాదన వినిపించారు. తాను ఏ తప్పు చేయలేదని, పూర్తిగా అమాయకురాలినని జవాబు ఇచ్చారు. కాగా, మదురోపై మోపిన అభియోగాలను క్షుణ్ణంగా పరిశీలించిన జడ్జి ఆల్విన్ హెల్లర్ స్టీన్.. తదుపరి విచారణను మార్చి 17కు వాయిదా వేశారు.

## పరకామణి కేసులో హైకోర్టు కీలక వ్యాఖ్యలు

**- ప్రమేయం ఉన్న పోలీసులపై క్రిమినల్ కేసులు నమోదుకు ఆదేశం**

**అమరావతి,జనవరి6( వెలుతురు):**
తిరుమలలో సంచలనం సృష్టించిన పరకామణి కేసులో ఏపీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ కేసులో ప్రమేయం ఉన్న పోలీసు అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని హైకోర్టు ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. పరకామణి కేసుపై మంగళవారం హైకోర్టులో విచారణకు రాగా.. కేసు దర్యాప్తులో ముందుకు సాగాలని సీఐడీ, ఏసీబీని న్యాయస్థానం ఆదేశించింది. కౌంటింగ్ అంశంలో టేబుల్ ఏర్పాట్లపై సూచనలివ్వాలని హైకోర్టు స్పష్టం చేసింది. నిందితులతో కొందరు పోలీసులు చేతులు కలిపినట్లు సీఐడీ నివేదికలో స్పష్టంగా ఉందని.. వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. చోరీ కేసు మినహా సీఐడీ, ఏసీబీ దర్యాప్తులో తేలిన ఇతర అంశాలపై దర్యాప్తు కొనసాగించుకోవచ్చని తేల్చిచెప్పింది. తదుపరి విచారణను హైకోర్టు జనవరి 8 వాయిదా వేసింది. కాగా.. ఈ కేసులో అప్పటి సీఐ జగన్ మోహన్ రెడ్డి, టూటౌన్ సీఐ చంద్రశేఖర్‌తో పాటు నిందితుడు రవికుమార్ ఆస్తులను పరిశీలించిన ఎస్‌ఐ లక్ష్మీ రెడ్డికి కూడా ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఈ ముగ్గురు పోలీసు అధికారులను పోలీస్ శాఖ వీఆర్‌కు పంపించింది. అయితే ఈ కేసుతో ప్రమేయం ఉన్న పోలీసులపై చర్యలు తీసుకోవాలన్న హైకోర్టు ఆదేశాలతో ఈ ముగ్గురిపై ఏపీ సీఐడీ కేసు నమోదు చేసే అవకాశం ఉంది. అలాగే ఈ కేసుకు సంబంధించి కొన్ని పత్రాలను తారుమారు చేశారనే అభియోగాలు ఎదుర్కొంటున్న వన్‌టౌన్ సీఐ విజయ్‌కుమార్‌పై కేసు నమోదు చేస్తారా? లేదా? అన్న దానిపై ఉత్కంఠ నెలకొంది.

## సోయా కొనుగోళ్లపై ఆందోళన

**- బిఆర్ఎస్ పిలుపుతో జిల్లా బంద్**

**- స్వచ్ఛందంగా వాణిజ్య సంస్థల మద్దతు**

**- మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న అరెస్ట్**



**ఆదిలాబాద్,జనవరి6( వెలుతురు):**
ప్రభుత్వం వెంటనే సోయా కొనుగోళ్ల చేపట్టాలని మంగళవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో బంద్‌కు బీఆర్ఎస్ పిలుపునిచ్చింది. దీంతో పట్టణంల వ్యాపార, వాణిజ్య సంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. పట్టణంలో బిఆర్ఎస్ బైక్ ర్యాలీ నిర్వహించింది. ఈ క్రమంలో ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా నిర్వహించడానికి మాజీ మంత్రి జోగు రామన్నతో పాటు బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. జోగు రామన్న ఆధ్వర్యంలో ఈ బంద్ నిర్వహించారు. సోయా కొనుగోలులో ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే రైతులకు గిట్టుబాటు ధరలు, సరైన రాయితీలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈక్రమంలో ఆర్టీసీ డిపో వద్ద పోలీసు బలగాలు భారీగా మోహరించాయి. జోగు రామన్నతో సహా పలువురు నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. జోగు రామన్న ఆధ్వర్యంలో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో సోయా కొనుగోలుపై బంద్ నిర్వహించాలని పిలుపునిచ్చారు. గత కొంత కాలంగా సోయా రైతులు పడుతున్న ఇబ్బందులపై పోరాటం చేస్తున్నారు. ముఖ్యంగా సోయా కొనుగోలులో గిట్టుబాటు ధరలపై సరైన ఆధారిత విధానాలు లేకపోవడంపై పోరాడుతున్నారు. ఈ నేపథ్యంలోనే బంద్‌కి పిలుపునిచ్చారు. ఈ క్రమంలో బస్సుల రాకపోకలను నేతలు అడ్డుకున్నారు. ఆర్టీసీ డిపో వద్దకు పోలీసులు భారీగా చేరుకున్నారు. ఆందోళన చేస్తున్న జోగు రామన్నతో సహా పలువురు నేతలను అరెస్టు చేశారు. జోగురామన్న తమ పోరాటాన్ని విస్తృతం చేయడంలో భాగంగా ఆదిలాబాద్ ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో పాల్గొన్న బీఆర్ఎస్ నేతలు మీడియాతో మాట్లాడారు. అన్నదాతలకు సరైన గిట్టుబాటు ధరలు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ప్రస్తుత విధానాలకు వ్యతిరేకంగా తమ పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు. రైతన్నల సమస్యలను గుర్తించి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. రైతుల సమస్యలపై తాము పోరాడుతుంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తమపై కక్ష పూరితంగా వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. రైతులు సరైన గిట్టుబాటు ధరలేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్నదాతలకు న్యాయం చేసేవరకు తాము పోరాడు తామని బీఆర్ఎస్ నేతలు స్పష్టం చేశారు. ఈ ధర్నా కార్యక్రమం పెద్దఎత్తున జరుగుతున్న సమయంలో పోలీసులు భారీ బలగాలతో ఆర్టీసీ డిపో వద్దకు చేరుకున్నారు. ప్రజల మౌలిక హక్కులపై అడ్డగోలుగా ఇబ్బందులు కలిగించకుండా జాగ్రత్త తీసుకోవాలని వారిని హెచ్చరించారు. అయితే, ఆందోళన చేస్తున్న జోగు రామన్నతో సహా మరికొంతమంది నేతలను అరెస్టు చేశారు. ఈ ఘటనతో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఆందోళనల నేపథ్యంలో జోగు రామన్నతో పాటు బీఆర్ఎస్ నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ క్రమంలో పోలీసులకు, గులాబీ శ్రేణులకు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించడం సరికాదని మండిపడ్డారు. తాము శాంతియుతం గా ధర్నా చేస్తుంటే పోలీసులు ఎందుకు అరెస్ట్ చేస్తున్నారని బీఆర్ఎస్ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఎపి ట్రాప్‌లో కాంగ్రెస్ పడిపోతోంది

**- మా హయాంలోనే 90శాతం పనులు పూర్తి**

**- పదిశాతం పనులు పూర్తి చేస్తే నీళ్లు వాడుకోవచ్చు**

**- పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై బిఆర్ఎస్**

**- కొత్త ప్రాజెక్టు కడితే ఎప్పటికి పూర్తవుతుందో ?**

**- రిజర్వాయర్లను సందర్శించిన బిఆర్ఎస్ నేతలు**

**- కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ మాజీమంత్రి నిరంజన్ రెడ్డి**



**మహబూబ్‌నగర్,జనవరి6( వెలుతురు):**
పాలమూరు– రంగారెడ్డి ఎత్తిపోతల పథకం 10 శాతం పనులను పూర్తిచేస్తే నీళ్లను వాడుకోవచ్చని మాజీమంత్రి, బిఆర్ఎస్ నేత సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలిపారు. ఇప్పుడు కొత్త ప్రాజెక్టు కడితే ఎప్పటికి పూర్తవుతుందని ప్రశ్నించారు. ఏపీ ట్రాప్‌లో కాంగ్రెస్ నేతలు పడిపోవద్దన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పనులు 90 శాతం పూర్తయ్యాయని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలిపారు. రూ.32 వేల కోట్ల పనులు బీఆర్ఎస్ పూర్తి చేసిందని తెలిపారు. రూ.27 వేల కోట్ల బిల్లులు చెల్లించామని పేర్కొన్నారు. కేసీఆర్ వచ్చాక తెలంగాణ నీటి లభ్యత గురించి తెలియజేశారని అన్నారు. ముందే అప్రమత్తమైతే తెలంగాణ నీటి వాటాను కోల్పోయేది కాదని అభిప్రాయపడ్డారు. పాలమూరులో పడావు పడ్డ ప్రాజెక్టులపై గులాబీ పార్టీ సమరభేరీ మోగించింది. ఈ క్రమంలో జూరాల ప్రాజెక్టును మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్‌లతో కూడిన బీఆర్ఎస్ ప్రతినిధుల బృందం సందర్శించింది. నార్లపూర్ పంప్‌హౌజ్, రిజర్వాయర్, వట్టెం పంప్‌హౌజ్, కరివెన రిజర్వాయర్లను సందర్శించారు. ప్రాజెక్టులను పడావు పెట్టిన ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. జూరాలకు సరాసరి 25 రోజులు వరద వస్తుందని అన్నారు. జూరాల ప్రాజెక్టు కడితే తీవ్ర నష్టం జరుగుతుందని తెలిపారు. 3 లక్షల పైచిలుకు జనం ముంపునకు గురవుతారని పేర్కొన్నారు. పాలమూరు– రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తయి అన్ని రిజర్వాయర్లను నింపితే 68 టీఎంసీల నీళ్లు వస్తాయని తెలిపారు. అవసరమైతే మళ్లీ నీళ్లను నింపుకోవచ్చని అన్నారు. దీనివల్ల ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో భూగర్భ జలాలు పెరుగుతాయని తెలిపారు. తెలంగాణ నీళ్లను వాడుకుంటే ఇబ్బందని జూరాల ప్రాజెక్టు తీసుకొచ్చారని మండిపడ్డారు. జూరాల ప్రాజెక్టును కాంగ్రెస్ నాయకులు 40 ఏళ్ల నుంచి ప్రజలకు చూపిస్తున్నారని నిరంజన్ రెడ్డి తెలిపారు. జూరాల నుంచి నీళ్లు తీసుకోవడం అంటే పాలమూరుకు నీళ్లు వద్దని చెప్పడమే అని స్పష్టం చేశారు. ఇంత చేసినా జూరాల వద్ద నీళ్లుండవని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన మంచిని తక్కువ చేసి చూపించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలకు ఏం కోల్పోయామో అర్థమైతే ఎప్పటికీ మిమ్మల్ని క్షమించరని హెచ్చరించారు. చరిత్రలో కాంగ్రెస్‌కు స్థానమే ఉండదని.. ఎప్పటికైనా చరిత్రలో నిలిచేది కేసీఆరే అని స్పష్టం చేశారు. దొంగ మాటలు, మోసాలతో ప్రజలను ముంచాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి జీవో 24ను ఒకసారి చదువుకోవాలని సూచించారు. 90 శాతం పనులు పూర్తయిన ప్రాజెక్టును ఆపడమేంటని ఆయన ప్రశ్నించారు. తట్టెడు మట్టి తీయకుండానే బీఆర్ఎస్ ప్రభుత్వంపై అబద్ధాలు ఆడుతున్నారని మండిపడ్డారు. అనేక కేసులు వేసి ఏపీ ప్రభుత్వానికి కాంగ్రెస్ నాయకులు సహకరించారని ఆరోపించారు. జూరాల నుంచి పాలమూరుకు నీళ్లు అంటేనే పెద్ద కుట్ర అని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆరోపించారు. తప్పుల తడకగా ఉత్తమ్ కుమార్ రెడ్డి పీపీటీ ఇచ్చారని విమర్శించారు. హరీశ్‌రావు పవర్‌ఫుల్ ప్రజెంటేషన్‌తో ఉత్తమ్‌కు పీపీటీతో సమాధానమిచ్చారని తెలిపారు. ప్రజలకు అన్ని విషయాలపై సంపూర్ణ అవగాహన ఉందని అన్నారు. కృష్ణా నది నీళ్లను తెలంగాణకు దక్కకుండా చేసేందుకే కుట్రలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. అప్పుడైనా.. ఇప్పుడైనా కృష్ణా నీళ్లు పాలమూరుకు రాకుండా చేస్తున్నారని అన్నారు. నిజాం కాలంలోనే కృష్ణా నీటి కోసం అనేక ప్రాజెక్టులకు రూపకల్పన చేశారని తెలిపారు. తుంగభద్రలో నీటి పంపకాలపై 65 టీఎంసీల కోసం 1944లోనే ఒప్పందాలు జరిగాయని అన్నారు. భీమా ప్రాజెక్టును యాదగిరి జిల్లాలో మొదట ప్రతిపాదించారని, ఆలమట్టిని కూడా నిజాం కాలంలోనే ప్రతిపాదించారని తెలిపారు. పాలమూరుకు 174 టీఎంసీల నీళ్లు ఇవ్వాలని నిజాం పలు ప్రాజెక్టులను నిర్మించారని పేర్కొన్నారు. కానీ నిజాం కాలంలో ప్రతిపాదించిన ప్రాజెక్టులను నెహ్రూ ప్రభుత్వం రద్దు చేసిందని గుర్తుచేశారు. అప్పటి నుంచే తెలంగాణకు అన్యాయం చేయడం ప్రారంభమైందని తెలిపారు. సిద్దేశ్వరం దగ్గర కట్టాల్సిన శ్రీశైలం ప్రాజెక్టును 86 కిలోమీటర్ల కింద కట్టారని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలిపారు. సిద్దేశ్వరం దగ్గర ఆ ప్రాజెక్టు కట్టి ఉంటే గ్రావిటీ ద్వారా పాలమూరుకు నీళ్లు వచ్చేవని పేర్కొన్నారు. జల విద్యుత్ కోసం కట్టిన శ్రీశైలం నుంచి తెలుగుగంగ పేరుతో నీటిని తరలించారని అన్నారు. తెలుగుగంగ ద్వారా కడప, నెల్లూరు జిల్లాలో రెండు లక్షల ఎకరాలకు నీళ్లు అందించారని పేర్కొన్నారు. కృష్ణా నదిని మొత్తం మలుపుకు పోయేలా పోతిరెడ్డిపాడును చేపట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీశైలం దరిదాపుల్లోకి రాకుండా చేసే కుట్ర అప్పుడు జరిగిందని.. ఇప్పుడు కూడా జరుగుతోందని అన్నారు. కాంగ్రెస్ లేవనెత్తిన అంశం అసాధ్యమని తెలిపారు.

# తెలంగాణ పాఠశాలల్లో పత్రిక పఠనం తప్పనిసరి చేయాలి

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేసిన బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగం గౌడ్**

**హైదరాబాద్ వెలుతురు జనవరి 06:**



ఉత్తరప్రదేశ్ రాష్ట్రశీ మాదిరిగా మన రాష్ట్రంలో కూడా పాఠశాలల్లో పుస్తక పఠనం తప్పని సరి చేయాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ పుస్తక పఠనం తప్పనిసరి చేయడం వల్ల మెరుగైన ఫలితాలు చూడవచ్చని విద్యార్థులను కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమిత చేయడంతో సమాజంలో వర్తమానంలో జరిగే అంశాలపై అవగాహన లేకుండా పోతుందన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్లకు కంప్యూటర్లకు పరిమితమై పోతూ ఏకాగ్రతను, ఆలోచన శక్తిని కోల్పోతున్నారు. రోజు పత్రికలు చదవడం వల్ల రాజకీయ, ఆర్థిక, సామాజిక, క్రీడా, సినిమా మొదలైన విభిన్న సామాజిక అంశాల పట్ల సమాచారం లభించడమే కాకుండా వారి వ్యక్తిత్వ వికాసానికి దాహెూద పడుతుందన్నారు. ఉద్యోగ పరీక్షలకు సంబంధించిన సమాచారం కూడా లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంపాటి వెంకట్ గౌడ్ గోదా రవీందర్ పాల్గొన్నారు.

# రామంతాపూర్ డివిజన్‌కు ప్రత్యేక పోలీస్ స్టేషన్ మంజూరు చేయాలి

**- డీజీపీని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మరెడ్డి**



**ఉప్పల్ జనవరి 6 వెలుతురు:**

ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని రామంతాపూర్ డివిజన్‌కు ప్రత్యేక పోలీస్ స్టేషన్ మంజూరు చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మరెడ్డి తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు. రామంతాపూర్ డివిజన్‌లో లక్షకు పైగా జనాభా నివసిస్తున్నప్పటికీ, ప్రస్తుతం ఈ ప్రాంతం ఉప్పల్ పోలీస్ స్టేషన్ మరియు ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో విభజించబడి ఉండటంతో పోలీసు పర్యవేక్షణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఎమ్మెల్యే డీజీపీకి అందజేసిన లేఖలో వివరించారు. డివిజన్ విస్తీర్ణం అధికంగా ఉండటం, జనసాంద్రత పెరగడం, అసాంఘిక కార్యకలాపాలు ఎక్కువవుతున్న నేపథ్యంలో ప్రజల భద్రతకు ప్రత్యేక పోలీస్ స్టేషన్ అత్యవసరమని పేర్కొన్నారు. కొత్త పోలీస్ స్టేషన్ ఏర్పాటుతో చట్ట అమలు మరింత పటిష్టమై, నేర నియంత్రణతో పాటు పోలీసు పర్యవేక్షణ మెరుగుపడి ప్రజల్లో భద్రతా భావం పెరుగుతుందని ఎమ్మెల్యే బండారి లక్ష్మరెడ్డి తెలిపారు. ఈ అంశంలో ప్రభుత్వానికి పూర్తి సహకారం అందిస్తామని డీజీపీకి హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## లింగంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుండి సొంతగూటికి చేరుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**- కాంగ్రెస్ పార్టీ నాయకులు మాయ మాటలతో టిఆర్ఎస్ నాయకులను కార్యకర్తలను మభ్య పెట్టటం మానుకోవాలి**

**- బిఆర్ఎస్ పార్టీ మంచాల మండలం అధ్యక్షుడు చీరాల రమేష్**



**మంచాల వెలుతురు జనవరి 6:**

మంచాల మండలం లింగంపల్లి గ్రామానికి చెందిన బద్దుల సాయి యాదవ్ లల్లు యాదవ్ మంచాల మండల అధ్యక్షులు చీరాల రమేష్ గారి సమక్షంలో తిరిగి సొంతగూటికి చేరారు ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చీరాల రమేష్ మాట్లాడుతూ గడచిన కొద్ది కాలంలోనే కాంగ్రెస్ పార్టీలోఉన్న నాయకులు మాయమాటలు చెప్పి ఇందిరమ్మ ఇల్లుకు బిల్లు ఇప్పిస్తానని స్థానిక ఎమ్మెల్యే గారి దగ్గరికి తీసుకుపోయి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీ లో చేర్చుకోవడం సిగ్గుచేటు అనిఅన్నారు ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు టిఆర్ఎస్ పార్టీ నాయకులకు మాయమాటలు చెప్పడం మానుకో వాలిఅని అన్నారు ఈకార్యక్రమంలో మంచాల మండల ప్రధాన కార్యదర్శి కాట్రోత్ బహదూర్ నాయక్ రంగారెడ్డి జిల్లా యువజన సంఘాల నాయకులు నూతనగంటి శేఖర్ ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మహమ్మద్ జానీపాష యువజన వి భాగం మండల అధ్యక్షులు వనపర్తి బద్రీనాథ్ గుప్త లింగంపల్లి గ్రామశాఖ అధ్యక్షులుపరమేష్ ప్రధాన కార్యదర్శి అశోక్ మాజీ ఉపసర్పంచ్ కసరమోని మహేందర్ గ్రామ పెద్దలు అ మరేందర్ రెడ్డి రాజేష్ వార్డు సభ్యులు శివ బిక్షపతి బి అర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మహమ్మద్ అనీస్ కాటి కృష్ణ గడ్డం అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా సీపీఎం నిరసన

**- వెనెజువేలా అధ్యక్షుడు నికోలాస్ మధురోను వెంటనే విడుదల చేయాలి: ఐలాపురం రాజశేఖర్**



**కూకట్ పల్లి, జనవరి 6, వెలుతురు:**

వెనెజువేలా దేశ అధ్యక్షుడు నికోలాస్ మధురో దంపతులను అమెరికా సామ్రాజ్యవాద దేశం అక్రమంగా కిడ్నాప్ చేసి బందించడం అత్యంత బరితెగించిన చర్యగా సీపీఎం పార్టీ మేడ్చల్‌ఉమల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్ తీవ్రంగా ఖండించారు. వెనెజువేలా దేశానికి మద్దతుగా కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని కూకట్పల్లి ప్రాంతంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఒక దేశంపై మరో దేశం ఆధిపత్యం చెలాయించాలనే దురుద్దేశంతోనే వెనెజువేలా అధ్యక్షుడు నికోలాస్ మధురోను కిడ్నాప్ చేసి బందించారని ఆయన ఆరోపించారు. అమెరికా సామ్రాజ్యవాద దేశం అడ్డూ అదుపు లేకుండా వ్యవహరిస్తూ అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘిస్తోందని మండిపడ్డారు. వెనెజువేలా దేశంలో అత్యధికంగా క్రూడ్ ఆయిల్ ఉత్పత్తి జరుగుతుందని ప్రపంచానికి తెలిసిందేనని, ఆ సంపదను దోచుకోవడానికే అమెరికా వెనెజువేలా దేశంపై దాడులకు పాల్పడి సుమారు 40 మందిని హతమార్చిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలు భవిష్యత్తులో మరిన్ని దేశాలపై కూడా కొనసాగుతాయని హెచ్చరిస్తూనే, దేశాల మధ్య యుద్ధ వాతావరణాన్ని సృష్టించడమే అమెరికా లక్ష్యంగా పనిచేస్తున్నట్టు స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. ప్రజాస్వామ్య విరుద్ధంగా వెనెజువేలా అధ్యక్షుడు నికోలాస్ మధురో దంపతులను బందించడం ప్రపంచ దేశాలన్నీ ఖండించాలని, వారిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో భారత ప్రధాని మౌనంగా ఉండడం బాధాకరమని వ్యాఖ్యానించిన రాజశేఖర్, సుంకాల పేరుతో భారత్‌పై కూడా అమెరికా పదేపదే కవింపు చర్యలకు పాల్పడుతోందని గుర్తుచేశారు. వెనెజువేలా దేశానికి మద్దతుగా భారత ప్రభుత్వం స్పష్టమైన వైఖరి తీసుకోవాలని ఆయన కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో సీపీఎం పార్టీ నాయకులు బి. రాములు, చిన్నయ్య, సోమయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సుచిత్ర సర్కిల్‌లో రహదారి భద్రతపై విద్యార్థుల రోడ్ ర్యాలీ







**మేడ్చల్ మల్కాజిగిరి వెలుతురు:**

తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైకోర్టు మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మేడ్చల్‌ఉమల్కాజిగిరి చైర్మన్/జిల్లా జడ్జి శ్రీ వి. బాల భాస్కర్ రావు గారి ఆదేశాల మేరకు రహదారి భద్రత కార్యాచరణలో భాగంగా సుచిత్ర సర్కిల్‌లో రోడ్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లొయోలా అకాడమీ, ఆల్వాల్‌కు చెందిన ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ విద్యార్థులు, శివ శివాని ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రహదారి భద్రతకు సంబంధించిన నియమాలు పాటించాలని, ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచుకోవాలని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ ర్యాలీలో మేడ్చల్ ట్రాఫిక్ డీసీపీ శ్రీ వెంకటరెడ్డి గారు, సి.ఐ. పేట్ బషీరాబాద్, లొయోలా అకాడమీ ఉపాధ్యాయులు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నామినేటెడ్ సభ్యులు శ్రీ బి. సురేష్ గారు, బి. భాస్కర్ (న్యాయవాది), రిసోర్స్ పర్సన్ శ్రీ మురళి కృష్ణ గారు, అలాగే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యార్థుల ద్వారా సమాజంలో రహదారి భద్రతపై అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

# ఏబీవీపీ స్టేట్ జాయింట్ సెక్రటరీగా ఆక్యారి మహేష్



**రంగారెడ్డి జిల్లా వెలుతురు జనవరి 06:**

ఈనెల 3,4,5 తేదీలలో శంషాబాద్ లో జరిగిన ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర మహాసభలలో ఆక్యారి మహేష్ ని స్టేట్ జాయింట్ సెక్రటరీగా ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రావుల కృష్ణ ప్రకటించడం జరిగింది. వారు మాట్లాడుతూ నా ఈ ఎన్నికకు సహకరించిన పెద్దలకు మరియు ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర శాఖకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే విద్యార్థులకు సేవ చేసే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రాష్ట్రంలోని విద్యారంగ సమస్యలపై పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థుల పక్షన ఉండి ప్రైవేటు, కార్పొరేట్ శక్తుల ఫీజుల దోపిడీపై మరియు రాష్ట్ర ప్రభుత్వ విద్యా వ్యతిరేక విధానాలపై భవిష్యత్తులో మరెన్నో ఉద్యమాలు చేస్తానని అన్నారు.

## ఏబీవీపీ తెలంగాణ స్టేట్ జాయింట్ సెక్రటరీ గా కరీంనగర్ జిల్లా వాసి అలివేలి రాజు నియామకం.

**కరీంనగర్ వెలుతురు జనవరి 06:**




అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) 44 వ రాష్ట్ర మహాసభలలో రాష్ట్ర అధ్యక్షుడు రావుల కృష్ణ నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యవర్గంలో కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల నివాసి, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు అలివేలి రాజుని స్టేట్ జాయింట్ సెక్రటరీ గా నియమితుల య్యారు. ఈ సందర్భంగా అలివేలి రాజు మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై, విద్యారంగ సమస్యల పై అనేక ఉద్యమాలు చేసి విద్యార్థులకు అండగా ఉంటామన్నారు. తనకు స్టేట్ జాయింట్ సెక్రటరీ గా అవకాశం కల్పించిన రాష్ట్ర శాఖకు రాజు ధన్యవాదాలు తెలిపారు.

# వందేళ్లుగా సమాజ, మాతృభూమి సేవ కోసం పనిచేస్తున్న ఏకైక స్వచ్ఛంద సంస్థ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్

**- ఆర్ఎస్ఎస్ ను అర్థం చేసుకోవాలంటే సంఘంలోకి వచ్చి పని చేయండి.**

**- విద్యావేత్తల సమావేశం లో తెలంగాణ ప్రాంత కార్యవాహ కాచం రమేష్ జి**






**కరీంనగర్ వెలుతురు జనవరి 06:**

వందేళ్లుగా సమాజ , మాతృభూమి సేవ కోసం పనిచేస్తున్న ఏకైక స్వచ్ఛంద సంస్థ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ అని, ఆర్ఎస్ఎస్ ను అర్థం చేసుకోవాలంటే సంఘంలోకి వచ్చి పని చేయాలని ఆర్ఎస్ఎస్ ప్రాంత కార్యవాహ కాచం రమేష్ జి అన్నారు. రాష్ట్రీయ సేవక్ సంఘ్ శత జయంతి ఉత్సవాల ను పురస్కరించుకొని కరీంనగర్లో విద్యావేత్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథి, ప్రధాన వక్తగా హాజరైన ఆయన మాట్లాడుతూ సంఘ్ ప్రారంభం నుండి హిందూ సామాజానికి అవసరమైన ప్రతి విషయంలో పనిచేస్తూ వస్తుందన్నారు. సంఘ్ శతాబ్ది సందర్భంగా ఆర్ఎస్ఎస్ సమాజ పరివర్తన ద్వారా దేశ పరమవైభవం సాధ్యమని పంచ పరివర్తన్ కు పిలుపునిచ్చిందని , స్వయంసేవకులు కుటుంబ ప్రబోధన్, స్వదేశీ, సామాజిక పరివర్తన, పర్యావరణం , పౌరవిదుల పట్ల ఆలోచించే కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లే ప్రయత్నం చేసిందన్నారు సంఘ్ స్థాపకులు డాక్టర్ కేశవ్ రావు బలి రామ్ పంత్ హెడ్గేవార్ ఆత్మవిశ్వాసంతో, దూర దృష్టితో 1925 సంవత్సరంలో విజయదశమి రోజున ప్రారంభించిన ఆర్ఎస్ఎస్ వందేళ్లుగా సమాజ, మాతృ భూమి సేవ కోసం స్వచ్ఛందంగా పనిచేస్తుందన్నారు. భారతదేశ సమస్యలకు మన సమాజంలో ఉన్న అనైక్యతే ప్రధాన కారణమని డాక్టర్ జి భావించారని, ఆ దిశలోనే జాతిని సంఘటితం చేసే కార్యానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. సమాజ , దేశహితం గురించి ఆలోచించే వ్యక్తులు దేశం నలుమూలల నుంచి కావాలనే లక్ష్యంతో ఆర్ఎస్ఎస్ పనిచేస్తుందన్నారు. సామాజిక స్పృహ, జాతీయ భావన, సంఘటిత దృష్టి, నిస్వార్థం, తోటి వారి పట్ల ప్రేమ కలిగి ఉండడం, ఈర్ష ద్వేషం లేకుండా ఉండే వ్యక్తుల నిర్మాణం కోసమే ఆర్ఎస్ఎస్ నిరంతరం పనిచేస్తుందన్నారు. ఒక గంట శాఖ కార్యక్రమాల ద్వారా సమాజంలోని వ్యక్తుల్లో పరివర్తన తీసుకురావాలనే సంకల్పంతో ఆర్ఎస్ఎస్ ఇన్నేళ్లుగా నిరంతరాయంగా కొనసాగుతుందన్నారు. హిందూ సమాజంలో మనమందరం ఒకే జాతి వారం అనే భావన నిర్మాణం కావాలన్నారు. హిందుత్వాన్ని మతకోణంలో , రాజకీయ కోణంలో ఆలోచించినంతవరకు ఆర్ఎస్ఎస్ ని అర్థం చేసుకోలేమని, ఆర్ఎస్ఎస్ ను అర్థం చేసుకోవాలంటే ఒక ఆరు నెలలు సంఘంలో వచ్చి పనిచేయాలని పిలుపునిచ్చిన సర్ సంఘ చాలక్ మోహన్ భగవత్ జీ చెప్పిన మాటలను ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సమావేశంలో ఆర్ఎస్ఎస్ విభాగ్ సహ సంఘచాలక్ డాక్టర్ చక్రవర్తుల రమణాచారి కరీంనగర్ జిల్లా సంఘచాలకులు సిఏ. నిరంజనాచారి, కరీంనగర్ జిల్లా సహ సంఘ చాలకులు ఎలగందుల సత్యనారాయణ తో పాటు విద్యావేత్తలు పాల్గొన్నారు.

# ర్యాంకులే చదువులకు కొలమానం కాదు

**- పిల్లలపై ఒత్తిడి చేస్తే దుష్ప్రభావం**

**- విద్యార్థి ఆత్మహత్యనేపథ్యంలో పోలీసుల సూచన**

**హైదరాబాద్,జనవరి6( వెలుతురు):**

ఇటీవల బడికి వెళ్లేందుకు సిద్ధం కావాలని తల్లిదండ్రులు చెప్పడంతో అందుకు ఇష్టంలేని బాలుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ లిమిట్స్ లో జరిగింది. అయితే తల్లిదండ్రులు పిల్లపై ఒత్తిడి పెంచరాదని సైబరాబాద్ పోలీసులు సూచించారు. ఇది తీవ్ర ప్రభావంచూపుతుందన్నారు. చదువుల ఒత్తిడితో ఇక జీవితంలో ఏమీ లేదననే రీతిలో విద్యార్థులు తమకు తాముగా మరణ శాసనం రాసుకుంటున్నారు. జీవితంలో పరీక్షలు అనేవి ఒక భాగం మాత్రమే అని.. పరీక్షలే జీవితం కాదు. కేవలం చదువే జీవితం కాదు. చదువు లేకున్నా విషయజ్ఞానాన్ని, హార్డ్ వర్క్, ప్యాషన్ ను నమ్మి ఎంతో మంది జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించారు. నిరుపేద కుటుంబంలో పుట్టి.. చెప్పులు కుడుతూ వీధి దీపాల కింద చదివి అబ్రహాం లింకన్ అమెరికన్ ప్రెసిడెంట్ అయ్యారు. జీవితంలో పెద్దగా చదువు లేనప్పటికీ పట్టుదల, కృషి ఉంటే గొప్పవారు కావచ్చని శ్రీనివాస రామానుజన్, రజనీకాంత్, నవాజుద్దీన్ సిద్దికీ, మార్క్ ట్వెయిన్, స్టీవ్ జాబ్స్, షేక్ స్పియర్, మైఖేల్ ఫారడే, గ్రెగర్ మెండల్, విన్ స్టన్ చర్చిల్, అబ్రహాం లింకన్, ఆల్బర్ట్ ఐన్ స్టీన్ తదితరులు నిరూపించారు. ర్యాంకులు, మార్కులు, తోటి విద్యార్థులతో పోలికలు.. ఇవన్నీ కలగలిపి విద్యార్థులను తీవ్రమైన ఒత్తిడిలోకి నెట్టేస్తున్నాయి. బతకడం కోసం, విజ్ఞానం కోసం నేర్చుకోవాల్సిన చదువులు.. యువతను మానసిక ఒత్తిడికి గురిచేసి వారిని ఆత్మహత్యల వైపు నడిపిస్తుండడం బాధాకరం. ర్యాంకుల కోసం నిత్యం పుస్తకాలతో కుస్తీ పడుతూ విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోనవుతున్నారు. దేశమంతటా వెలుగుచూస్తున్న విద్యార్థుల బలవన్మరణాలు సామాజిక రుగ్మతగా పరిణమిస్తున్నాయి. చదువు మనిషిని సంస్కరించాలి.. చదువు జీవన వికాసానికి ఉపయోగపడాలి కానీ జీవన వినాశనానికి కాదు. ÷ఖవితంలోనైనా, ఆటల్లోనైనా గెలుపోటములు సహజం. ఓటమిని చూసి భయపడొద్దు.. అధైర్యపడొద్దు, క్రుంగిపోవద్దు. ఆత్మన్యూనత భావానికి లోనూ కావద్దు. అపజయం నుంచి నేర్చుకొని బౌన్స్ బ్యాక్ కావాలి.




వైఫల్యాలే రేపటి విజయానికి బంగారు బాటలు). చరిత్రలో గొప్పగొప్ప వాళ్లంతా ఓటమి రుచి చూసిన వారే. ఓటమి ఎన్నో గెలుపు పాఠాలను నేర్పుతుంది. తాము ఎక్కడ తప్పు చేస్తున్నామని ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలి. మిక్కీమౌస్ క్యారెక్టర్ సృష్టికర్త వాల్ట్ డిస్నీ, అబ్రహాం లింకన్, బల్బు కనిపెట్టిన థామస్ ఆల్వా ఎడిసన్, టెలిఫోన్ కనిపెట్టిన అలెగ్జాండర్ గ్రాహంబెల్, విమానాన్ని కనిపెట్టిన రైట్ బ్రదర్స్ , పర్వాతారోహకుడు టెంజింగ్ నార్గే తదితరులందరూ ఓటమిని ఒప్పుకోలేదు.. మళ్లీ మళ్లీ ప్రయత్నించి తాము అనుకున్న లక్షాలను సాధించారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకువెళ్లాలి. భవిష్యత్తు గురించి ప్రణాళికలు రచించుకోవాలి. మనం ఎంచుకున్న రంగంలో ఎదివరకే విజయం సాధించిన వారి సూచనలు తీసుకోవాలి.

# భారత గడ్డపై సిపిఐ కి వందేళ్లు...

## సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి.



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 06:**
మంగళవారం రోజున రామన్నపేట మండల కేంద్రంలోని సిపిఐ పార్టీ మండల కమిటీ సమావేశం రచ్చ యాదగిరి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ, 1925 డిసెంబర్ 26న భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించిందని, భారతదేశంలో సంపూర్ణ స్వాతంత్రం కావాలని తొలుత కోరిన పార్టీ సిపిఐ అని, 2025 డిసెంబర్ 26 తో సిపిఐ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్నదని, బ్రిటిష్ వారిపై మన దేశానికి స్వాతంత్రం కావాలని రాజీలేని పోరాటాలు చేస్తున్నందునే ఆనాడు పార్టీపై నిషేధం విధించారని కాన్పూరు ,పెషావర్ లలో కుట్ర కేసులు పెట్టి నాయకులను జైలులో నిర్బంధించారని, అయినప్పటికీ విద్యార్థి యువజన కార్మిక రైతు మహిళ తదితర ప్రజా సంఘాలు నిర్మించి వెట్టిచాకిరి విముక్తి కొరకు కార్మికులు కర్షకులకు జరుగుతున్నటువంటి దోపిడీని విముక్తి చేయడానికి అనేకమైన పోరాటాలు సిపిఐ నిర్వహించిందని, ఈ శతాబ్ద కాలంలో ఎన్నో పోరాటాలు ఎన్నో త్యాగాలు ఎంతోమంది అమరవీరుల రక్త తర్పణంతో,ఎన్నో విజయాలు సాధించిన సిపిఐ పార్టీ భారత దేశ రాజకీయ చరిత్రలో ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్నదని, భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తికై తెలంగాణలో హైదరాబాద్ సంస్థానాన్ని పారలిస్తున్నటువంటి నిరంకుశ నిజామును గద్దె దించడానికి తెలంగాణ సాయుధ పోరాటం చేసి నాలుగున్నర వేల మంది ప్రాణ త్యాగాలను, 3000 గ్రామాల విముక్తిని, పది లక్షల ఎకరాలను భూమిని పంచిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీదని, ఆనాటి సాయుధ పోరాటమే అనేక ఉద్యమాలకు స్ఫూర్తి అయిందని, అస్ఫూర్తితోనే తెలంగాణను సాధించడం జరిగిందని, సిపిఐ పోరాటాల ఫలితమే భూ సంస్కరణలు, గరీబీ హటావో,బ్యాంకుల జాతీయకరణ వంటి అనేక సంస్కరణలు చేయాల్సి వచ్చిందని, తెలంగాణకు తలమానికమైన సింగరేణి సంస్థను పర్యవేక్షించేందుకు సింగరేణి కార్మికుల సమస్యలపై అనేక పోరాట నిర్వహించిందని, సహజ వనరులను కాపాడేందుకు బయ్యారంలోని లక్షలకోట్ల విలువైన ఖనిజ సంపదను కాపాడిందని, యూపీ ఏ వన్ ప్రభుత్వంలో చారిత్రాత్మకమైనటువంటి సమాచార హక్కు చట్టం, ఉపాధి హామీ పథకం పై చట్టం, అటవీ హక్కుల చట్టం తీసుకురావడానికి సిపిఐ పార్టీ కృషి చేసిందని వారు అన్నారు.. 2014లో కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన బిజెపి ప్రభుత్వం రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని, ధరలు తగ్గిస్తామని, కోట్ల ఉద్యోగాలు 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రజాకర్షణ పథకాలతో అధికారంలోకి వచ్చిన బిజెపి ఏమీ అమలు చేయకుండా దేశ ప్రజల మధ్య కులాల మధ్య, మతాల మధ్య చిచ్చులు పెడుతూ, భావోద్వేగాలు రెచ్చగొడుతూ అధికారం పొందుతుంది. తప్ప ప్రజలకు సంబంధించిన అవసరం వచ్చే ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేదని , ఆరు దశాబ్దాలుగా ప్రజల కార్మికుల త్యాగాలతో నిర్మించిన ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసి, బ్యాంకులు , టెలికాం గనులు, రక్షణ రంగాలలో సైతం ప్రైవేట్ పరం చేస్తున్నారని అంబానీ, ఆదాని వంటి కార్పొరేట్లకు దోచిపెడుతున్నారని సంపన్నులు మరింత సంపన్న అవుతుంటే పేదలు మరింత పేదలుగా అవుతున్నారని రైతులను కార్మికులను పెట్టుబడుదారీ కట్టు బానిసలుగా మార్చే చట్టాలు తెచ్చారని, వీటిని నివారించడానికి సిపిఐ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని దేశంలో కమ్యూనిస్టుల ఐక్యత గురించి , వామపక్ష ప్రజాతంత్ర ఐక్యత కోరుకుంటున్నారని సిపిఐ శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఖమ్మం నగరంలో జరిగే భారీ బహిరంగ సభ ఒక మార్పుకు సూచనగా మారబోతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఉట్కూరు నరసింహ, సిపిఐ జిల్లా నాయకులు ఎర్ర రమేష్ గౌడ్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి రామచంద్రం,సిపిఐ పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి, సీనియర్ నాయకులు బాలగోని మల్లయ్య , ఊట్కూరి భగవంత, వార్డు సభ్యురాలు భారతమ్మ , గంగాపురం వెంకటయ్య, గంగాపురం యాదయ్య, వీరమల్ల ముత్తయ్య, సంగిశెట్టి పాండు, ఊట్కూరు కృష్ణ, ఏనూతుల రమేష్, మీసం గాలయ్య, సిహెచ్ మల్లయ్య, రచ్చ దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నార్కట్ పల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు గా జేరిపోతుల భరత్ గౌడ్ ఎన్నిక



**నార్కట్ పల్లి వెలుతురు జనవరి 06:**
నార్కట్‌పల్లి మండల సర్పంచుల ఫోరం నూతన అధ్యక్షుడిగా నార్కట్ పల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్ ఎన్నికయ్యారు. ఆయన ఎన్నిక పట్ల మండలంలోని పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు మరియు మిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజా సేవయే లక్ష్యం సర్పంచుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం గళమెత్తుతూ, మండల అభివృద్ధికి తనదైన శైలిలో దిశానిర్దేశం చేస్తారని భరత్ కుమార్ పై అందరూ నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. ఆయన నాయకత్వంలో నార్కట్‌పల్లి మండలన్ని మరిన్ని అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని, మండల వ్యవస్థకు ఆయన ఎన్నిక మరింత బలాన్ని చేకూరుస్తుందని ప్రజా ప్రతినిధులు, స్థానికులు ఆకాంక్షస్తున్నారు. ఈ సందర్భంగా భరత్ గారు మాట్లాడుతూ.తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.మన జిల్లా మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సహకారంతో మండలాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తన ప్రథమ కర్తవ్యం అని పేర్కొన్నారు

## జాస్ టాలెంట్‌తో ఫియెస్టా విద్యార్థుల ప్రతిభలకు వేదిక

**- ప్రెసిడెన్సి గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్ పర్సన్ తీగల విజయలక్ష్మ**





**భువనగిరి వెలుతురు జనవరి 6:**
నర్సరీ నుంచి హైస్కూల్ వరకు విద్యార్థుల ప్రత్యేక ప్రతిభలను వెలికితీసేలా ః జాస్ టాలెంట్‌తో ఫియెస్టా ఈనెల 8 9 తేదీలలో సుమంగళి ఫంక్షన్ హాల్ లో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రెసిడెన్సీ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ (బచ్పన్, అకడమిక్ హైట్స్, హ్యాపీ మెడోస్ స్కూల్స్) చైర్పర్సన్ తీగల విజయలక్ష్మ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళలు, విజ్ఞానం, సాంస్కృతిక కార్యక్రమాలు, సృజనాత్మకత, ఆలోచనా శక్తి వంటి నైపుణ్యాలను ప్రదర్శించే అవకాశం ఉన్నదని.విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభలను వెలుగొందించి, వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు ఈ వినూత్న కార్యక్రమాన్ని మేనేజ్‌మెంట్ రూపొందించిందని, పిల్లల ప్రతిభలు, ప్రయత్నాలు, విద్యా దృష్టిని సమాజానికి చేరవేయాలని కోరారు ఈ కార్యక్రమానికి స్థానిక భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మరియు జిల్లా విద్యాధికారి మరియు గ్రంథల చైర్మన్, ప్రముఖులు, విద్యావేత్తలు హాజరవుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ప్రభుత్వ న్యాయవాది గా ఎన్నికైన వాకిటి నరసింహారెడ్డి ని ఘనంగా సన్మానించిన చౌటుప్పల్ న్యాయవాది గట్టు మొగలయ్య ముదిరాజ్



**చౌటుప్పల్ వెలుతురు న్యూస్, జనవరి 06 :**
యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ పరిధి జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టుకు ప్రభుత్వ న్యాయవాదిగా వాకిటి నరసింహారెడ్డి ని నియమించిన సందర్భంగా మంగళవారం రోజున వారి సగృహంలో చౌటుప్పల్ న్యాయవాది గట్టు మొగలయ్య ముదిరాజ్ గారు స్నేహితులతో కలిసి ఘనంగా శాలువాతో సన్మానించి శు భాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా నరసింహారెడ్డి గారు మాట్లాడుతూ న్యాయవాది వృత్తి స్వీకరించిన ప్రతి ఒక్కరు గౌరవంగా, నిజాయితీ గా ఉండాలని, కొన్ని కేసులలో తెలియని విషయాలను సీనియర్ న్యాయవాదుల సలహాలు తీసుకోవాలని,మా విధంగా కష్టపడి పనిచేసి భవిష్యత్తులో ఉన్నత పదవులు సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిలువేరు వెంకటేష్, గంగనమోని కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు .

## బైకర్ ను ఢీకొట్టిన టిప్పర్




**భువనగిరి వెలుతురు జనవరి 6:**
రుస్తాపూర్ గ్రామానికి చెందిన వంకరి శేషు అనే యువకుడు స్ప్లెండర్ ప్లస్ టూ వీలర్ పై భువనగిరి నుండి తన గ్రామానికి వెళుతుండగా హనుమపురం బచ్పన్ స్కూల్ వద్ద అజాగ్రత్తగా అతివేగంతో వచ్చి టిప్పర్ లారీ ఢీకొనడంతో ఒక కాళ్లు ఒక చేయి విరిగింది..

## హామీ ఇచ్చాను.. మీ వార్డు కి వచ్చాను

**-సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్**

**-6వార్డు మెంబర్ బకరం జనార్ధన్**





**నార్కట్ పల్లి వెలుతురు జనవరి 06:**
నార్కెట్పల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్ గౌడ్ మరియు 6వ వార్డ్ సభ్యుడు బకరం జనార్ధన్ మంగళవారం రోజు 6వ వార్డులో పలు సమస్యలపై గల్లీ గల్లీ తిరుగుతూ సమస్యలు అడిగితెలుసుకున్నారు రానున్నది వేసవి కాలం ఉన్నందున మంచి నీటి సమస్యలేకుండా రామాలయం దగ్గర కాలిగా ఉన్న బోరు మరమ్మత్తులు చేసి నీటి సమస్య లేకుండా చూడాలని కాలనివాసులు సర్పంచ్ దృష్టికి తీసుకోచ్చారు వెంటనే స్పందించి కొత్త మోటర్ బిగిస్తా అని హామీ ఇచ్చారు అలాగే బి సి గురుకులం జ్యోతి బా పూలే బాలుర హాస్టల్ నుండి వచ్చే డ్రైనేజీ నీళ్లు ౦౨ కాలనీ ఇండ్ల మధ్యలో నుండి వస్తుండడంతో దుర్వాసనతో చాల ఇబ్బంది పడుతున్నాం ఆ డ్రైనేజిని మెయిన్ రోడ్ కి మల్లించాలి అంటూ మద్దెల వెంకన్న వాపోయారు సర్పంచ్ భరత్ కుమార్ మాట్లాడుతూ ఈ వార్డు సమస్యలు నేను 6వార్డు సభ్యులు బకరం జనార్ధన్ దగ్గరుండి పరిష్కరిస్తాం అని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మంద గోపాల్, లింగాల నాగరాజు, ఇడుకుల సంపత్ మంద నాగరాజు, లింగాల దేవేందర్, మంద రవి ,మంద మహేష్, బాజా హేమంత్ ,బాజా భాను, మంద జానీ, పందుల రాకేష్, కొత్తూరు నవీన్, మంద భారత్, మంద అరుణ్ ప్రసాద్, ఎన్నమల్ల నర్సింహా,తదితరులు పాల్గొన్నారు

## పలు అభివృద్ధి పనులకు భూమి పూజ





**గుండాల (వెలుతురు) జనవరి 6.**
గుండాల మండలం మరిపడిగా గ్రామంలో నూతన గ్రామపంచాయతీ అంగన్వాడి భవనం మరియు స్కూల్ ప్రహరీ గోడ లకు భూమి పూజ చేసిన గ్రామ సర్పంచ్ గూడపు కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి నా లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు . ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి చండీరాణి, పంచాయతీరాజ్ ఏఈ సుదర్శన్, పంచాయతీ సెక్రటరీ నాగరాజు, గ్రామ ఉపసర్పంచ్ చొప్పరి సోమయ్య, వార్డు సభ్యులు అంగన్వాడీ టీచర్లు గ్రామ పెద్దలు నాయకులు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## సమాజ సేవే లక్ష్యంగా రామన్నపేట లయన్స్ క్లబ్



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 06:**
లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి నందు సుమారు 200 మంది పేషెంట్స్ కి మంచి భోజన సౌకర్యం కల్పించడం జరిగినది. వారికి అరటి పండ్లు ఇవ్వడం జరిగినది. అనంతరం రామన్నపేట హరిజనవాడ పాఠశాల నందు జనంపల్లి ప్రైమరీ పాఠశాల నందు నిజాంపల్లి ప్రైమరీ పాఠశాల నందు విద్యార్థులకు న్యూట్రిషన్ స్కిట్స్ అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ గాలయ్య క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ లయన్ భాస్కరరావు, లయన్ కృష్ణా రెడ్డి, లయన్ సిద్ధప్ప, లయన్ వెంకటేశం, లయన్ సత్యనారాయణ, లయన్ నర్సిరెడ్డి, లయన్ బిక్షం రెడ్డి, లయన్ సురేందర్ రావు, లయన్ ప్రభాకర్ జింకల, లయన్ బాబురావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం లయన్ గాలయ్య అధ్యక్షులు వారిని క్లబ్ నుండి సన్మానించడం అయినది.

## ఘనంగా పవన్ నాయక్ జన్మదిన వేడుకలు



**వెలుతురు, చారకొండ జనవరి 06 :**
జేపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ కంటె స్టెడ్ అభ్యర్థి, యువ నాయకులు కొర్రవత్ కవిత పవన్ నాయక్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. జేపల్లి గ్రామస్తులు, డీఎస్పి, బీఎస్పి రాష్ట్ర నాయకుల ఆధ్వర్యంలో కల్వకుర్తిలోని ఆయన నివాసంలో పవన్ నాయక్ ను మర్యాద పూర్వకంగా కలిసి కేక్ కట్ చేసి శాలువాతో ఘనంగా సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర నాయకులు వి.రమేష్,యం.సైదులు,బి.నాగార్జున, యం.రవి కిష్టన్ తదితరులు పాల్గొన్నారు.

## మెగా క్రీడోత్సవాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 06:**
బిజెపి మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంట్ మెగా క్రీడోత్సవం ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవం సన్నాహక మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి నకిరేకల్ ఇంచార్జ్ నకిరేకంటి మొగులయ్య హాజరై వారు మాట్లాడుతూ మెగా క్రీడోత్సవాన్ని సద్వినియోగం చేసుకోవాలని రామన్నపేటలో వివిధ గ్రామాల యువతని కోరడం జరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గ్రామీణ క్రీడాకారులని ప్రోత్సహిస్తూ మండల స్థాయి నియోజకవర్గస్థాయి పార్లమెంట్ స్థాయిలో కబడ్డీ క్రికెట్ వాలీబాల్ కోకో లాంటి ఆటలు పార్లమెంటు పరిధిలో నిర్వహిస్తున్నారు. ఈ అవకాశాన్ని మండలంలో ఉన్న అన్ని గ్రామాల యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య బిజెపి సీనియర్ నాయకులు డోగుపర్తి సుభాష్ యువ మోర్చా జిల్లా కార్యదర్శి అక్కినపల్లి సైదులు మండల ప్రధాన కార్యదర్శి జంగిలి సత్యనారాయణ, బెజ్జంకి శివకుమార్. మండల ఉపాధ్యక్షులు కంభంపాటి శివరంజన్ కార్యదర్శులు బందెల సంజీవ, రేపాక లింగస్వామి. బిజెపి నాయకులు రాపోలు రమేష్, సింగు శంకర్ రెడ్డి, బొడ్డు పెల్లి సైదులు, మేడి పరశురాం, ఐలాపురం అశోక్, గురజాల నవీన్ రెడ్డి, గురజాల నిరంజన్ రెడ్డి, దాకోజీ నాగరాజు, కంచి రమేష్, ఎర్రబోయిన వెంకన్న, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర చికిత్సకు రూ.2 లక్షల LOC అందజేసిన ఎమ్మెల్యే మాణిక్ రావు



**జహీరాబాద్ వెలుతురు జనవరి 06:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణం శ్రీరామ్ నగర్ కాలనీకి చెందిన మడపతి స్వరూప ఇటీవల తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న నేపథ్యంలో ఆమెకు అత్యవసర వైద్య సహాయం అందించాలనే ఉద్దేశంతో హీరాబాద్ శాసన సభ్యులు కొనింటి మాణిక్ రావు స్పందించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ. 2,00,000/- (రెండు లక్షల రూపాయలు) LOCను మంజూరు చేయించి, ఈరోజు ఎమ్మెల్యే స్థానిక క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారురాలుకు అందజేశారు. ద-
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్ రావు మాట్లాడుతూ, పేద ప్రజలకు వైద్య సహాయం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, అవసరంలో ఉన్న ప్రతి కుటుంబానికి తాము అండగా ఉంటామని తెలిపారు. LOC అందడంతో లబ్ధిదారురాలు మరియు ఆమె కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజి పట్టణ అధ్యక్షులు మొహియుద్దీన్, సీనియర్ నాయకులు ప్రభు, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు శివప్ప, హౌసింగ్ బోర్డు వార్డ్ అధ్యక్షులు వెంకటేశం, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పారామెడికల్ ఇన్స్టిట్యూట్లో ప్రవేశానికి కౌన్సెలింగ్..

**- జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి కార్యాలయం హైదరాబాద్ జిల్లా**

**హైదరాబాద్ వెలుతురు జనవరి 06:**
హైదరాబాద్ జిల్లా జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి కార్యాలయంలో 2025ఉ2026 విద్యా సంవత్సరానికి సంబంధించి అలైడ్ పారామెడికల్ కోర్సులకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు వివిధ కోర్సులలో ప్రైవేట్ పారామెడికల్ ఇన్స్టిట్యూట్లో ప్రవేశానికి కౌన్సెలింగ్ నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగా,అలైడ్ పారామెడికల్ కోర్సుల కౌన్సెలింగ్ ఉ 07-01-2026 న, జేఎన్ఎం కోర్సు కౌన్సెలింగ్ ఉ 08-01-2026 నఉదయం 10.00 గంటలకు, జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి కార్యాలయం, హైదరాబాద్, హరిహర కళాభవన్, పాట్నీ, సికింద్రాబాద్ లోని కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయం ఒక ప్రకటనలోతెలిపింది.కౌన్సెలింగ్కు హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా అన్ని ఒరిజినల్ సర్టిఫిట్లు తీసుకురావాలని,. కౌన్సెలింగ్ సమయంలో అసలు(ఒరిజినల్) సర్టిఫిట్లు సమర్పించడంలో విఫలమైతే, సంబంధిత అభ్యర్థి దరఖాస్తు తిరస్కరించబడే అవకాశం ఉందని ,అభ్యర్థులందరూ ఈ విషయాన్ని గమనించి, సమయానికి కౌన్సెలింగ్కు హాజరుకావలసిందిగా వైద్య ఆరోగ్యశాఖ ఇది ప్రకటనలో తెలియజేసింది.

# రంజోల్ గ్రామ అభివృద్ధికి రూ.1 కోటి విలువైన 6 సీసీ రోడ్ల మంజూరుకు ఎమ్మెల్సీ ను కలిసిన రమేష్ రెడ్డి



**జహీరాబాద్ వెలుతురు జనవరి 06:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం రంజోల్ గ్రామ అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని ప్రోగ్రెసివ్ ఫార్మర్, బీజేపీ జహీరాబాద్ టౌన్ఉ2 అధ్యక్షుడు రమేష్ రెడ్డి బసంతాపూర్ ఎమ్మెల్సీ సి. అంజి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రంజోల్ గ్రామంలో మౌలిక వసతుల కొరతను వివరించి, సుమారు రూ.1 కోటి వ్యయంతో కొత్తగా ఆరు సీసీ రోడ్లను మంజూరు చేసి, వాటిని రాబోయే బడ్జెట్లో ఏంఎల్సి కోటాలో చేర్చాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ రెడ్డి మాట్లాడుతూ, గత 10 సంవత్సరాలుగా కాంగ్రెస్ మరియు పాత బిఆర్ఎస్ ప్రభుత్వాల పాలనలో రంజోల్ గ్రామానికి ఒక్క కొత్త రోడ్డు కూడా వేయకపోవడం దురదృష్టకరమన్నారు. మౌలిక వసతుల అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్ల గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా గ్రామాభివృద్ధికి ప్రాధాన్యతనిచ్చి, ప్రజల అవసరాలకు స్పందించే బాధ్యతాయుత నాయకత్వం అవసరమని ఆయన స్పష్టం చేశారు. దీనికి స్పందించిన ఎమ్మెల్సీ సి. అంజి రెడ్డి జహీరాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి ఎప్పుడూ తాను ముందుంటానని, రంజోల్ గ్రామ సమస్యపై సానుకూల నిర్ణయం తీసుకుని తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారని రమేష్ రెడ్డి బసంతాపూర్ తెలిపారు.

# ఏసిబికి చిక్కిన మరో లంచావతారం

**- 50 వేల లంచం తీసుకుంటూ పట్టుబడ్డ తాసిల్దార్**

**కామారెడ్డి,జనవరి6( వెలుతురు):**
కామారెడ్డి జిల్లాలో తహసీల్దార్ ఏసీబీ వలలో చిక్కాడు. రూ. 50 వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్గా పట్టుబడ్డాడు. నాగిరెడ్డిపేట మండల తహసీల్దార్గా పనిచేస్తున్న యార్లగడ్డ శ్రీనివాస్ రావుతో పాటు లంచం తీసుకోవడంతో మధ్యవర్తిగా వహించిన ప్రైవేట్ వ్యక్తి చినూరు అజయ్ అనే వ్యక్తిని పట్టుకున్నారు.మండలానికి చెందిన ఓ వ్యక్తి తన తండ్రి పేరుపై ఉన్న వ్యవసాయ భూమిని తన పేరు మీద బదిలీ చేయాలని కోరగా అందుకు లంచం డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. మంగళవారం ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్ నేతృత్వంలో సిబ్బంది కార్యాలయంపై మాటు వేసి తహసీల్దార్ లంచం తీసుకుంటుండగా దాడి చేసి రెడ్హ్యాండెడ్గా పట్టుకున్నారు. ఇద్దరిని నాంపల్లి కోర్టులో హాజరు పరిచారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

# పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు నిరంతర ఉచిత ఆరోగ్య సేవలు అందించాలి

**డాక్టర్. వెంకటి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి హైదరాబాద్**

**హైదరాబాద్ వెలుతురు జనవరి 06:**
పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు నిరంతర ఉచిత ఆరోగ్య సేవలు అందించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి , (హైదరాబాద్). డాక్టర్. వెంకటి అన్నారు. ప్రతి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మ్యాపింగ్ చేసి సత్వర సేవలకు, ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించడానికి మ్యాపింగ్ ప్రక్రియ ఉపయోగపడుతుందని. మరియు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ఎన్ని ప్రైవేట్ హాస్పిటల్స్, క్లినిక్స్ ఉన్నవి వాటి యొక్క వివరాలు కూడా తెలుసుకోవడానికి ఈ మ్యాపింగ్ ప్రక్రియ ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేశారు.వ్యాధి నిరోధక టీకాలు పిల్లలకు ఇప్పించాలని , వంద శాతం టీకాలు పూర్తి చేయాలని కోరారు.నాన్ కమ్యూనికేబుల్ (దీర్ఘకాలిక )వ్యాధులను అరికట్టేందుకు కార్యచరణ ప్రకారం సేవలు అందించాలని కోరారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని, క్రమశిక్షణతో , నిబద్ధతతో పనిచేయాలని కోరారు. ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తులను గుర్తించి ప్రజారోగ్యంపై అవగాహన కల్పించాలి ప్రైవేట్ ఆసుపత్రుల్లో సి- సెక్షన్ డెలివరీ చేసిన వివరాలు ఆడిట్ చేయాలి.ఏఎన్సి రిజిస్ట్రేషన్ సంఖ్య పెరగాలి. లిజిల్లాలోని ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలో అందించడంలో ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే కాన్పులు చేసుకునేలా గర్భిణీలను ఆశా, ఏఎన్ఎం, వైద్య సిబ్బంది , కృషి చేయాలని కోరారు. మంగళవారం కిమ్స్




ఆస్పత్రి సికింద్రాబాద్ సమావేశ మందిరంలో వివిధ ప్రోగ్రామ్ అధికారులు, ఎస్ పి హెచ్ ఓ లు, వైద్య అధికారులు, సూపర్వైజర్స్ సిబ్బందికి నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొని వివిధ ఆరోగ్య కార్యక్రమాలను సమీక్షించి మాట్లాడారు రోగులకు మెరుగైన వైద్య సేవలు అందాలని సూచించారు. ప్రతి యూపీహెచ్సీల్లో గర్భిణీల రిజిస్ట్రేషన్ సంఖ్య పెరగాలని, ప్రభుత్వ లక్ష్యాలను ఆస్పత్రి వైద్యాధికారులు నిబద్ధతతో బాధ్యతాయుతంగా పూర్తిచేయాలని ఆదేశించారు. గర్భిణీ స్త్రీల నమోదు రిజిస్ట్రేషన్, ప్రసవాలు, వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం, రాష్ట్రీయ బాల స్వస్తియ కార్యక్రమం, అసంక్రమిత వ్యాధులు, గర్భిణీ స్త్రీల రిజిస్ట్రేషన్ లో ఆశా, ఏ ఎన్ ఎం ల పాత్ర ప్రముఖంగా ఉండాలని విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సత్వర చర్యలు తప్పవని చెప్పారు. అసంక్రమిత ఎన్ సి డి ద్వారా డయాబెటిస్, బ్లడ్ ప్రెషర్, క్యాన్సర్, హార్ట్ స్ట్రోక్,బ్రెస్ట్ కాన్సర్, లపై పెద్ద ఎత్తున ప్రజలకు అవగాహన కల్పించే దిశగా కార్యచరణ చేపట్టాలని వైద్య అధికారులను ఆదేశించారు . మధుమేహము, రక్తపోటు రోగులకు క్రమం తప్పకుండా స్క్రీనింగ్ నిర్వహించి, రక్తపోటు, రక్త చ్కర స్థాయిలను నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు . అర్హులైన రోగులకు ఉచితంగా మందులు అందించడంతోపాటు ,



రోగుల వివరాలను ప్రతిరోజు ఎన్ సి డి ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేయాలని సూచించారు. అవసరమైన అన్ని మందులు నిరంతరంగా అందుబాటులో ఉండాలని, మందులు లేని కారణంగా రోగులను ఇతర ఆసుపత్రులకు రెఫర్ చేయరాదని స్పష్టం చేశారు. వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యము, సమయపాల లోపం, రికార్డుల నిర్వహణలో వైఫల్యం ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని డా: వెంకటి జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి, హైదరాబాద్ , హెచ్చరించారు. వైద్యులు, పారామెడికల్ సిబ్బంది, సూపర్వైజర్ సిబ్బంది, నర్సింగ్ సిబ్బంది అంకితభావంతో, బాధ్యతతో, సమన్వయంతో, పనిచేసి ప్రజారోగ్య కార్యక్రమాల లక్ష్యాలను సాధించాలని, ప్రజలకు నాణ్యమైన ఉచితంగా ఆరోగ్య సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డా: శ్రీధర్ జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి , డా: జయశ్రీ , ఇన్చార్జ్ అడిషనల్ డి యం ఉ హెచ్ ఓ, సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్స్,డా. శ్రీకళ , డా, ఆశ్రిత రెడ్డి, డాక్టర్ శ్రీ లక్ష్మి ప్రోగ్రామ్ ఆఫీసర్స్, జిల్లా మాస్ మీడియా అధికారి జక్కుల రాములు, వైద్యాధికారులు, సూపర్వైజర్ సిబ్బంది, పాల్గొన్నారు.

# పల్లె ప్రకృతి వనానికి దారి ఎటు?

- పల్లె ప్రకృతి వనానికి వెళ్లే దారిలోనే ఇల్లు నిర్మాణం...
- ప్రభుత్వ భూమి అని తేల్చిన రెవిన్యూ అధికారులు...
- అక్రమ నిర్మాణం కూల్చివేత తర్వాత మళ్లీ భూమి పూజ...
- గ్రామస్తుల ఆవేదనౌ పల్లె ప్రకృతి వనం కాపాడాలంటూ డిమాండ్...

**జహీరాబాద్ వెలుతురు జనవరి 06:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం కోహిర్ మండలం సజ్జాపూర్ గ్రామంలో పల్లె ప్రకృతి వనానికి వెళ్లే దారిలో ఇల్లు నిర్మాణం చేపట్టడంపై తీవ్ర గందరగోళం నెలకొంది. గ్రామానికి చెందిన రాము అనే వ్యక్తి పల్లె ప్రకృతి వనానికి చెందిన ప్రభుత్వ స్థలంలో ఇంటి నిర్మాణం ప్రారంభించడంతో విషయం వెలుగులోకి వచ్చింది. ఈ భూమి ప్రభుత్వానికి చెందిన పల్లె ప్రకృతి వనం స్థలమని నిర్ధారించిన రెవిన్యూ అధికారులు, గ్రామ కార్యదర్శి నోటీసులు జారీ చేశారు. మూడు రోజుల అనంతరం ఇది అక్రమ నిర్మాణమని తేల్చి అధికారుల ఆధ్వర్యంలో నిర్మాణాన్ని కూల్చివేశారు. ఈ ఘటనపై స్పందించిన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు గ్రామాన్ని సందర్శించి స్థానికులతో సమావేశం నిర్వహించారు. ఎస్సీలపై దాడులు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరిస్తూ, బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కొద్ది రోజుల అనంతరం మంగళవారం మరోసారి గ్రామానికి వచ్చిన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు బాధిత కుటుంబానికి రూ.25 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అంతేకాకుండా, అదే స్థలంలో ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేయడం వివాదానికి దారి తీసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం







రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె ప్రకృతి వనాల కార్యక్రమాన్ని విస్మరించి, వనానికి వెళ్లే దారిలోనే ఇల్లు నిర్మాణానికి భూమి పూజ చేయడంపై గ్రామస్తులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాలను పచ్చదనంతో అభివృద్ధి చేయాలన్న అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశయాలను ఇది తుంగలో తొక్కినట్టేనని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాల్సిన అవసరం ఉన్నప్పటికీ, గ్రామ కంఠంలోని భూమిలో ఇల్లు స్థలం కేటాయించి నిర్మాణం చేపట్టాలని, అదే సమయంలో గ్రామానికి ఊపిరితిత్తుల్లాంటి పల్లె ప్రకృతి వనం స్థలాన్ని కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ అంశంపై ప్రభుత్వం, అధికారులు స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# నేటినుంచే ఖిజర్ యఫై గోల్డ్ కప్ - 4వ అంతర రాష్ట్ర క్రికెట్ టోర్నీ

**- దేశవ్యాప్తంగా పాల్గొననున్న వివిధ రాష్ట్రాల క్రికెట్ జట్లు : టౌర్ని అధికార ప్రతినిధి రాములు నేత...**

**- విజేతకు 7, రన్నరప్ జట్టుకు 4 లక్షల నగదుతో పాటు ఆకర్షణీయమైన ట్రాఫీ ప్రదానం : మొహమ్మద్ జుబేర్...**



**జహీరాబాద్ వెలుతురు, జనవరి 06 :**
సంగారెడ్డి జిల్లా చరిత్రలోనే కాకుండా తెలంగాణ రాష్ట్రం, దేశవ్యాప్తంగా పేరు ప్రఖ్యాతలు గాంచిన క్రికెట్ టోర్నీలలో ఖిజర్ యఫై గోల్డ్ కప్ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుందని టోర్నీ అధికార ప్రతినిధి పగిడిమర్రి రాములు నేత అన్నారు. రాజకీయాలకు, కులమతాలకు అతీతంగా పూర్తిగా క్రీడా స్ఫూర్తితో నిర్వహించే ఈ టోర్నీ జహీరాబాద్ ప్రాంతానికి గర్వకారణమని తెలిపారు. ఖిజర్ యఫై గోల్డ్ కప్ టోర్నీ ప్రత్యేకత ఏమిటంటే కేవలం రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులకే పరిమితం కాకుండా సాధారణ స్థాయి నుంచి వివిధ కులాలు, సామాజిక సంఘాలకు చెందిన వ్యక్తులను ముఖ్య అతిథులుగా ఆహ్వానించి గౌరవించడం అని రాములు నేత వివరించారు. గతంలో జరిగిన చాలా క్రీడా పోటీల్లో రాజకీయ నాయకులకే ప్రధాన ప్రాధాన్యం ఇచ్చేవారని, అయితే ఖిజర్ యఫై గారు తన సొంత నిధులతో ఈ అంతర రాష్ట్ర టోర్నీని నిర్వహిస్తూ ఎలాంటి రాజకీయ బేధభావాలు లేకుండా అందరికీ సమాన గౌరవం ఇస్తున్నారని పేర్కొన్నారు. గతంలో నిర్వహించిన మొదటి, రెండో టోర్నీల ప్రారంభోత్సవాల్లో తనకు విద్యాబోధన చేసిన గురువులను ముఖ్య అతిథులుగా ఆహ్వానించి ఘనంగా సన్మానించడం విశేషమన్నారు. అలాగే గత ఏడాది జరిగిన మూడవ టోర్నీలో బాగారెడ్డి స్టేడియం పరిసరాల్లోనే పుట్టి పెరిగి, దాదాపు 50 సంవత్సరాలుగా స్టేడియంతో అనుబంధం కలిగిన ప్రముఖ ఫిజికల్ ట్రైనర్, ఫుట్బాల్ కోచ్ ఎజాజ్




ఖాన్ను ఆహ్వానించి గౌరవించడం అందరి ప్రశంసలు అందుకుందని తెలిపారు. ఈ ఏడాది టోర్నీ ప్రారంభోత్సవాన్ని చాల తక్కువ స్థాయి నుంచి కష్టపడి ఉన్నత స్థాయికి ఎదిగిన స్థానిక క్రీడాకారుడి చేతుల మీదుగా నిర్వహించడం మరో ప్రత్యేకతగా నిలవనుందని పేర్కొన్నారు. టోర్నీలో మొత్తం 16 జట్లు పాల్గొంటున్నాయని, వీటిలో జమ్మూ కాశ్మీర్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, విదర్భ, శేకపూర్ వంటి రాష్ట్రాల నుంచి బలమైన జట్లు బరిలోకి దిగనున్నాయని తెలిపారు. ఈ టోర్నీలో రాష్ట్ర, జోనల్, రంజీ ట్రోఫీ, ఐపీఎల్, ఇండియా 'ఏ', 'బీ' జట్లకు ప్రాతినిధ్యం వహించిన ఆటగాళ్లు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించనున్నారని తెలిపారు. వారం రోజుల పాటు జరిగే ఈ టోర్నీ క్రికెట్ అభిమానులకు కళ్ల పండుగగా నిలవనుందని అన్నారు. టోర్నీలో విజేతగా నిలిచే జట్టుకు రూ.7 లక్షల నగదు బహుమతితో పాటు ఆకర్షణీయమైన ట్రోఫీని, ఫైనల్లో ఓడిపోయే రన్నరప్ జట్టుకు రూ.4 లక్షల నగదు బహుమతితో పాటు ట్రోఫీని టోర్నీ




హోల్ అండ్ సోల్ నిర్వాహకులు ఖిజర్ యఫై గారు అందజేస్తారని టోర్నీ ఆహ్వాన కమిటీ సభ్యుడు మొహమ్మద్ జుబేర్ తెలిపారు.ఈ టోర్నీ పూర్తిగా నాన్ పొలిటికల్గా, క్రీడా స్ఫూర్తితో నిర్వహించబడుతుందని, జహీరాబాద్ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఈ అంతర రాష్ట్ర క్రికెట్ పోటీలను ప్రత్యక్షంగా వీక్షించి విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో రాయిపల్లి గ్రామ సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, శేకపూర్ తండా సర్పంచ్ కేతవత్ మోహన్, ఉగ్గెల్లి తండా సర్పంచ్ ప్రతినిధి భీంరావు రాథోడ్, టోర్నీ ఆహ్వాన కమిటీ బాధ్యులు మొహమ్మద్ అక్బర్, మొహమ్మద్ జుబేర్, ఆర్గనైజింగ్ కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ మక్సూద్ అలీ, స్టాండింగ్ కమిటీ అధ్యక్షుడు సంతోష్ గుప్త, ప్రధాన కార్యదర్శి అబ్దుల్లా సిద్ధిఖీ, సంయుక్త కార్యదర్శులు అక్షయ్ దేశ్పాండే, జేబీ రెస్టారెంట్ అధినేత ప్రవీణ్ కుమార్, మొయిజ్ లష్కరి, రాకేష్ పబ్బతి, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు హిరు రాథోడ్, మీడియా ఇన్చార్జ్ సయ్యద్ మహబూబ్ అలీ, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ శాస్త్రి, ఉపాధ్యక్షుడు తలారి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీలపై దాడులను సహించేది లేదు

**- సజ్జాపూర్ ఘటన పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలి...**

**- ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ...**

**జహీరాబాద్ వెలుతురు జనవరి 06:**
ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడులను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య స్పష్టం చేశారు. ఈ తరహా ఘటనలపై నిర్లక్ష్యం వహించే అధికారులపై తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం కోహిర్ మండలం సజ్జాపూర్ గ్రామంలో ఇటీవల ఓ దళిత కుటుంబానికి చెందిన బ్యాగరి రాములు ఇంటిని కూల్చివేసిన ఘటనపై గత నెలలోనే




కమిషన్ సమగ్ర విచారణ చేపట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మంగళవారం సజ్జాపూర్ గ్రామాన్ని కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్ కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా బాధితుడు బ్యాగరి రాములుకు రూ.25,000 పరిహార చెక్కును అందజేసి, కొత్త ఇంటి నిర్మాణానికి భూమి పూజ



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన చైర్మన్ బక్కి వెంకటయ్య, బాధితుడికి న్యాయం చేయడమే కమిషన్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీలపై దాడుల విషయంలో పోలీస్ శాఖ నిర్లక్ష్యంగా వ్యవహరించడం తీవ్రంగా ఖండనీయమన్నారు. బాధితులకు అండగా నిలవాల్సిన అధికారులు దాడి చేసిన వారి పక్షన వ్యవహరించడం సరికాదని వ్యాఖ్యానించారు. గ్రామాల్లో శాంతి, సౌహార్ద వాతావరణాన్ని భంగం చేసే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని తెలిపారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా జిల్లా యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాధితుడికి పూర్తి న్యాయం జరిగే వరకు ఎస్సీ, ఎస్టీ కమిషన్ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్ రావు, ఆర్డీవో దేవుజా, సాంఘిక సంక్షమ శాఖ డీడీ అఖిలేష్ రెడ్డి, ఎంపీడీవో, తహసిల్దార్ సుప్రియ, పోలీస్ అధికారులు, ఎస్సీ, ఎస్టీ సంఘాల ప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# “శాసనసభ, శాసనమండలిలో ప్రమాణాలు, కన్నీళ్లు, ఆరోపణలు



**29 డిసెంబర్ 2025 తెలంగాణ శాసనసభ, శాసనమండలి శీతాకాల సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సమావేశాలలో దేవుని పైప్రమాణాలు, కన్నీళ్లు, ఆరోపణలు, ప్రత్యారోపణలు, విమర్శలు, పలు బిల్లుల ఆమోదించడం జరుగుతుంది. రాష్ట్రంలో ఒకవైపు తీవ్ర చలి గాలులు వీస్తు ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్ కు పడిపొతుంటే మరోవైపు రాజకీయాలు మాత్రం గరం గరంగా మారాయని చెప్పవచ్చు. శాసనసభ శీతాకాల సమావేశాలలో ప్రతిపక్ష పార్టీ సమస్యలపై నిలబడి పొరాటం చేయాల్సి వుండగా దానికి భిన్నంగా గతంలో ఎప్పుడు లేని విధంగా పూర్తిగా సెషన్ లో పాల్గొనకుండ బైకాట్ చేయడమే చర్చకు దారీతీసింది.**

చేసిన పాపం గోసిల పెట్టుకొని కాశీకి పోయిన చందంగా తమ తప్పులను కప్పి పుచ్చుకున్నే ప్రయత్నం తెలంగాణ అసెంబ్లీలో ప్రతిపక్ష పార్టీ మాట్లాడుతున్న తీరు కనిపిస్తుంది. గత దశాబ్దకాలం తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన టిఆర్ఎస్ పార్టీ తమ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలు ఎక్కడ అసెంబ్లీలో బయటపడతాయనో చర్చల్లో పాల్గొనకుండా స్పికర్ మైక్ ఇవ్వడంలేదనే సాకుతో అసెంబ్లీని బాయ్‌కాట్ చేస్తున్నామని చెప్పడం చూస్తుంటే తెలంగాణ ప్రజలకు ఎం సంకేతం ఇస్తున్నారో తెలియదు.

కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన నాటి నుండి బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తుంది.. ప్రభుత్వంపై అడ్డగోలు లేనిపోని విమర్శలు గుప్పిస్తుంది. 2023 శాసనసభ, 2024 పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు చీకొట్టి అధికారనికి దూరం చేసిన ఇంకా ఆ నాయకుల అహంకారం మాత్రం తగ్గలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. శాసనసభ శీతాకాల సమావేశాల ప్రారంభం రోజున ప్రతిపక్ష పార్టీ నేత_సిఆర్ ను అధికారపక్ష నేత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా వచ్చి నమస్కారం పెట్టి పలకరిస్తే ఆ సమయంలో హాల్లో ఉన్న వారందరూ లేచి నిలబడితే కేటీఆర్ లాంటి వాళ్లు కనీసం లేవకుండా సభా నాయకునికి గౌరవం ఇవ్వకపోవడం చూస్తుంటే వారి అహంకారానికి నిదర్శనంగా చెప్పవచ్చు.

ఇదిలా ఉంటే అధికారం కోల్పోయిన రెండు సంవత్సరాల తర్వాత ప్రతిపక్ష నేత_సిఆర్ నిద్ర లేచి తాను పదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తిగా నిర్లక్ష్యం చేసి ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం తట్టెడు మట్టి తీయలేదని విమర్శలు చేయడం విడ్డూరం.

ఇదే విషయం పై మాట్లాడుతూ “తోలు తీస్తంcఅంటూ మాట్లాడారు. దానికి బిఆర్ఎస్ శ్రేణులు పులి బయటకు వస్తుంది, పార్టీ ఊపందుకుంటుంది అనుకున్నారు. కానీ వారి ఆశలు నిరాశలయ్యాయి. శాసనసభలో తొలి రోజు సంతకం పెట్టి తోక జాడించారు. కేసీఆర్ చేసిన విమర్శలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. కృష్ణా, గోదావరి జలాలపై బయట ఎందుకు అసెంబ్లీలో చర్చిద్దామని ఆహ్వానించారు. ప్రతిపక్షనేతగా అసెంబ్లీకి రాకుండా ప్రజా సమస్యలు లేవనెత్తకుండా, పాలిస్తున్న ప్రభుత్వంపై విమర్శలు చేసే అర్హత ఎక్కడిదని ప్రశ్నించారు.

హరీష్ రావు ఆరోపణలను పూర్తిగా తిప్పి కొడుతూ తాను శాసనసభ వ్యవహారాల మంత్రిగా ఉన్నకాలంలో ఆనాడు ప్రతిపక్షన్ని ఎలా చూసారన్నది ప్రజలు గమనిస్తూనే ఉన్నారని విమర్శలు చేశారు. ప్రతిపక్షనేత విమర్శలపై అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాలమూరు జిల్లా మంత్రి జూపల్లి కృష్ణా రావు, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సైతం విమర్శలను ఘాటుగా తిప్పికొట్టారు. అదేవిధంగా బిజెపి నాయకులతో పాటు పాలమూరు పార్లమెంట్ సభ్యురాలు డి.కే.అరుణ కూడ స్పందించారు. బీఆర్ ఎస్ పై విమర్శలు గుప్పించారు.

తెలంగాణలో ప్రస్తుతం విమర్శలు, ప్రతి విమర్శలు జరుగుతున్న నేపథ్యంలో అసెంబ్లీ సమావేశాలు 2025 డిసెంబర్ 29 నుండి ప్రారంభమయ్యాయి. మొదటిరోజు సంతాప తీర్మానంతో సభ వాయిదా పడి జనవరి 2న తిరిగి సమావేశాలు ప్రారంభమయ్యాయి. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజాభవన్ లో పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుపై పూర్తిగా వాస్తవాలు వివరిస్తూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లో లెక్కలతో సహా కాగితాలలో చూపించి టిఆర్ఎస్ పార్టీ చేసిన ద్రోహాన్ని ఎండగట్టారు. దీంతో తమ బండారం పూర్తిగా కాంగ్రెస్ బయట వేసిందని గమనించిన బిఆర్ఎస్ అసెంబ్లీలో మొత్తం బండారం బయట పడుతుందని టిఆర్ఎస్ నాయకులు అసెంబ్లీ స్పీకర్ మైక్ ఇవ్వడం లేదని, ప్రతిపక్షల గొంతు నొక్కుతున్నాడని ఆరోపిస్తూ మరోవైపు మండలి లో యూరియా పై మాట్లాడడానికి అవకాశం ఇవ్వడం లేదని బైకాట్ చేస్తున్నామని తప్పులను కప్పిపుచ్చుకోవడం కోసం పడుతున్న పాట్లు ప్రజలందరూ గమనిస్తున్నారు.

ః నీళ్లు ఉ నిజాలుః అన్న అంశంపై నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవరపాయింట్ ప్రజెంటేషన్ తర్వాత శాసనసభలో జరిగిన స్వల్పకాలిక చర్చపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవివరమైన సమాధానం ఇచ్చారు. ఆవేశంగా చెప్పినా, కోపంగా చెప్పినా, బాధతో చెప్పినా, అర్థమయ్యేట్టు చెప్పినా, అర్థం చేసుకుని చెప్పినా, ఃఃనా ఆలోచన ఒక్కటే. ఈ తెలంగాణ ప్రజలకు మేలు చేయాలి. తెలంగాణకు నష్టం కలిగించే చిన్న తప్పు కూడా చేయను. నా బాధ్యతగా భావించి తెలంగాణ ప్రజలకు చెబుతున్నా. ఇది దేవుడి మీద ఆన. ఈ కుర్చీలో కూర్చున్నంత వరకు తెలంగాణ హక్కులకు భంగం కలగనివ్వను..” అని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారు శాసనసభలో ఉద్వేగంగా చెప్పాడంతో పాటు తోలు తీస్తా అన్న నాయకుని నాలుక కోస్తా అన్నారు.





ఇది ఒకవైపు అయితే ఇది చాలదంటూ టిఆర్ఎస్ మళ్లీ ఏదో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు ఒరగబెట్టామని టిఆర్ఎస్ భవన్ లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ హరీష్ రావు కు సిద్ధం కావడంపై కవిత రెండు విషయాలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. హరీష్ ప్రజెంటేషన్ లో పసలేదని కవిత మాటల్లో అర్థమవుతుంది. ఆది పెద్దగా చర్చకు రాలేదు. సమస్యలను ప్రస్తావించకుండా ప్రతిపక్షనేతనే అసెంబ్లీ హాజరై సంతకం పెట్టి వెళ్ళిపోతున్నాడు. అంతకు ముందే పార్టీ తరపున ఇటీవల అసెంబ్లీ, మండలిలో ఫ్లోర్ లీడర్లను నియమించడంతో ప్రతిపక్ష నేత అసెంబ్లీకి రారా? అనే అనుమానం ప్రజల్లో కలుగుతుంది._సిఆర్ పార్టీ ఫ్లోర్ లీడర్లను నియమించిన విషయంపై తన సొంత కూతురు కవిత స్పందించారు. తప్పులు చేసిన హరీష్ రావు అసెంబ్లీలో ఏం మాట్లాడతారని సెటైర్లు వేశారు.

ప్యాకేజీలు అమ్ముకున్న ట్రబుల్, బబుల్ షూటర్ ఏం చెబుతారు మోసం చేసే వ్యక్తికి ఫ్లోర్ లీడర్ పదవి ఇస్తే ఎలా? తప్పు లేకుంటే కేసీఆర్ వచ్చి సమాధానం చెప్పాలని అన్నారు. టిఆర్ఎస్ ప్రత్యామ్నాయంగా జాగృతి నిలుస్తుందని మరోవైపు బబుల్ షూటర్ పై విమర్శలు గుప్పించారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుపై సిట్ విచారణ జరిపితే అన్ని విషయాలు చెప్తానని మాట్లాడడం చర్చనీయాంశం. ఒకవైపు టిఆర్ఎస్ కుటుంబంలో ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్న విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారు. తెలంగాణలో దశాబ్ద కాలంగా వెనుకకు నెట్టివేయబడిన పాలమూరు జిల్లా పట్ల గత పాలకుల నిర్లక్ష్యం కళ్ళకు కట్టొచ్చినట్టుగా కనిపిస్తుంది.

కృష్ణా జలాలతోపాటు పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు దశాబ్దకాలంలో కేవలం 7 15టిఎంసిలతో తాగునీటి ప్రాజెక్టు గా మార్చారు. దానిని కప్పి పుచ్చుకున్నే ప్రయత్నంలో భాగంగా ఒక వ్యూహంతో కేసిఆర్ అలా చేసారని చెప్పడం స్టాట్ చేశారు. ప్రాజెక్టులో అసంపూర్తి రిజర్వాయర్ల నిర్మాణాలే చేశారు తప్ప చుక్కనీరు ఇవ్వలేదు.

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ముందర పెట్టుకొని రాజకీయాలు చేయడం చూస్తుంటే విచిత్రంగా ఉంది. ఇదిఒకవైపు మరోవైపు తన రాజీనామాను ఆమోదించడానికి ముందు తనక మండలిలో మాట్లాడడానికి అవకాశం కోరారు. దానికి మండలి ఛైర్మన్ అవకాశం ఇచ్చారు. మండలిలో కవిత తను బీఆర్ఎస్ పార్టీపై నిప్పులు చెరుగుతు ,త్రీవ ఆరోపణలు చేశారు. టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ఆనాడు పూర్తిగా అవినీతితో పాలించిందని అన్నారు. మరో వైపు హరీష్, కేటీఆర్ పైన తను విమర్శలు చేయడంలో తగ్గలేదు. తనది ఆస్తుల పొరాటం కాదు ఆత్మ గౌరవ పొరాటం అని కనీళ్ళు పెట్టుకున్న విషయం తెలిసిందే. సాక్షత్తు మండలిలో కవిత చేసిన ఆరోపణలు తెలంగాణలో పెద్ద ఎత్తున దుమారం రెపాయి. కవిత ఆరోపణలు టిఆర్ఎస్ కు మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు అయింది. కవిత చేసిన ఆరోపణలపై విచారణ జరిపించాలని బిజెపి అధ్యక్షుడు రాంచందర్ రావు డిమాండ్ చేశారు.

సమావేశాల్లో సిపిఐ నాయకులు కూనంనేని సాంబశివరావు మాట్లాడిన మాటలపై బిజెపి అభ్యంతరం చెప్పి పోడియం వద్దకు వచ్చింది. ఎంఐఎం నాయకులు అక్బరుద్దీన్ చర్చల్లో అని విషయల్లో పాల్గొన్నారు. ప్రధానంగా నీళ్లపై చర్చ జరుతుంటే కృష్ణా, గోదావరి, కృష్ణా, గోదావరి అంటు దానిపై పెన్ డ్రైవ్ ఇవ్వాలని కోరారు. టిఆర్ఎస్ హయాంలో పాఠశాలకు ఇచ్చే టేబుల్స్ విషయంలో వంద కోట్ల కు పైగా అవినీతి జరిగిందని ఆరోపించారు. మరో విషయం పై స్పందించిన అక్బరుద్దీన్ మాటలపై బిజెపి అడ్డు తగిలింది.

బిఆర్ఎస్ హయాంలో ప్రజాధనం దుర్వినియోగం పై చర్యలు తీసుకోవాలని పలువురు కోరారు. ఒకవైపు వెడెక్కిన నీళ్ళ.రాజకీయాలు, మరోవైపు గత ప్రభుత్వ అవినీతి ,దానిని తిప్పి కొట్టడానికి ప్రతి పక్షపార్టీ ప్రయత్నం. తెలంగాణ రాజకీయలలో చర్చ. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో రాజకీయాలు చేయడం మానుకొని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కాదు పాలమూరు జిల్లాకు నీళ్లు ఇవ్వాలి. ఇంకా ఎంతకాలం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లతో కాలయాపన చేస్తారనీ ప్రజల వైపు ప్రశ్న. టిఆర్ఎస్ పార్టీ మాటలు చెప్పి మసిపూసి మారెడుకాయ చేయడంలో దిట్ట అన్న సంగతి జగమంత తెలిసిందే.

ఉర్దూలో “సౌభక్నా ఏక్ లిఖ్ నాc అన్న సామెత గుర్తు చేస్తుంది. వంద మాటలు మాట్లాడే కంటే అక్షరాలు రాసింది కాగితాలలో కనిపిస్తుంది. అది మర్చిపోయి ఇంకా ఎంతకాలం మాటలు చెప్పి కాలం గడుపుతారు. అసెంబ్లీలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతిపక్ష పార్టీ నిర్మాణాత్మకపాత్ర పోషించాల్సి వుండగా బాయ్ కాట్ చేసి చేతులు దులుపుకోవడం చూస్తుంటే తెలంగాణ ప్రజలను అవమానించినట్లే. ఏదిఏమైనా అసెంబ్లీ శీతాకాల సమావేశాలు వాడి వేడి గా నడుస్తున్నాయి. ఇంకా తెలంగాణ రాజకీయాల్లో ఎం జరుగుతాయే వేచి చూడాలి.




ముచ్చర్ల దినకర్ రచయిత
9440704635


## కవిత కాంగ్రెస్‌లో చేరినా ఆశ్చర్యం లేదు



- దానం, కడియం లాంటి వారే చేరారు
- తనకు మంత్రి పది ఇవ్వకుంటే కాంగ్రెస్ పార్టీకే నష్టం
- మీడియా సమావేశంలో మల్‌రెడ్డి రంగారెడ్డి

**హైదరాబాద్,జనవరి6( వెలుతురు):** ఎమ్మెల్సీ కవితపై కాంగ్రెస్ నాయకుడు మల్‌రెడ్డి రంగారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆమె కాంగ్రెస్ పార్టీలో చేరినా ఆశ్చర్యపోనవసరం లేదన్నారు. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీకి స్వీట్ వార్నింగ్ కూడా ఇచ్చారు. మల్‌రెడ్డి రంగారెడ్డి మంగళవారం నాడు మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్న కవిత ఎపిసోడ్‌పై స్పందించారు. కల్వకుంట్ల కవిత కాంగ్రెస్ పార్టీలో చేరినా ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదన్నారాయన. దానం నాగేందర్, కడియం శ్రీహరి తమ పార్టీలోకి వస్తారని ఊహించలేదని.. చివరికి వారు వచ్చారు కదా అని ఉదహరించారు మల్‌రెడ్డి. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీకి కూడా చిన్నపాటి వార్నింగ్ ఇచ్చారు. మల్‌రెడ్డి రంగారెడ్డి ఎప్పటి నుంచో మంత్రి పదవి ఆశిస్తున్నారు. హైదరాబాద్ కోటాలో తనకు మంత్రి పదవి ఇవ్వాలని పలుమార్లు బహిరంగంగానే అడుగుతూ వచ్చారు. ఇప్పుడు కూడా అదే అంశాన్ని ఆయన ప్రస్తావించారు. తనకు మంత్రి పదవి ఇవ్వకపోతే పార్టీకే నష్టం కలుగుతుందని పరోక్షంగా వార్నింగ్ ఇచ్చారు. పార్టీ పెద్దలు ఆలోచించాలని కోరారు. రెండు కోట్ల మంది ప్రజలు ఉన్న జిల్లాకు ఇంత వరకు మంత్రి పదవి ఇవ్వలేదన్నారు. రంగారెడ్డి జిల్లా పేరు మార్పుపైనా ఆయన స్పందించారు. పేరు మార్పు తనకు ఇష్టం లేదన్నారు. రంగారెడ్డి జిల్లా పేరు మార్పు అనేది కేవలం ఊహాగానమే అని స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లాలో ఎన్ని మున్సిపాలిటీలు అయినా చేసుకోవచ్చని.. జిల్లా స్వరూపం మాత్రం మారొద్దని ప్రభుత్వాన్ని మల్‌రెడ్డి కోరారు. ఫ్యూచర్ సిటీ పరిసరాల్లో రియల్ భూమ్ పెరిగిందన్నారు. భూముల రేట్లు పెరుగుతున్నాయని భూములు ఎవరూ అమ్మడం లేదన్నారు. ఫార్మాసిటీపై పోరాటం చేసినందుకే గతంలో తనను కేసీఆర్ ఓడగొట్టారని మల్‌రెడ్డి చెప్పారు. నాటి ప్రభుత్వ ప్రణాళిక ప్రకారం ఫార్మాసిటీ వచ్చి ఉంటే 50 కిలోమీటర్ల మేర పొల్యూషన్ అయ్యేదన్నారు.

## భర్తను హత్య చేసిన కేసులో ట్విస్ట్

- ఇన్సూరెన్స్ డబ్బులతో పాటు ప్రియుడిపై మోజు
- హత్య కేసులో పోలీసులు నిర్ధారణ

**నిజామాబాద్,జనవరి6( వెలుతురు):** భర్తను హత్య చేసి, గుండెపోటుగా చిత్రీకరించిన ఘటనలో కొత్త ట్విస్ట్ చోటుచేసుకుంది. భర్త పల్లటి రమేష్‌పై రూ.2 కోట్లకు పైగా ఇన్స్యూరెన్స్ ఉండగా.. బీమా డబ్బుల కోసమే భార్య సౌమ్య, ప్రియుడు దిలీప్ పక్క ప్లాన్ చేసినట్లు పోలీసులు తేల్చారు. వివాహేతర సంబంధానికి అడ్డు తొలగించుకోవటం ఆపై ఇన్స్యూరెన్స్ డబ్బులతో పారిపోవడానికి ప్లాన్ చేశారు. ఇన్స్యూరెన్స్ డబ్బుల కోసం నార్మల్ డెత్ గుండె పోటు అంటూ చిత్రీకరించారు. నిద్ర మాత్రలు ఇచ్చి భర్తగొంతు నులిమి హత్య చేసి హార్ట్ ఎటాక్‌గా భార్య నమ్మించింది. మృతుడి తమ్ముడి ఫిర్యాదుతో మృతదేహానికి రీపోస్టు మార్టం నిర్వహించారు. పోలీసుల విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. విచారణలో తామే హత్య చేసినట్లు భార్య సౌమ్య, ప్రియుడు దిలీప్ ఒప్పుకున్నారు. పోలీసుల వెల్లడించిన వివరాలు ప్రకారం.. నిజామాబాద్ జిల్లా మక్లూర్ మండలం బొర్గాం గ్రామానికి చెందిన పట్టాటి రమేష్ భార్య సౌమ్య ఓ ప్రైవేట్ పాఠశాలలో పనిచేస్తోంది. అదే పాఠశాలలో పీఈటీగా పనిచేస్తున్న దిలీప్‌తో ఆమెకు పరిచయం.. వివాహేతర సంబంధంగా మారింది. ఈ విషయం భర్త రమేష్‌కు తెలియడంతో, ఇద్దరినీ గట్టిగా మందలించాడు. దీంతో భర్త అడ్డు తొలగించుకోవాలని సౌమ్య ప్రియుడితో కలిసి ఎ÷-లాన్ చేసింది. గత నెల 20న సౌమ్య తన ప్రియుడు దిలీప్‌తో కలిసి రమేష్‌ను ఇంట్లోనే హత్య చేశారు. అనంతరం భర్త గుండెపోటుతో మృతి చెందినట్లు నమ్మించి, ఎవరికీ అనుమానం రాకుండా హడావుడిగా అంత్యక్రియలు నిర్వహించారు. అయితే, అంత్యక్రియల సమయంలో రమేష్ మెడపై గాట్లు కనిపించడంతో స్థానికులకు అనుమానం కలిగింది. వెంటనే ఇజ్రాయెల్‌లో ఉన్న అతని తమ్ముడు కేదారికి సమాచారం అందించడంతో ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు మృతదేహాన్ని వెలికితీసి విచారణ చేపట్టగా అసలు నిజం బయటపడింది. ఈ కేసులో సౌమ్యతో పాటు మరో ఐదుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# వీబీ- జీ రామ్ జీ చట్టం ద్వారా కనీస వేతనాలకు పూర్తి రక్షణ

- ఎన్ఐఆర్‌డీపీఆర్ డీజీ డాక్టర్ నరేంద్ర కుమార్
- పాత ఎంజీఎన్ఆర్జీఏ చట్టాన్ని ‘వీబీ- జీ రామ్ జీ’ చట్టం నీరుగార్చడం లేదు..
- మెరుగైన ఫలితాలు లక్ష్యంగా చేపట్టిన దిద్దుబాటు చర్య ఇది
- ఎన్ఐఆర్‌డీపీఆర్ ప్రొఫెసర్ డాక్టర్ జ్యోతిస్ సత్యపాలన్
- తప్పుడు సమాచారాన్ని అరికట్టడం లక్ష్యంగా.. ‘వీబీ- జీ రామ్ జీ’ చట్టంపై పీఐబీ ఆధ్వర్యంలో వార్తాలాప్ మీడియా వర్క్‌షాప్





**పిఐబీ, హైదరాబాద్ వెలుతురు జనవరి 06:** సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ పరిధిలోని పత్రికా సమాచార కార్యాలయం (పీఐబీ).. వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్, ఆజీవికా మిషన్(గ్రామీణ) చట్టంపై హైదరాబాద్‌లోని ఐసీఏఆర్- జాతీయ వ్యవసాయ పరిశోధన నిర్వహణ సంస్థలో మంగళవారం వార్తాలాప్ మీడియా వర్క్‌షాప్‌ను నిర్వహించింది. పాత్రికేయులకు అవగాహన కల్పించడం, ప్రతిపాదిత చట్టంపై వస్తున్న అసత్య సమాచారాన్ని అరికట్టడం లక్ష్యంగా ఈ వర్క్‌షాప్ నిర్వహించారు. జాతీయ గ్రామీణాభివృద్ధి- పంచాయతీ రాజ్ సంస్థ (ఎన్ఐఆర్‌డీపీఆర్) డైరెక్టర్ జనరల్, ఐఏఎస్ డాక్టర్ జి.





నరేంద్ర కుమార్, ఎన్ఏఏఆర్ఎం తాత్కాలిక డైరెక్టర్ డాక్టర్ గోపాల్ లాల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పాత్రికేయులనుద్దేశించి డాక్టర్ జి. నరేంద్ర కుమార్ మాట్లాడుతూ... ‘వికసిత భారత్‌గా ఎదగాలన్న దేశ ఆకాంక్షలకు అనుగుణంగా.. 2047 నాటికి ఆ లక్ష్యన్ని చేరుకునేలా ఓ స్పష్టమైన ప్రణాళికను వీబీ- జీ రామ్ జీ చట్టం అందిస్తుందన్నారు. “జాతీయ అభివృద్ధి ప్రాధాన్యాలతో గ్రామ పంచాయతీలను అనుసంధానించడం ద్వారా.. ఉపాధి కల్పనలోనూ, సుస్థిర - సమ్మిళిత గ్రామీణాభివృద్ధిలోనూ వీబీ- జీ రామ్ జీ చట్టం కీలక పాత్ర పోషిస్తుంది” అని ఆయన అన్నారు. కనీస వేతనాలు తగ్గుతాయన్న ఆందోళనలను డాక్టర్ నరేంద్ర కుమార్ తోసిపుచ్చారు. కొత్త చట్టం కింద కనీస వేతనాలకు పూర్తి స్థాయి రక్షణ ఉంటుందని స్పష్టం చేశారు. గ్రామీణ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం, గ్రామ స్థాయిలో ప్రాథమిక సదుపాయాలను అందించడం వీబీ- జీ రామ్ జీ చట్టం లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. తద్వారా గ్రామీణ ప్రాంతాల్లో జీవన నాణ్యత గణనీయంగా మెరుగుపడుతుందన్నారు. సంస్థాగత సంస్కరణలను ప్రస్తావిస్తూ, మూడు అంచెల్లోనూ ఉన్న పంచాయతీ రాజ్ సంస్థల అధికారిక భాగస్వామ్యం ద్వారా ఈ చట్టం వికేంద్రీకృత ప్రణాళిక, పర్యవేక్షణలను బలోపేతం చేస్తుందని డాక్టర్ జి. నరేంద్ర కుమార్ అన్నారు. పనుల్లో నాణ్యత, జవాబుదారీతనం లక్ష్యంగా.. ఈ చట్టం జిల్లా స్థాయిలో పర్యవేక్షణను మరింత మెరుగుపరుస్తుందని తెలిపారు. నిబంధనల ఆధారంగా రాష్ట్రాలకు కేటాయింపు పద్ధతిని కూడా ఈ విధానం ప్రవేశపెడుతోందనీ, దీంతో నిధుల కేటాయింపుల్లో స్పష్టత పెరగడమే కాకుండా, కేంద్రం - రాష్ట్రాల మధ్య ‘సహకార సమాఖ్య’ స్ఫూర్తి మరింత బలపడుతుందనీ అన్నారు.

కార్మిక సమస్యలపై డాక్టర్ గోపాల్ లాల్ మాట్లాడుతూ.. ప్రపంచంలో అత్యధిక జనాభా ఉన్నప్పటికీ, భారత్ నేడు వ్యవసాయ రంగంలో శ్రామికుల కొరతను ఎదుర్కొంటోందని తెలిపారు. వ్యవసాయం, అనుబంధ గ్రామీణ కార్యకలాపాల్లో కార్మికులను తిరిగి భాగస్వాములను చేయడం ద్వారా.. కొత్త చట్టం ఈ సమస్యను పరిష్కరిస్తుందన్నారు. కచ్చితమైన సమాచారాన్ని ప్రజలకు అందించడంలో జర్నలిస్టులదే కీలక పాత్ర అని పీఐబీ డిప్యూటీ డైరెక్టర్ మానస్ కృష్ణకాంత్ స్పష్టం చేశారు. వీబీ- జీ రామ్ జీ చట్టంపై తప్పుడు సమాచారం ప్రజల్లోకి వెళ్లకుండా చూసేందుకు ప్రత్యేకంగా ఈ వర్క్‌షాప్ నిర్వహించినట్టు ఆయన తెలిపారు. ఈ చట్టంపై విస్తృతంగా అవగాహన కల్పించాలని మీడియా ప్రతినిధులను కోరారు. కొత్త చట్టం వీబీ- జీ రామ్ జీని ప్రవేశపెట్టడమంటే పాత చట్టాన్ని నీరుగార్చడం కాదని ఎన్ఐఆర్‌డీపీఆర్ ప్రొఫెసర్ డాక్టర్ జ్యోతిస్ సత్యపాలన్ వ్యాఖ్యానించారు. ఎంజీఎన్ఆర్జీఏ చట్టానికి సవరణలు చేయాల్సిన ఆవశ్యకతను ప్రొఫెసర్ ప్రముఖంగా ప్రస్తావించారు. మెరుగైన ఫలితాలు లక్ష్యంగా చేసుకున్న దిద్దుబాటు చర్యగా దీనిని అభివర్ణించారు. వివిధ పత్రికలు, చానళ్లకు చెందిన జర్నలిస్టులు ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు. ఎన్ఏఏఆర్ఎం సీనియర్ అధికారులు, పీఐబీ మీడియా, కమ్యూనికేషన్ అధికారి వి. గాయత్రి తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# అంగారక సంకష్ట చతుర్థి పూజలందుకున్న మహాగణపతి

- అధిక సంఖ్యలో దర్శించుకున్న భక్తులు
- దేవాలయాన్ని పుష్పాలు తోరణాలతో అందంగా అలంకరించిన భక్తులు



**మంథని జనవరి6( వెలుతురు):** : అంగారక సంకష్ట చతుర్థి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ మహాగణపతి దేవాలయం మంగళవారం భక్తులతో కిటకిటలాడింది.మంథని పట్టణంలోని తమ్మిచెరువు కట్ట వీధిలో గల శ్రీ మహాగణపతి దేవాలయం ఎంతో విశిష్టతతో కూడుకున్నది.ప్రతి పౌర్ణమి తర్వాత వచ్చే కృష్ణ పక్షంలోని నాలుగో రోజును సంకటహర చతుర్థి అంటారు. చతుర్థి తిథి మంగళవారంతో కలిసి వస్తే దానిని అంగారక చతుర్థిగా పిలుస్తారు.మంగళవారం వచ్చిన చవితి (చతుర్థి) తిథి వెయ్యి సూర్యగ్రహణాల పుణ్యకాలానికి సమానం. కృష్ణ అంగారక చవితి నాడు గణపతి ప్రీత్యర్థం ఉపవసించిన భక్తునికి వచ్చే పుణ్యం అనంతం వెయ్యి పడగల ఆదిశేషునకు సైతం ఆ వైభవాన్ని వివరించుట వీలుకాదు.సంస్కృతంలో 'అంగారక' అంటే "మంటలా ఎర్రగా ఉన్నది" అని అర్థం, ఇది మంగళవారం (కుజుడి రోజు) సూచిస్తుంది.పుష్య మాసం కృష్ణపక్షంలో అంగారక చతుర్థి రావడం చాలా అరుదు. అది గణేశోపాసకులకు అత్యంత విశేషం. మిగితా మాసాల్లో వచ్చిన కృష్ణ అంగారక చతుర్థులకంటే ఇవి చాలా ఫలప్రదం.ఈ రోజున వినాయకుడిని పూజించడం వలన కోరికలు నెరవేరుతాయని, జీవితంలోని సమస్యలు తొలగిపోతాయని భక్తులు నమ్ముతారు. ఈ రోజున చేసే పూజ వల్ల గణపతితో పాటు కుజుడు (మంగళ గ్రహం) అనుగ్రహం కూడా లభిస్తుందని, ఇది జాతకంలోని కుజ దోషాలను కూడా నివారిస్తుందని పండితులు చెబుతారు. గణపతి ముందు 16 దీపాలను వెలిగించి షోడశ గణపతులను ఆవహన చేసే ప్రక్రియ కూడా ఈరోజు చేస్తారు.కృష్ణ అంగారక చవితి నాడు గణపతిని పూజిస్తే అతి శీఘ్రంగా ఫలాలు పొందవచ్చు. అందునా ఈ రోజు ఉపవాసం చేస్తే ఏడాదిలో వచ్చి ప్రతి సంకటహర చవితికి ఉపవాసం చేసిన ఫలితం వస్తుందని కొన్ని గ్రంథాల్లో చెప్పగా, 21 సంకటహర చవితులు ఉపవసించిన ఫలం లభిస్తుందని కొన్ని పురాణ గ్రంథాల్లో కనిపిస్తుంది. అంగారక చవితి నాడు గణపతిని ఆరాధిస్తే కుజుడు కూడా ప్రసన్నుడవుతాడు. కుజుడు గణపతి కోసం చేసిన వెయ్యి సంవత్సరాల తపః ఫలితం ఈరోజు గణపతిని ఆరాధించిన వారికి లభించి, వారు అభివృద్ధి చెందుతారని గణపతి చెప్పాడట. ఈ రోజున భక్తులు గణేశుడిని పూజించి, ఉపవాసం ఉంటారు. కొత్తగా సంకష్టహర చతుర్థి ఉపవాసాలు ఉండాలనికునేవారు ఈరోజు నుండి దీక్షను ప్రారంభిస్తారు. రాత్రి చంద్రుడిని చూసిన తర్వాత ఉపవాసం విరమిస్తారు. ఇది అడ్డంకులను తొలగించి మరియు జ్ఞానం, శ్రేయస్సు,అదృష్టానికి దేవుడైన గణేశుడికి అంకితం చేయబడిన పవిత్రమైన రోజు. మంగళవారం సంకష్ట చవితి కలిసిరావడం చాలా విశేషం. ఇంతటి విశిష్టమైన అంగారక చతుర్థి నాడు సంకటహర చతుర్థి వ్రతం ఆచరించడం వల్ల జాతకంలో కుజ దోషసమస్యలు తొలగిపోతాయి. అంతేకాకుండా చేసే పనులలో సంకటాలు తొలగి విజయాలు చేకూరుతాయని శాస్త్రవచనం. అంగారక చతుర్థి సందర్భంగా నూతనంగా ఉపవాసాలు పట్టేవారు ఈరోజు సంకల్పం చేసుకుంటారు. ఈరోజు సంకష్టి ఉపవాసాలు ఉండేవారు మహా గణపతికి ప్రత్యేక పూజలు అభిషేకాలు చేస్తూ ఉంటారు.

అలాగే ప్రతినిత్యం ఎందరో భక్తులు ఆలయంలో గణపతిని దర్శించుకొని వెళుతుంటారు. ప్రతి మంగళవారం భక్తులు విగ్నేశ్వరుని పూజిస్తుంటారు. ముఖ్యంగా సంకటహర చతుర్థి రోజున మంథని పట్టణ ప్రజలే కాకుండాచుట్టుపక్కల గ్రామాల నుండి సైతం అధిక సంఖ్యలో భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. సంకటహర చతుర్థి దీక్ష పట్టిన భక్తులు రాత్రి చంద్రోదయం అనంతరం మాత్రమే ఉపవాస దీక్షను విరమిస్తారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పల్లి రాము ఆలయానికి వచ్చిన భక్తులకు సంకల్పాలు, అర్చనలు, అభిషేకాలు చేయించారు. ఆలయం లోని స్వామి వారిని అలంకరిస్తూ భక్తుల సౌకర్యార్థం అర్చకులు పల్లి సంజీవ్, పల్లి రాము సోదరులు అన్ని ఏర్పాట్లు చేశారు. అంగారక చతుర్థి సందర్భంగా గణపతి దేవాలయాన్ని మంథని పట్టణానికి చెందిన బజారు వివేక్ మాధురి దంపతులు వారి సొంత ఖర్చులతో పుష్పాలు, తోరణాలు దేవతామూర్తుల ప్రతిమలతో అందంగా అలంకరించారు.

# నేటి నుంచి.. నల్లగొండ జిల్లావ్యాప్తంగా.. 'నో హెల్మెట్ నో పెట్రోల్' నిబంధన అమలు.

**-జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్,**






**నల్లగొండ జనవరి6( వెలుతురు):** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా తీసుకున్న నిర్ణయం మేరకు, నేటి నుంచి (బుధవారం) నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 'నో హెల్మెట్ నో పెట్రోల్ ' నిబంధనను అమలు చేయనున్నట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నిర్ణయం ప్రకారం, జిల్లా పరిధిలోని అన్ని పెట్రోల్ బంకుల్లో హెల్మెట్ ధరించకుండా వచ్చిన ద్విచక్ర వాహనదారులకు పెట్రోల్ సరఫరా చేయరాదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా ఉన్న పెట్రోల్ బంక్ నిర్వాహకులు, సిబ్బందికి ఈ నిబంధన అమలుపై స్పష్టమైన సూచనలు ఇవ్వడం జరిగింది. అలాగే, ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ప్రాధాన్యతపై అవగాహన కల్పిస్తూ కౌన్సిలింగ్ కార్యక్రమాలు నిర్వహించామని ఆయన పేర్కొన్నారు.రోడ్డు ప్రమాదాలలో ద్విచక్ర వాహనదారులే అధికంగా ప్రాణాలు కోల్పోతున్నారని, ముఖ్యంగా హెల్మెట్ ధరించకపోవడం వల్ల తల గాయాలు తీవ్రంగా మారి ప్రాణనష్టం సంభవిస్తున్న ఘటనలు ఎక్కువగా ఉన్నాయని,ఈ నేపథ్యంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, ప్రజల ప్రాణాలను కాపాడడం ప్రధాన లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

# చిత్తడి నేలల సమగ్ర డాటాను సమర్పించాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**జయశంకర్ భూపాలపల్లి జనవరి6( వెలుతురు):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఉన్న చిత్తడి నేలల వివరాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమగ్ర డేటాను సమర్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి తో కలిసి జిల్లా వెట్ ల్యాండ్ (చిత్తడి నేలలు) కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిత్తడి నేలల ప్రాముఖ్యత, పర్యావరణ పరిరక్షణలో వాటి పాత్ర, చిత్తడి నేలల నోటిఫికేషన్ అవసరాన్ని వివరించారు. జిల్లాలో చిట్యాల మండలం లోని గోపాల పూర్ చెరువును పైలెట్ ప్రాజెక్టు గా తీసుకొనున్నట్లు తెలిపారు. ఈ చెరువు ద్వారా 4 గ్రామాలకు చెందిన 15 వందల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నట్లు తెలిపారు. కమిటీ సభ్యులు క్షేత్ర స్థాయిలో పర్యటించి చిత్తడి నేలల స్థితిగతులు, విస్తీర్ణం, వినియోగం తదితర వివరాలను సేకరించి నివేదికగా సమర్పించాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, భూపాలపల్లి డివిజన్ ఇరిగేషన్ ఈ ఈ బసవ ప్రసాద్, ఆర్డీఓ హరికృష్ణ, మత్స్య శాఖ అధికారి విజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 10 వ తారీఖు వరకు అభ్యంతరాలు స్వీకరణ

**- మున్సిపల్ ఎన్నికలపై పొలిటికల్ పార్టీలతో సమీక్షలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**




**జగిత్యాల,జనవరి6( వెలుతురు):**
జిల్లాలోని 5 మున్సిపాలిటీల పరిధీలలో ప్రకటించిన ఓటర్ల జాబితాపై రాజకీయ పార్టీ మున్సిపల్ ఎన్నికల రాజకీయ పార్టీల ప్రతినిధులతో మంగళవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మూసాయిదా ఓటర్ల జాబితాలో వచ్చిన అభ్యంతరాలను, మరియు పొలిటికల్ పార్టీ నాయకులు లేవనెత్తిన అంశాలను క్షేత్ర స్థాయిలో పరిష్కరించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.ఏవైనా అభ్యంతరాలు ఉంటే జనవరి 10 వ తేది లోపు వ్రాత పూర్వకంగా తెలపాలని కోరారు.ప్రధానంగా ఒకే కుటుంబానికి చెందిన వారి పేర్లు వేరువేరు వార్డుల్లో ఉండటం, విలీన గ్రామాల్లోని వారందరినీ ఒకే వార్డులో ఉంచకపోవడం, పట్టణంలో ఒకే ప్రాంతానికి చెందిన వారిని రెండు, అంతకంటే ఎక్కువ వార్డుల్లోకి మార్చడంపై అభ్యంతరాలు వ్యక్తమయ్యాయని తెలిపారు.వీటిపై మున్సిపల్ కమిషనర్ లు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.మున్సిపల్ ఎన్నికలు స్వేచ్ఛగా మరియు పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని పొలిటికల్ పార్టీలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్, మున్సిపల్ కమిషనర్ లు, పొలిటికల్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రాచకిండాంలో మంత్రి నాదేండ్ల పర్యటన



**విజయనగరం జనవరి6( వెలుతురు):** రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదేండ్ల మనోహర్ జిల్లాలో పర్యటించారు. బొండపల్లి మండలం రాచకిండాంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రైలుతులతో మమేకమై వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ?? పర్యటనలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ వైస్ చైర్మన్ మరియు ఎండీ ఎస్.ఢిల్లీరావు, జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి, నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, జాయింట్ కలెక్టర్ ఎస్ సేదు మాధవన్, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గోన్నారు..

# రాయలసీమ జిల్లాలకు మహర్ధశ





**తిరుపతి, జనవరి6( వెలుతురు):**
దేశంలో రెండు కీలక జాతీయ రహదారుల అభివృద్ధికి కేంద్రం ఆమోదం తెలిపింది. మహారాష్ట్రలో నాసిక్-సోలాపూర్-అక్కల్‌కోట్ వరకు రూ.19,142 కోట్లతో 6 వరుసల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ కారిడార్ నిర్మాణం, ఒడిశాలో ఔఊ-326 విస్తరణ ఈ ప్రాజెక్టులలో ఉన్నాయి. ఈ కారిడార్లు ఏపీతో అనుసంధానం కానున్నాయి. ఈ కారిడార్ వల్ల రాయలసీమ జిల్లాల నుంచి మహారాష్ట్ర నగరాలకు రవాణా సమయం గణనీయంగా తగ్గుతుంది. పారిశ్రామిక అభివృద్ధి, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని అంటున్నారు..దేశంలో 2 కీలకమైన జాతీయ రహదారుల అభివృద్ధికి కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఆమోదం తెలిపింది. రూ.20,668 కోట్ల వ్యయంతో కేంద్ర ప్రభుత్వం ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ కారిడార్ ప్రాజెక్టును చేపడుతుంది. కేంద్రం ఆమోదించిన ఈ రెండు ప్రాజెక్టుల్లో ఒకటి మహారాష్ట్రలోని నాసిక్-సోలాపూర్-అక్కల్‌కోట్ వరకు రూ.19,142 కోట్లతో 6 వరుసల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ కారిడార్ నిర్మాణం. మరొకటి ఒడిశాలోని ఔఊ-326 (మోహన-కోరాపుట్)ను రూ.1,526 కోట్లతో విస్తరణ. ఈ మెగా ప్రాజెక్టుల ద్వారా ఆంధ్రప్రదేశ్ కూడా అనుసంధానం కానుందిఈ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ కారిడార్‌ను సోలాపూర్ వద్ద ప్రస్తుతం నిర్మిస్తున్న సోలాపూర్-చెన్నై 4 వరుసల నేషనల్ హైవేతో అనుసంధానిస్తారు. ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ కారిడార్ వల్ల రాయలసీమ జిల్లాల నుంచి మహారాష్ట్రలోని ముఖ్య పట్టణాలైన ముంబై, పుణే, నాసిక్ నగరాలకు రవాణా సమయం గణనీయంగా తగ్గుతుంది. అలాగే, ఏపీలోని పారిశ్రామిక హబ్‌లైన ఓర్వకల్లు, కొప్పర్తికి సరుకు రవాణా మెరుగుపడుతుంది. సోలాపూర్-చెన్నై రోడ్డు కర్ణాటకలోని కోస్గి, రాయచూరు, తెలంగాణలోని మహబూబ్‌నగర్ జిల్లాతో పాటుగా ఏపీలోని కర్నూలు, నంద్యాల, కడప, రేణిగుంట మీదుగా తమిళనాడులోని చెన్నై పోర్టుకు చేరుకుంటుంది.ఈ రెండు కారిడార్‌లు అనుసంధానమైతే కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక నోడ్‌లలో స్థాపించే వివిధ పరిశ్రమలు ఉత్పత్తి చేసే సరుకు రవాణాకు ఎంతగానో ఉపయోగపడుతుంది. పశ్చిమాది రాష్ట్రాల నుంచి తిరుమలకు వచ్చే భక్తులకు కూడా ఇది ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది. సోలాపూర్-చెన్నై హైవేలో భాగంగా కర్నూలు జిల్లాలోని తుంగభద్ర, హంద్రీ నదులపై భారీ బ్రిడ్జిల నిర్మాణ పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయి. ఈ కారిడార్ల ద్వారా పశ్చిమ, దక్షిణాది రాష్ట్రాల అనుసంధానం కానున్నాయి. దీని వల్ల కొప్పర్తి, ఓర్వకల్లు నోడ్‌లలో పరిశ్రమల స్థాపనకు పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చే అవకాశం ఉంది.ఈ కారిడార్ల ద్వారా రాయలసీమలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయి. ప్రస్తుతం కర్నూలు, నంద్యాల, కడప, తిరుపతి, అనంతపురం జిల్లాల ప్రజలు సోలాపూర్ వెళ్లాలంటే, హైదరాబాద్ మీదుగా వెళ్లాల్సి వస్తోంది. సోలాపూర్-చెన్నై హైవే నిర్మాణం పూర్తయితే కర్నూలు, మహబూబ్‌నగర్, రాయచూరు మీదుగా సోలాపూర్ చేరుకోవచ్చు. దీని వల్ల కర్నూలు నుంచి సోలాపూర్‌కు దాదాపు 100 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది.మరోవైపు, ఒడిశాలోని ఔఊ-326 రోడ్డును 206 కి.మీ. మేర విస్తరించడానికి కేంద్రం రూ.1,526 కోట్లు కేటాయించింది. దీని వల్ల మోహన-కోరాపుట్ నుంచి రాయ్‌పూర్-విశాఖపట్నం కారిడార్‌కు అనుసంధానం ఏర్పడుతుంది. దీనివల్ల ఛత్తీస్‌గఢ్, ఒడిశా నుంచి విశాఖపట్నం పోర్టుకు సరుకు రవాణా వేగంగా జరుగుతుంది. ఈ ప్రాజెక్టులు మహారాష్ట్రతో పాటు తెలుగు రాష్ట్రాలకు జీవనాడిలాంటివని, ఉపాధి అవకాశాలు ఎంతగానో మెరుగుపడతాయని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు.దేశంలో 2 కీలకమైన జాతీయ రహదారుల అభివృద్ధికి కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. రూ.20,668 కోట్ల వ్యయంతో కేంద్ర ప్రభుత్వం ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ కారిడార్ ప్రాజెక్టును చేపడుతుంది. కేంద్రం ఆమోదించిన ఈ రెండు ప్రాజెక్టుల్లో మహారాష్ట్రలోని నాసిక్-సోలాపూర్-అక్కల్‌కోట్ వరకు రూ.19,142 కోట్లతో 6 వరుసల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ కారిడార్ నిర్మాణం ఒకటి కాగా.. ఒడిశాలోని ఔఊ-326 (మోహన-కోరాపుట్)ను రూ.1,526 కోట్లతో విస్తరణ ఈ ప్రాజెక్టులలో ఉన్నాయి. ఈ మెగా ప్రాజెక్టుతో ఆంధ్రప్రదేశ్ కూడా అనుసంధానం కానుంది.ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ కారిడార్‌ను.. సోలాపూర్ వద్ద ప్రస్తుతం నిర్మిస్తున్న సోలాపూర్-చెన్నై 4 వరుసల నేషనల్ హైవేతో అనుసంధానిస్తారు. ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ కారిడార్ వల్ల రాయలసీమ జిల్లాల నుంచి మహారాష్ట్రాలోని ముఖ్య పట్టణాలైన ముంబై, పుణే, నాసిక్ నగరాలకు రవాణా సమయం గణనీయంగా తగ్గుతుంది. అలాగే, ఏపీలోని పారిశ్రామిక హబ్‌లైన ఓర్వకల్లు, కొప్పర్తికి సరుకు రవాణా మెరుగుపడుతుంది. సోలాపూర్-చెన్నై రోడ్డు కర్ణాటకలోని కోస్గి, రాయచూరు, తెలంగాణలోని మహబూబ్‌నగర్ జిల్లాతో పాటుగా ఏపీలోని కర్నూలు, నంద్యాల, కడప, రేణిగుంట మీదుగా తమిళనాడులోని చెన్నై పోర్టుకు చేరుకుంటుంది.ఈ రెండు కారిడార్‌లు అనుసంధానమైతే కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక నోడ్‌లలో స్థాపించే వివిధ పరిశ్రమలు ఉత్పత్తి చేసే సరుకు రవాణాకు ఎంతగానో ఉపయోగపడుతుంది. పశ్చిమాది రాష్ట్రాల నుంచి తిరుమలకు వచ్చే భక్తులకు కూడా ఇది ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది. సోలాపూర్-చెన్నై హైవేలో భాగంగా కర్నూలు జిల్లాలోని తుంగభద్ర, హంద్రీ నదులపై భారీ బ్రిడ్జిల నిర్మాణ పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయి.

ఈ కారిడార్ల ద్వారా.. పశ్చిమ, దక్షిణాది రాష్ట్రాల అనుసంధానం కానున్నాయి. దీని వల్ల కొప్పర్తి, ఓర్వకల్లు నోడ్‌లలో పరిశ్రమల స్థాపనకు పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చే అవకాశం ఉంది.ఈ కారిడార్ల ద్వారా రాయలసీమలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయి. ప్రస్తుతం కర్నూలు, నంద్యాల, కడప, తిరుపతి, అనంతపురం జిల్లా ప్రజలు.. సోలాపూర్ వెళ్లాలంటే.. హైదరాబాద్ మీదుగా వెళ్లాల్సి వస్తోంది. సోలాపూర్-చెన్నై హైవే నిర్మాణం పూర్తయితే కర్నూలు, మహబూబ్‌నగర్, రాయచూరు మీదుగా సోలాపూర్ చేరుకోవచ్చు. దీని వల్ల కర్నూలు నుంచి సోలాపూర్‌కు దాదాపు 100 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది.మరోవైపు, ఒడిశాలోని ఔఊ-326 రోడ్డును 206 కి.మీ. మేర విస్తరించడానికి కేంద్రం రూ.1,526 కోట్లు కేటాయించింది. దీని వల్ల మోహన-కోరాపుట్ నుంచి రాయ్‌పూర్-విశాఖపట్నం కారిడార్‌కు అనుసంధానం ఏర్పడుతుంది. దీనివల్ల ఛత్తీస్‌గఢ్, ఒడిశా నుంచి విశాఖపట్నం పోర్టుకు సరుకు రవాణా వేగంగా జరుగుతుంది. ఈ ప్రాజెక్టులు మహారాష్ట్రతో పాటు తెలుగు రాష్ట్రాలకు జీవనాడిలాంటిదని, ఉపాధి అవకాశాలు ఎంతగానో మెరుగుపడతాయని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు.

# మల్లన్న పేట జాతర ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఘన సన్మానం

**జగిత్యాల, జనవరి6( వెలుతురు):**
జిల్లాలోని గొల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లనపేట గ్రామంలో గల ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మల్లికార్జున స్వామి (మల్లన్న పేట జాతర) సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీస్ శాఖ పరంగా కావాల్సిన భద్రతాపరమైన ఏర్పాట్లను చేసి ప్రశాంతంగా జాతర జరుగుటకు సహకరించినందుకు మల్లన్న పేట జాతర ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ని జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయంలోఆలయ కమిటీ సభ్యులు మర్యాద పూర్వకముగా కలిసి శాలువతో సత్కరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ, నవంబర్ 26 తేదీ నుండి డిసెంబర్ 17 వ తేదీ వరకు నిర్వహించిన మల్లన్నపేట జాతరకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి దర్శనం చేసుకున్నారని, ఇటువంటి భారీ భక్తజనం పాల్గొనే కార్యక్రమాన్ని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా,శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవడంలో ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు పోలీస్ శాఖకు పూర్తిస్థాయిలో సహకరించారని తెలిపారు. ఇందుకు గాను ప్రజలకు పోలీస్ శాఖ తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.జాతర సందర్భంగా ఏ విధమైన నేరాలు, అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా భద్రతా ఏర్పాట్లు పటిష్టంగా అమలు చేయడంలో డీఎస్పీ రఘు చందర్,



ధర్మపురి సీఐ రామ్ నరసింహారెడ్డి, ఎస్.ఐ కృష్ణ సాగర్ ఆధ్వర్యంలో జిల్లాలోని ఇతర పోలీస్ అధికారులు, ఎస్ఐలు, క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించిన పోలీస్ సిబ్బంది సమిష్టి కృషి వల్లనే జాతరను విజయవంతంగా నిర్వహించగలిగామని ఎస్పీ పేర్కొన్నారు. ఇదే విధంగా భవిష్యత్తులో కూడా పండుగలు, జాతరలు, ఇతర ప్రజా కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్ శాఖ తరపున అవసరమైన అన్ని రకాల భద్రతాపరమైన ఏర్పాట్లు చేయడానికి ఎల్లప్పుడూ ముందుంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ధర్మపురి సి.ఐ రామ్ నర్సింహారెడ్డి, ఎస్.ఐ కృష్ణ సాగర్ రెడ్డి,ఆలయ ఈవో ట్రస్ట్ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# యాప్ ఆధారిత డిపాజిట్లతో 850 కోట్ల మోసం

**- ఫాల్కన్ ఎండీ అమర్‌దీప్ అరెస్ట్**




**హైదరాబాద్, జనవరి6( వెలుతురు):**
ఫాల్కన్ ఎండీ అమర్‌దీప్‌ను తెలంగాణ సీఐడీ పోలీసులు అరెస్ట్ చేశారు. ముంబయిలో ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటికే అమర్‌దీప్‌పై లుకౌట్ నోటీసులు జారీ అయ్యాయి. ఈ నేపథ్యంలో ఇరాన్ నుంచి ఆయన ముంబయికి చేరుకోవడంతో ఇమిగ్రేషన్ అధికారులు అదుపులోకి తీసుకొని తెలంగాణ పోలీసులకు సమాచారం ఇచ్చారు. డిజిటల్ డిపాజిట్ల పేరిట అమర్‌దీప్ రూ.850 కోట్లు వసూలు చేసినట్లు అధికారులు గుర్తించారు. యాప్ ఆధారిత డిపాజిట్లతో ఫాల్కన్ సంస్థ భారీ కుంభకోణానికి తెరతీసింది. షేర్ మార్కెట్ పెట్టుబడుల పేరుతో ప్రజలను అమర్ మభ్యపెట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. స్కామ్ వెలుగులోకి రాగానే అమర్‌దీప్ దంపతులు దుబాయ్‌కి పారిపోయారు. ఈ కేసులో ఇప్పటికే సీఈవో, అమర్‌దీప్ సోదరుడిని అధికారులు అరెస్ట్ చేశారు. ఫాల్కన్ ఇన్‌వాయిస్ డిస్కౌంటింగ్ పేరిట భారీ పెట్టుబడి మోసానికి పాల్పడినట్లు సీఐడీ పోలీసులు తెలిపారు. నకిలీ వెబ్‌సైట్, మొబైల్ యాప్ ద్వారా మోసాలు చేశారని.. ప్రముఖ ఎంఎన్‌సీల పేర్లతో ఫేక్ ఇన్‌వాయిస్ ఒప్పందాలు చేసుకున్నట్లు గుర్తించామన్నారు. దాదాపు 7,056 మంది డిపాజిటర్లు.. అందులో 4,065 మంది బాధితులు ఉన్నారని తెలిపారు. తక్కువ కాలంలో ఎక్కువ పెట్టుబడి వచ్చేలా బాధితులను ఆకర్షించారన్నారు. ఇప్పటి వరకు 11 మంది నిందితులను అరెస్ట్ చేశామని.. వీరిలో డైరెక్టర్లు, ఎగ్జిక్యూటివ్‌లు, చార్టర్డ్ అకౌంటెంట్‌లు ఉన్నారని తెలిపారు. 12 ప్లాట్లు, 4 లగ్జరీ కార్లు, నగదు, బంగారం, షేర్లను సీజ్ చేసినట్లు వివరించారు.

# 2047 నాటికల్లా 3 ట్రిలియన్ డాలర్ల లక్ష్యం

**- అందుకు అనుగుణంగానే పెట్టుబడులకు ప్రోత్సాహం**

**- మండలిలో మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి**



**హైదరాబాద్, జనవరి6( వెలుతురు):**
తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 2047 నాటికల్లా 3 ట్రిలియన్ డాలర్లకు తీసుకెళ్లాలనే దృఢమైన సంకల్పంతో ముందుకు సాగుతున్నామని ఐటీ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. అందుకు అనుగుణంగానే పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. శాసనమండలిలో ఆయన మాట్లాడారు. పెట్టుబడిదారులకు సులువుగా ఉండే విధంగా ఈజ్ ఆఫ్ డూయింగ్ విధానాన్ని తీసుకొచ్చా మన్నారు. తెలంగాణ రైజింగ్ సదస్సులో రూ.5 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. ఈనెల 19న మరోసారి వరల్డ్ ఎకనమిక్ సమిట్‌కు వెళుతున్నామని, భారీగా పెట్టుబడులు తీసుకొస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. హ్యూసెంట్రియో, సిస్టా ఐటీ సంస్థల ద్వారా వెయ్యి చొప్పున ఉద్యోగాలు వస్తాయని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. జాబ్ క్యాలెండర్ విషయంలో సామాజిక అంశం పరిశీలిస్తున్నామని అన్నారు. ఉబెర్ సంస్థతో ఒప్పందం చేసుకున్నామని.. త్వరలో ఏర్పాటు చేస్తుందని, కాగ్నిజెంట్ సంస్థ ద్వారా 5 వేల మందికి ఉద్యోగాలు వస్తాయని తెలియజేశారు. పోచారం ఇన్ఫోసిస్ సంస్థ విస్తరణ ద్వారా 17 వేల మంది ఉపాధి, విప్రో సంస్థ విస్తరణ ద్వారా మరో 5 వేల మందికి ఉపాధి ఉంటుందని అన్నారు. 70 గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు తెచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని కొనియాడారు. ఇప్పటికే 70 జిసిసిలు రాష్ట్రానికి వచ్చాయని.. సైబర్ సెక్యూరిటీ, క్వాంటమ్ కంప్యూటింగ్ లో ముందుకెళ్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే జినోమ్ వ్యాలీ నాలుగో దశ కూడా పూర్తయిందని, ఐటీ కంటే ఎక్కువగా ఫార్మా ఎగుమతులు జరుగుతున్నాయని అన్నారు. ఏరోస్పేస్, రక్షణ ఉత్పత్తుల ఎగుమతులు ఎక్కువగా జరుగుతున్నాయని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.

# తప్పులు లేకుండా ఓటర్ లిస్టు

**- బీఎల్వోలతో జీహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్**

**రంగారెడ్డి జనవరి6( వెలుతురు):**
రాజేంద్రనగర్ సర్కిల్ బండ్లగూడ జాగిర్ మునిసిపల్ కార్యాలయం లో బూత్ లెవల్ అధికారులతో (ఃబూలు) ఓటర్ జాబితా తయారీపై రాజేంద్రనగర్ డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో బూత్ లెవెల్ అధికారులతో కలిసి ఓటర్ జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా జాగ్రత్త పని చేయాలని డిప్యూటీ కమిషనర్ అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు, 2002 జాబితాతో 2025 ఎన్నికల జాబితా మ్యాపింగ్ వర్గాలుగా విభజించడం జరిగిందని ఆయన అన్నారు. చనిపోయిన ఓటర్లు, ఇతర ప్రదేశాలకు వెళ్లిన ఓటర్ సభ్యులను తొలగించడం జరుగుతుందని, తప్పు నమోదు ఉన్న వారి వివరాలను సరి చేయడం జరుగుతుందని, అలాగే క్రొత్త ఓటర్లను నమోదు చేయడం లాంటి సూచనలు సలహాలు ఇచ్చారు. ఇంటి ఇంటికి సర్వేను పక్కాగా నిర్వహించి, అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు నిర్వహించాలని, ఓటర్ జాబితాలో తప్పులు లేకుండా ఉండాలని సూచించారు.

## సరూర్ నగర్ పోలీసు స్టేషన్ ను పరిశీలించిన సీపీ మహంతి

**హైదరాబాద్ జనవరి6( వెలుతురు):**
సరూర్నగర్ పోలీస్ స్టేషన్ను మల్కాజ్గిరి పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం పోలీస్ స్టేషన్లలో ఆకస్మిక తనిఖీలకు సీపీ శ్రీకారం చుట్టారు. సరూర్నగర్ పీఎస్ పనితీరు, రికార్డులు, ప్రజా సమస్యల పరిష్కారంపై ఇన్స్పెక్టర్ సైదిరెడ్డిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ పరిధిలో నమోదైన కేసులు, పెండింగ్ ఫిర్యాదులు, బీట్ పోలీసింగ్, సిబ్బంది విధులు నిర్వహిస్తున్న తీరు గురించి సీపీ సమగ్రంగా సమీక్షించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఎల్బీనగర్ డీసీపీ అనురాధ, ఏసీపీతో పాటు పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్ద హరివాణం గ్రామస్తుల హెచ్చరిక....

**- ఏ రాజకీయ నాయకుడు మా గ్రామానికి రావొద్దు...!**

**- తమ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని పెద్ద హరివాణం గ్రామస్తుల నిరసన**

**- గత కొద్ది రోజులుగా రిలే దీక్షలు నిర్వహిస్తున్న గ్రామస్తులు తాజాగా ఏ రాజకీయ నాయకుడు మా గ్రామానికి రావద్దు అంటూ బోర్డు ఏర్పాటు చేసిన వైనం**




**ఆదోని -2 జనవరి6( వెలుతురు):**
మండలంలోని పెద్ద హరివాణం గ్రామస్తులు ఒక కీలక నిర్ణయం తీసుకున్నారు. తమ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించేంత వరకు ఏ రాజకీయ నాయకుడినీ గ్రామంలో అడుగు పెట్టనివ్వకూడదని గ్రామస్తులంతా తీర్మానించారు. ఈ మేరకు ఆదివారం గ్రామ సరిహద్దులో బోర్డును ఏర్పాటు చేసి తమ నిరసనను తెలియజేశారు. రాష్ట్రంలోనే అతిపెద్ద మండలమైన ఆదోని మండలాన్ని నాలుగు మండలాలుగా విభజించాలని గత సంవత్సరం నుండి ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారు. శాసనసభలో ఈ అంశంపై ప్రస్తావించారు. ఈ క్రమంలో కొద్ది రోజులుగా పెద్ద హరివాణం గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ గ్రామస్థులు రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు. అయితే, ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఆదోని మండలాన్ని రెండు మండలాలుగా విభజిస్తూ ఆదోని, పెద్ద హరివాణం మండలాలుగా ప్రకటించింది. ఇందులో ఆదోని మండలంలో 24 గ్రామాలు, పెద్ద హరివాణం మండలంలో 22 గ్రామాలను కేటాయించింది. అయితే 16 గ్రామాల ప్రజలు .. పెద్ద హరివాణం మండల కేంద్రంలో విలీనాన్ని వ్యతిరేకిస్తూ దీక్షలు చేయడంతో ప్రభుత్వం వెనకడుగు వేసి పెద్ద హరివాణం మండలం కాకుండా ఆదోని - 1, ఆదోనీ -2 మండలంగా ప్రకటించింది. ఈ నిర్ణయంపై పెద్ద హరివాణం గ్రామ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ గత వారం రోజులుగా నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. ఆందోళనలో భాగంగా ఆదివారం గ్రామానికి చెందిన పలువురు మండల కేంద్రం ఏర్పాటు కోసం నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మండల సాధన కమిటీ అధ్యక్షుడు ఆదినారాయణ రెడ్డి, మధులు మాట్లాడుతూ.. తమ గ్రామాన్ని మండలంగా ప్రకటించి గెటిజ్ నోటిఫికేషన్ ఇచ్చి ఇప్పుడు ఆదోని - 1, ఆదోనీ -2 మండలాలుగా ప్రకటించడం దారుణమన్నారు. నాయకులు తమను, తమ గ్రామాన్ని మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేస్తూ ఏ పార్టీ రాజకీయ నాయకులు తమ గ్రామంలోకి రావడానికి వీల్లేదని స్పష్టం చేశారు. తిరిగి మండల కేంద్రంగా ప్రకటించే వరకు ఉద్యమం ఆగదని పేర్కొన్నారు

# పోలీసులకు ఐ బొమ్మ రవి చుక్కలు

**హైదరాబాద్, జనవరి6( వెలుతురు):**
తప్పు చేసి అడ్డంగా దొరికినా.. బొంకి బయటకు రావొచ్చనే ప్లాన్ వేశాడో, లేక ఆధారాలు లేకుండా వీళ్లేం చేస్తారని ఫిక్స్ అయ్యాడో.. మొత్తానికి ఐబొమ్మ రవి తాజాగా మాట్లాడుతున్న తీరు, బాడీ లాంగ్వేజ్ చూస్తున్నవాళ్లంతా షాక్ అవుతున్నారు. తప్పు చేసి పశ్చాత్తాపం కనిపిస్తుందని అంతా అనుకుంటే , తప్పే చేయకుండా మీ ఓవర్ యాక్షన్ ఏంటన్నట్లుగా మీడియా ప్రశ్నలకు రివర్స్‌లో సమాధానాలిస్తున్నాడు ఐబొమ్మ కేసులో పోలీసు విచారణ ఎదుర్కొంటున్న నిందితుడు రవి.విచారణలో భాగంగా పోలీసులు ఏ ప్రశ్నలు అడిగినా తడుముకోకుండా సమాధానం చెబుతున్న ఐబొమ్మ రవి, అడిగిన ప్రశ్నలు మళ్లీ అడిగితే మాత్రం కళ్లు ఉరిమి చూస్తున్నాడట. పైరసీ గుట్టు బయటపడ్డాక , సినీ ప్రముఖులను సైతం ఈ కేసులో ఇరికించడానికి విశ్వప్రయత్నాలు చేసినట్లుగా తెలుస్తోంది. సైబర్ క్రైమ్ డిసీపి ఆధ్వర్యంలో 12రోజులపాటు




నిందితుడు రవిని విచారించిన పోలీసులు , రవి ఇచ్చే సమాధానాలకు షాకవ్వాల్సి వస్తోందట. మాటలు మార్చి మార్చి మాట్లాడుతూ, చివరకు పరిచయం ఉన్న స్నేహితులు, బంధువులను సైతం మీరెవరు , ఇప్పుడే చూస్తున్నా అంటూ వింత సమాధానాలతో నట విశ్వరూపం చూపిస్తున్నాడట.ఐబొమ్మ వెబ్ సైట్ ద్వారా కోట్లాది రూపాయలు సంపాదించిన రవి, వెబ్ సైట్స్ పోటీ విపరీతంగా పెరగడంతో , వాటి నుండి తట్టుకునేందుకు పట్టుకోండి చూద్దామంటూ ఫేక్ పోస్టర్ ను క్రియేట్ చేసి, పోలీసులకు సవాలు విరిసినట్లుగా తెలుస్తోంది. సినీ రంగానికి చెందిన కొందరు ప్రముఖులు, బయటి వ్యక్తులతో కలిసి ఇదంతా చేస్తున్నారని నమ్మించే ప్రయత్నం చేసినట్లుగా విచారణలో వెలుగు చూసినట్లు సమాచారం. వీ ఆర్ ఇన్ఫో టెక్ పేరుతో ఐబొమ్మ, బప్పం టీవీలను వెబ్ సైట్ లను రిజిస్టర్ చేసినట్లు గుర్తించిన పోలీసులు ,ఇప్పటికే ఆయా కంపెనీలకు మెయిల్ పంపి అదనపు సమాచారం సేకరిస్తున్నారు. తాను పైరసీ సినిమాలు వెబ్ సైట్ లో పెట్టలేదని, కేవలం ఆయా డొమైన్లకు సర్వీసు మాత్రమే ఇచ్చానంటూ తాజాగా కొత్త రాగం అందుకున్నాడుఐబొమ్మ రవి విచారణలో వ్యవహరిస్తున్న తీరుతో పోలీసులు సైతం ఆశ్చర్యపోతున్నాడు. తనతో కలిసి రూమ్ లో ఉన్న స్నేహితులను సైతం గుర్తించడంలో వీర లెవల్ లో నటిస్తున్నాడు. రవి స్నేహితులైన అంజయ్య, ప్రహ్లాద్, కాళీ ప్రసాద్ కు మాయమాటలు చెప్పి ,వారి వద్ద ఆధార్ ,పాన్ కార్డులను తీసుకుని ,వాటిని మార్చి నకిలీ పత్రాలు సంపాదించడం, ఫోర్జరీ సంతకాలు చేయడం చేసేవాడు. ఇలా తన పేరు క్రైమ్ సీన్ లో లేకుండా చేసేందుకు అవసరమైన అన్ని అడ్డదారులు తొక్కాడు. ప్రాణ స్నేహితుడైన ప్రహ్లాద్ ను పోలీసులు చూపిస్తే , ఇదే మొదటి సారి చూస్తున్నా, అతనెవరో నాకు తెలియదంటూ బుకాయిస్తున్నాడు. అంతేకాదు ఏకంగా పోలీసులకు సైతం తాను నేరం చేశాననే రుజువుందా, నడిపింది ఐబొమ్మ అనే ఆధారాలు ఉంటే చూపండి అంటూ అడ్డదిడ్డంగా వాదిస్తున్నాడట.

# తెలంగాణలో తగ్గిన రిజిస్ట్రేషన్లు

**హైదరాబాద్, జనవరి6( వెలుతురు):**
తెలంగాణ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ రంగాన్ని ఆదుకోవడానికి మార్కెట్ విలువల పెంపును నిలిపివేసినా, ఆ రంగం ఇంకా గడ్డు పరిస్థితుల్లోనే ఉంది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో (డిసెంబర్ వరకు) గత ఏడాదితో పోలిస్తే రిజిస్ట్రేషన్ల సంఖ్య సుమారు 50,000 తగ్గింది. గత ఏడాది 13 లక్షల డాక్యుమెంట్లు నమోదు కాగా... ఈసారి 12.50 లక్షలకే పరిమితమయ్యాయి. అయితే... రిజిస్ట్రేషన్లు తగ్గినా ఆదాయం రూ. 11,100 కోట్లకు పెరగడం విశేషం. హోమ్ లోన్ల కోసం రైతులు ఆస్తి విలువను ఎక్కువగా చూపడమే దీనికి కారణం. అయినప్పటికీ, ప్రభుత్వం నిర్దేశించుకున్న రూ. 19,100 కోట్ల వార్షిక ఆదాయ లక్ష్యాన్ని చేరుకోవడం ప్రస్తుతం అధికారులకు పెద్ద సవాలుగా మారింది.తెలంగాణ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ రంగాన్ని తిరిగి బలోపేతం చేసేందుకు మార్కెట్ విలువల సవరణను తాత్కాలికంగా నిలిపివేయడం.. బిల్డర్లలో మనోధైర్యాన్ని నింపేలా సానుకూల నిర్ణయాలు తీసుకోవడం వంటి అనేక చర్యలు చేపట్టింది. అయినప్పటికీ.. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం ఇంకా సంక్షోభం నుండి పూర్తిగా బయటపడలేదని రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ డిపార్ట్ మెంట్ తాజా గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరంలో (డిసెంబర్ వరకు) ఆస్తుల రిజిస్ట్రేషన్ల సంఖ్య ఆందోళనకరంగా తగ్గింది. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది సుమారు 50,000 రిజిస్ట్రేషన్స్ తక్కువగా నమోదయ్యాయి. గత ఏడాది డిసెంబర్ నాటికి 13 లక్షల డాక్యుమెంట్లు నమోదు కాగా.. ఈసారి ఆ




సంఖ్య 12.50 లక్షలకు పడిపోయింది. ఇందులో నివాస, వాణిజ్య ప్రాంతాల రిజిస్ట్రేషన్లతో పాటు వివాహ నమోదులు, మ్యుటేషన్లు కూడా ఉన్నాయి.రిజిస్ట్రేషన్ల సంఖ్య తగ్గినప్పటికీ.. ప్రభుత్వానికి వచ్చే ఆదాయంలో స్వల్ప పెరుగుదల కనిపిస్తోంది. గత ఏడాది ఇదే సమయానికి రూ. 10,500 కోట్ల ఆదాయం రాగా.. ఈ ఏడాది రూ. 11,100 కోట్లు సమకూరాయి. అయితే.. ప్రభుత్వం నిర్దేశించుకున్న రూ. 19,100 కోట్ల భారీ ఆదాయ లక్ష్యాన్ని చేరుకోవడం ఇప్పుడు క్లిష్టంగా మారింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ మొత్తం రూ. 14,230 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. ప్రస్తుత లక్ష్యాన్ని చేరుకోవాలంటే మిగిలిన మూడు నెలల్లో సుమారు రూ. 7,800 కోట్లు వసూలు చేయాల్సి ఉంటుంది.. ఇది దాదాపు అసాధ్యమని అధికారులు భావిస్తున్నారు.ఈ ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్, మే, సెప్టెంబర్ , నవంబర్ నెలల్లో మాత్రమే రిజిస్ట్రేషన్లు ఆశాజనకంగా సాగాయి. మిగిలిన నెలల్లో వృద్ధి మందగించిందని సర్వేలు చెబుతున్నాయి. ముఖ్యంగా డిసెంబర్ నెలను 'పేలవమైన పనితీరు' ఉన్న నెలగా అధికారులు పేర్కొన్నారు. గత ఏడాది డిసెంబర్‌లో 1.15 లక్షల రిజిస్ట్రేషన్లు జరగ్గా.. ఈ ఏడాది కేవలం 1 లక్ష మాత్రమే నమోదయ్యాయి. దీనికి భిన్నంగా జూలై 2024లో 2 లక్షల రిజిస్ట్రేషన్లు జరగ్గా.. జూలై 2025లో అవి 1.65 లక్షలకు తగ్గిపోయాయి.అమ్మకాలు తగ్గినా ఆదాయం పెరగడానికి ప్రధానంగా రెండు కారణాలు కనిపిస్తున్నాయి. ఒకటి.. ప్రస్తుతం కొనుగోలుదారులు ఎక్కువగా బ్యాంకు రుణాల పై ఆధారపడుతున్నారు. ఎక్కువ లోన్ పొందడం కోసం ఆస్తి విలువను ఎక్కువగా చూపిస్తూ రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. మరో కారణం ఏంటంటే.. హైదరాబాద్ , దాని చుట్టుపక్కల జిల్లాల్లో భూముల ధరలు విపరీతంగా పెరగడం వల్ల.. ప్రజలు తప్పనిసరి పరిస్థితుల్లో ఎక్కువ విలువకే రిజిస్ట్రేషన్లు చేయాల్సి వస్తోంది. ప్రస్తుత మార్కెట్ పరిస్థితుల్లో గత ఏడాది కంటే 20 శాతం అదనపు ఆదాయం వచ్చినా అది పెద్ద విజయమేనని అధికారులు అభిప్రాయపడుతున్నారు.

# చెన్నమనేని రమేష్‌కు పెన్షన్ ఎలా ఇస్తారు

**కరీంనగర్, జనవరి6( వెలుతురు):**
బీఆర్ఎస్ నేత, వేములవాడ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ పౌరసత్వ వివాదం మరోమారు తెరపైకి వచ్చింది. భారత పౌరుడు కాదని హైకోర్టు తీర్పునిచ్చినప్పటికీ.. ఆయన మాజీ ఎమ్మెల్యే కోటాలో పెన్షన్ పొందడం వివాదాస్పదమైంది. కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఈ విషయంపై స్పందిస్తూ.. వెంటనే పెన్షన్ నిలిపివేయాలని గతంలో పొందిన ప్రయోజనాలను వెనక్కి తీసుకోవాలని అసెంబ్లీ సెక్రటరీని కోరారు.బీఆర్ఎస్ నేత చెన్నమనేని రమేష్ పౌరసత్వ వివాదం మరోసారి తెరపైకి వచ్చింది. ఆయన భారత పౌరుడు కాదని, ఎన్నికల్లో పోటీ చేసే సమయంలో జర్మనీ పౌరసత్వాన్ని దాచిపెట్టి మోసానికి పాల్పడ్డారని గతంలోనే హైకోర్టు తీర్పునిచ్చిన సంగతి తెలిసిందే. కోర్టు ఆయనకు రూ.30 లక్షల జరిమానా కూడా విధించింది. అయితే పౌరసత్వం లేదని తేలినప్పటికీ.. రమేష్ ఇప్పటికీ తెలంగాణ అసెంబ్లీ నుంచి నెలకు సుమారు రూ.60 వేలు మాజీ ఎమ్మెల్యే కోటాలో పెన్షన్‌ను పొందుతుండటం ఇప్పుడు వివాదాస్పదంగా మారింది. వేములవాడ కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఈ అంశంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. చెన్నమనేని రమేష్‌కు పెన్షన్ చెల్లింపులను వెంటనే నిలిపివేయాలని ఆయన అసెంబ్లీ సెక్రటరీని కోరారు. ఒక విదేశీయుడికి భారత ప్రభుత్వ నిధుల నుంచి పెన్షన్ ప్రయోజనాలు ఎలా కల్పిస్తారని ఆయన ప్రశ్నించారు.




గతంలో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో రమేష్ పొందిన జీతభత్యాలు, ఇతర ప్రభుత్వ ప్రయోజనాలను కూడా వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. 2024 డిసెంబర్‌లో హైకోర్టు ఇచ్చిన తీర్పును గుర్తు చేస్తూ.. వాస్తవాలను దాచిపెట్టి రమేష్ మోసానికి పాల్పడ్డారని శ్రీనివాస్ ఆరోపించారు.అసెంబ్లీ నిబంధనల ప్రకారం మాజీ ఎమ్మెల్యేలకు పెన్షన్, వైద్య ఖర్చులు వంటి సౌకర్యాలు ఉంటాయి. రమేష్ వేములవాడ నుంచి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైనందున.. 2023 డిసెంబర్ నుంచి ఆయనకు భారీగా పెన్షన్ అందుతోంది. దీనిపై ఆది శ్రీనివాస్ స్పందిస్తూ.. 'కోర్టు ఆదేశాల మేరకు ఆయన ఇప్పటికే రూ.30 లక్షల జరిమానా చెల్లించారు. అంటే ఆయన తప్పు చేశారని నిరూపితమైంది. అలాంటి వ్యక్తికి పెన్షన్ ఇవ్వడం ఏమాత్రం సమంజసం కాదు' అని వ్యాఖ్యానించారు. ఒకవేళ అసెంబ్లీ స్పీకర్ లేదా సెక్రటరీ దీనిపై తగిన చర్యలు తీసుకోకపోతే.. తాను మళ్లీ హైకోర్టును ఆశ్రయిస్తానని ఆది శ్రీనివాస్ హెచ్చరించారు.మరోవైపు.. ఈ వ్యవహారంపై న్యాయ నిపుణులు భిన్నమైన అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. రమేష్ భారత పౌరుడు కాదన్నది వాస్తవమని అయితే పెన్షన్ నిలిపివేత లేదా రికవరీపై నిర్ణయం తీసుకునే అధికారం కేవలం లెజిస్లేటివ్ సెక్రటరీకి ఉండదని మాజీ అడ్వొకేట్ జనరల్ కె. రామకృష్ణ రెడ్డి వెల్లడించారు. అసెంబ్లీ స్పీకర్ మాత్రమే దీనిపై తుది నిర్ణయం తీసుకోగలరని చెప్పారు. బాధితులు కోర్టు ద్వారా ఉత్తర్వులు పొందాల్సి ఉంటుందని అభిప్రాయపడ్డారు. కోర్టు తీర్పులో జీతభత్యాల రికవరీ గురించి గానీ, పెన్షన్ గురించి గానీ ఎక్కడా ప్రస్తావించలేదని, అందుకే ఆయనకు పెన్షన్ పొందే హక్కు ఉందని రమేష్ వర్గీయులు వాదిస్తున్నారు. కాగా, ప్రభుత్వం, అసెంబ్లీ స్పీకర్ ఈ అంశంపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

## ది రాజాసాబ్ సినిమా రన్‌టైమ్ 3గంటలెనా

### సినిమా టిక్కెట్ల ధరల పెంపునకు దరఖాస్తు

మూడు గంటల రన్‌టైమ్. ప్రస్తుతం పాన్ ఇండియా కథలన్నీ కాస్త అటూ ఇటూగా ఇదే నిడివితో వస్తున్నాయి. ఈ విషయంలో అగ్ర కథానాయకుడు ప్రభాస్ ఓ అడుగు ముందున్నారు. 'బాహుబలి' తర్వాత ఆయన చేసిన సినిమాలన్నీ ఇలాగే అలరించాయి. ఇప్పుడు మారుతి దర్శకత్వంలో ఆయన నటించిన హారర్ ఫాంటసీ థ్రిల్లర్ 'ది రాజాసాబ్' కూడా అదే బాటలో పయనిస్తోంది. సంక్రాంతి కానుకగా జనవరి 9నఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల సెన్సార్ పూర్తి చేసుకున్న ఈ మూవీ రన్‌టైమ్ బయటకు వచ్చింది. 3 గంటలా 9 నిమిషాలతో ప్రేక్షకులను సరికొత్త ప్రపంచంలో 'ది రాజాసాబ్' అలరించనుంది. సినిమాలో తల నరికే సన్నివేశానికి మాత్రం సెన్సార్ కట్ చెప్పింది. జనవరి 9న ఈ చిత్రం విడుదల కానుండగా, ఒకరోజు ముందుగానే అంటే జనవరి 8న రాత్రి స్పెషల్ ప్రీమియర్‌లను ఏర్పాటు చేసేందుకు చిత్ర బృందం సన్నాహాలు చేస్తోంది. ఇప్పటికే ఇందుకు సంబంధించిన అనుమతుల కోసం రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలకు దరఖాస్తు చేసుకుంది. తెలంగాణలో ఉదయం 4గంటల షోకు కూడా అనుమతి ఇవ్వాలని కోరింది. స్పెషల్ ప్రీమియర్ టికెట్ ధరను సింగిల్ స్క్రీన్‌లో రూ.800, మల్టీప్లెక్స్‌లలో రూ.1000 పెంచుకునేలా అనుమతి ఇవ్వాలని కోరింది. జనవరి 9న నుంచి 11 వరకూ సింగిల్ స్క్రీన్‌లో రూ.105 12 నుంచి 18వ తేదీ వరకూ రూ.62 మల్టీప్లెక్స్‌లో వరుస తేదీల్లో రూ.132, రూ.89 పెంచుకునేలా అనుమతి ఇవ్వాలని కోరింది. త్వరలోనే దీనిపై సినిమాటోగ్రఫీశాఖ అధికారులు నిర్ణయం తీసుకోనున్నారు. ఇందుకు సంబంధించిన ప్రకటన రాగానే బుకింగ్స్ ఓపెన్ అయ్యే అవకాశం ఉంది. ప్రభాస్ సరసన ముగ్గురు కథానాయికలు మాళవిక మోహనన్, రిద్ధికుమార్, నిధి అగర్వాల్ నటిస్తుండగా, సంజయ్‌దత్ ప్రతినాయకుడి పాత్ర పోషిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై విశ్వప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. తమన్ సంగీతం అందించిన పాటలు ఇప్పటికే యువతను ఆకట్టుకుంటున్నాయి.








## ప్యారిస్ లే గ్రాండ్ థియేటర్‌లో వారణాసి టీజర్ ప్రదర్శన

రాజమౌళి దర్శకత్వంలో మహేశ్ బాబు హీరోగా రానున్న చిత్రం 'వారణాసి' కోసం ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రం తాజాగా సరికొత్త రికార్డును తన ఖాతాలో వేసుకుంది. జనవరి 5న ఈ సినిమా టైటిల్ టీజర్‌ను పారిస్‌లోని లే గ్రాండ్ రెక్స్ థియేటర్‌లో ప్రదర్శించారు. ఇంటర్నేషనల్ ఆడియన్స్ నుంచి ఆ వీడియోకు మంచి స్పందన వచ్చింది. ఈ విషయం తెలుపుతూ లే గ్రాండ్ రెక్స్ తన అధికారిక సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టింది. దీంతో అక్కడ ప్రదర్శించిన తొలి భారతీయ సినిమా గ్లింప్స్‌గా 'వారణాసి' రికార్డు నెలకొల్పింది. ఇది ఇండియన్ సినిమాకు గొప్ప గుర్తింపు అని అభిమానులు భావిస్తున్నారు. గతంలో రజనీకాంత్ 'కబాలి', ప్రభాస్ 'బాహుబలి 2', 'సాహో' చిత్రాలను ఈ థియేటర్‌లో ప్రదర్శించారు. అయితే విడుదలకు ముందే భారీ స్థాయిలో గ్లింప్స్ లాంఛ్ ఈవెంట్ జరగడం ఇదే తొలిసారి కావడం విశేషం. యాక్షన్ అడ్వెంచర్ మూవీగా 'వారణాసి' సిద్ధమవుతోంది. ఇందులో మహేశ్‌బాబు 'రుద్ర' పాత్రలో నటిస్తోన్న విషయం తెలిసిందే. ఈ పవర్‌ఫుల్ పాత్ర కోసం ఆయన ప్రాచీన భారత యుద్ధ కళ కలరిపయట్టు నేర్చుకున్నారు. ఇందులో కొన్ని సన్నివేశాల్లో ఆయన రాముడిగానూ కనిపించనున్నారు. మందాకిని పాత్రలో ప్రియాంక చోప్రా, కుంభ పాత్రలో మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ నటిస్తున్నారు. ఐమ్యాక్స్ వెర్షన్‌లోనూ రూపొందుతున్న ఈ సినిమా 2027 వేసవిలో విడుదల కానుంది. ఈ చిత్రాన్ని 120 దేశాల్లో రిలీజ్ చేయాలని రాజమౌళి ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రం 2027 ఏప్రిల్ 9న విడుదల కానున్నట్లు రెండు రోజులుగా ప్రచారం జరుగుతోంది. దీనిపై అధికారిక సమాచారం కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు.

## ఉర్రూతలూగించేలా ప్రభాస్ నాచే.నాచే సాంగ్

రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం ది రాజా సాబ్‌పై ప్రేక్షకుల్లో అంచనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. దర్శకుడు మారుతి హారర్ ఫాంటసీ జానర్‌లో తెరకెక్కిస్తున్న ఈ సినిమాను సంక్రాంతి కానుకగా విడుదల చేయనుండటంతో ప్రచార కార్యక్రమాలు వేగం పెంచాయి. ఇప్పటికే విడుదలైన 'రెబల్ సాబ్', 'సహనా సహనా' పాటలు, 'రాజే యువరాజే' మ్యూజిక్ బిట్ సినిమాపై ఆసక్తిని పెంచగా, తాజాగా విడుదలైన మరో స్పెషల్ సాంగ్ చర్చనీయాంశంగా మారింది.సోమవారం ముంబైలో జరిగిన గ్రాండ్ ఈవెంట్‌లో 'నాచే నాచే' ఫుల్ వీడియో సాంగ్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. ఈ పాట 1982లో మిథున్ చక్రవర్తి నటించిన డిస్కో డ్యాన్సర్ సినిమాలోని సూపర్ హిట్ నంబర్ కోయి యహాన్ నాచే'కు ఆధునిక రీమిక్స్‌గా రూపొందింది. అప్పట్లో బప్పీ లహరి అందించిన ఒరిజినల్ ట్యూన్ దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించగా, దాదాపు నాలుగు దశాబ్దాల తర్వాత అదే పాటను నేటి ట్రెండ్‌కు తగ్గట్టుగా కొత్త రూపంలో ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. మ్యూజిక్ డైరెక్టర్ ఎస్. తమన్ ఈ పాటకు ఎనర్జిటిక్ బీట్ ఇచ్చారు. నకాష్ అజీజ్, బృందా కలిసి ఈ పాటను ఆలపించారు. 'నాచే నాచే' పాటలో ప్రభాస్ తన స్టైలిష్ స్వాగ్‌తో పాటు డ్యాన్స్‌లోనూ కొత్త కోణాన్ని చూపించారు. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ ముగ్గురూ గ్లామర్‌తో పాటు స్టెప్పుల విషయంలోనూ పోటీపడుతూ కనిపించారు. ప్రభాస్‌కు జోడీగా ముగ్గురు హీరోయిన్లు కనిపించడం ఈ పాటకు ప్రత్యేక ఆకర్షణగా మారింది. గ్రీస్‌లోని అందమైన లొకేషన్లలో భారీ స్థాయిలో షూట్ చేయడంతో పాట విజువల్స్ గ్రాండ్‌గా కనిపిస్తున్నాయి. కొత్త తరహా కాస్ట్యూమ్స్, స్టైలింగ్ కూడా అభిమానులను ఆకట్టుకుంటున్నాయి.ఈ పాటను హిందీ, తమిళ్ భాషల్లో విడుదల చేయగా, తెలుగు వెర్షన్‌ను ప్రత్యేకంగా రిలీజ్ చేయడం లేదని చిత్ర బృందం స్పష్టం చేసింది. తెలుగు ప్రేక్షకులు కూడా థియేటర్లలో హిందీ వెర్షన్‌లోనే ఈ పాటను చూడనున్నారు. ఈ నిర్ణయం సోషల్ మీడియాలో చర్చకు దారి తీసింది. సంక్రాంతి రేసులో ప్రభాస్ ఈసారి ఎలాంటి మ్యాజిక్ చూపిస్తాడో చూడాలని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.




## రొమాంటిక్ కామెడి జానర్‌లో నటించాలని ఉంది

### నటి దీపికా పడుకొనె వెల్లడి

తనకు రొమాంటిక్ కామెడీ చిత్రాల్లో నటించాలనుందని నటి దీపికా పదుకొణె చెప్పారు. ఆమె పుట్టినరోజు సందర్భంగా కొంతమంది అభిమానులతో ముచ్చటించారు. రొమాంటిక్ కామెడీ చిత్రాల్లో నటించాలని ఉందని, కచ్చితంగా చేస్తాను. నాకు చాలా ఇష్టమైన జానర్‌లలో అదీ ఒకటి. ప్రేక్షకులు కూడా అలాంటి సినిమాలను ఇష్టపడతారు. నేను, నా టీమ్ కొన్నిరోజులుగా ఇలాంటి కథల కోసం వెతుకుతున్నాం. కానీ, ప్రస్తుతం ఈ రకమైన చిత్రాలకు మద్దతు ఇచ్చే నిర్మాతలు చాలా తక్కువ మంది ఉన్నారు. ఇవి రాసే రైటర్స్ కూడా తగ్గిపోయారని దీపిక అన్నారు. ఒకవేళ ఆ సినిమా చేస్తే.. అందులో హీరోగా ధురంధర్ (రణ్‌వీర్‌సింగ్) అయితే ఓకే అని సరదాగా



బదులిచ్చారు.'ఓటీటీ వేదికగా అలాంటి చిత్రాల్లో నేను నటిస్తే మీరు బాధపడరు కదా?' అని దీపికా అభిమానులను అడిగారు. దీంతో త్వరలోనే ఈ స్టార్ హీరోయిన్ ఓటీటీ ఎంట్రీ ఇవ్వనున్నారా..? అంటూ వార్తలు మొదలయ్యాయి. చివరిగా దీపిక 'కల్కి 2898ఏడీ'లో సుమతిగా కనిపించి ఆకట్టుకున్నారు. ప్రస్తుతం షారుక్ సరసన 'కింగ్'లో నటిస్తున్నారు. అలాగే అల్లు అర్జున్ హీరోగా అట్లీ తెరకెక్కిస్తున్న ప్రాజెక్ట్‌లోనూ లీడ్ రోల్‌లో సందడి చేయనున్నారు.

## నేనిప్పడే పెళ్లి చేసుకోవడం లేదు

### రూమర్స్‌కు చెక్ పెట్టిన మీనాక్షి చౌదరి

'అనగనగా ఒక రాజు'తో ఈ సంక్రాంతికి అలరించడానికి సిద్ధమయ్యారు నటి మీనాక్షి చౌదరి . నవీన్ పొలిశెట్టితో కలిసి ఆమె నటించిన ఈ చిత్రం జనవరి 14న విడుదల కానుంది. దీని ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో మీనాక్షి తన పెళ్లంటూ వస్తోన్న రూమర్స్‌పై స్పందించారు. 'లక్కీ భాస్కర్' తర్వాత తల్లి పాత్రలు చేయడానికి మీకు ఆసక్తి లేదని చెప్పినట్లు వార్తలు వస్తున్నాయి.. నిజమేనా?' అనే ప్రశ్నకు ఆమె సమాధానమిచ్చారు. అసలు రూమర్స్ ఎలా సృష్టిస్తారో నాకు అర్థం కావట్లేదు. నేను అలాంటి కామెంట్స్ ఎక్కడా చేయలేదు. కథ, పాత్రకు ప్రాధాన్యమిస్తాను. కథ బాగుంటే ఎలాంటి పాత్రలోనైనా చేస్తాను. నేను పెళ్లి చేసుకోనున్నట్లు కూడా ఇటీవల ఎన్నో వార్తలు వచ్చాయి. అలాంటి రూమర్స్ విని నేను అలసిపోయాను. వాటిలో నిజం లేదు. నేను ఇప్పుడే పెళ్లి చేసుకోవడం లేదు' అని మీనాక్షి స్పష్టతనిచ్చారు. టాలీవుడ్ యంగ్ హీరోతో మీనాక్షి ప్రేమలో ఉన్నట్లు ఇటీవల జోరుగా ప్రచారం జరిగిన విషయం తెలిసిందే. కొన్ని రోజులుగా వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారని త్వరలోనే పెళ్లి చేసుకోనున్నట్లు వార్తలు వచ్చాయి. ఇటీవల ఆమె టీమ్ ఈ రూమర్స్‌ను ఖండించినప్పటికీ ఇవి ఆగలేదు. ఇప్పుడు ఏకంగా మీనాక్షినే దీనిపై స్పష్టతనిచ్చి చెక్ పెట్టారు.



## తెలుగు తెరపై సంక్రాంతి సందడి

### ఏకంగా ఐదు తెలుగు, రెండు డబ్బింగ్ సినిమాల విడుదల

### 7న మూవీ ట్రైలర్ల విడుదలకు సన్నాహాలు

సంక్రాంతి సీజన్ వచ్చిందంటే టాలీవుడ్‌లో పోటీ మామూలుగా ఉండదు. ఈసారి ఆ పోటీ మరింత హాట్‌గా మారింది. మార్కెట్ ఉన్న స్టార్ హీరోలతో పాటు పరభాషా హీరోలు కూడా రంగంలోకి దిగుతుండటంతో థియేటర్లు సందడితో నిండబోతున్నాయి. జనవరి 9 నుంచి 14 మధ్య ఐదు భారీ సినిమాలు విడుదలకు సిద్ధమవుతుండగా, వాటి ప్రమోషన్లు కూడా అదే స్థాయిలో జోరుగా సాగుతున్నాయి. విజయ్, శివకార్తికేయన్ వంటి స్టార్ హీరోల సినిమాలు పక్క భాషల్లో విడుదలవుతుండగా, తెలుగులో 'ది రాజా సాబ్', 'మన శంకర వరప్రసాద్ గారు', 'భర్త మహాశయులకు విజ్ఞప్తి', 'అనగనగా ఒక రాజు', 'నారీ నారీ నడుమ మురారి' వంటి చిత్రాలు సంక్రాంతి బరిలో నిలిచాయి. ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించేందుకు ట్రైలర్లు, సాంగ్స్, గ్రాండ్ ఈవెంట్స్‌తో మేకర్స్ గట్టి ఎ÷–లాన్ చేస్తున్నారు. ఈ క్రమంలో జనవరి 7వ తేదీ టాలీవుడ్ క్యాలెండర్‌లో ప్రత్యేక రోజుగా మారింది. ఒకే రోజున నాలుగు పెద్ద ఈవెంట్లు జరగనున్నాయి. ఇది ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ప్రమోషన్లలో భాగంగా రెండు ట్రైలర్ లాంచ్ ఈవెంట్స్, ఒక భారీ ప్రీ రిలీజ్ ఈవెంట్, మరో ప్రమోషనల్ ఈవెంట్ ఒకే రోజున ఎ÷–లాన్ చేయడం ఆసక్తికరంగా మారింది. మెగాస్టార్ చిరంజీవి నటించిన 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రానికి జనవరి 7న హైదరాబాద్‌లో ఘనంగా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించనున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. దీనికి 'మెగా విక్టరీ ప్రీ రిలీజ్ ఈవెంట్' అనే టైటిల్ పెట్టారు. వేదిక వివరాలు ఇంకా వెల్లడించకపోయినా, ఈ కార్యక్రమంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. అదే రోజు సాయంత్రం 4.05 గంటలకు రవితేజ హీరోగా నటించిన 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' ట్రైలర్ లాంచ్ ఈవెంట్ జరగనుంది. అలాగే జనవరి 7 సాయంత్రం 6.04 గంటలకు నవీన్ పోలిశెట్టి నటించిన 'అనగనగా ఒక రాజు' ట్రైలర్ విడుదల కార్యక్రమం ప్లాన్ చేశారు. అంతేకాదు, ప్రభాస్ నటించిన 'ది రాజా సాబ్' సినిమా నుంచి కూడా అదే రోజు మరో ప్రమోషనల్ ఈవెంట్ ఉండొచ్చన్న ప్రచారం వినిపిస్తోంది. ఇలా ఒకే రోజున, అది కూడా కేవలం రెండు గంటల వ్యవధిలో రెండు ట్రైలర్ లాంచ్‌లు జరగడం, దానికి తోడు మెగా ప్రీ రిలీజ్ ఈవెంట్ ఉండటం ఇండస్ట్రీలో చర్చకు దారి తీస్తోంది. సంక్రాంతి బాక్సాఫీస్ పోటీలో ఎవరి వ్యూహం ఫలిస్తుందో, ఏ సినిమా జనాలను ఎక్కువగా ఆకట్టుకుంటుందో చూడాలి. జనవరి 7 తర్వాత టాలీవుడ్ హీట్ మరింత పెరగడం ఖాయమనే మాట వినిపిస్తోంది.



# క్రాప్ హాలీడే ఇచ్చిన ప్రాజెక్టు నుంచి నీళ్లు ఎత్తిపోస్తారా

**- జూరాల నుంచి నీళ్లు ఎత్తిపోయడం అసాధ్యం**

**- కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ మాజీ మంత్రి లక్ష్మారెడ్డి**



**మహబూబ్‌నగర్,జనవరి6( వెలుతురు):** జూరాల నుంచి పాలమూరు లిఫ్ట్ పెడితే ఒక్క చుక్క నీరు కూడా రాదని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఎన్ని రోజులు పంపింగ్ చేసినా లాభం ఉండదని అన్నారు. మహబూబ్ నగర్ జిల్లాను ఎడారిగా మార్చే ఆలోచనలు చేస్తున్నారని అన్నారు. దీనిపై ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రజలు ఆలోచన చేయాలని కోరారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎందుకు ఈ ప్రాజెక్టు గురించి కాంగ్రెస్ నాయకులు మాట్లాడలేదని ప్రశ్నించారు. యాసంగిలో జూరాల ప్రాజెక్టు కింద ఆయకట్టుకు క్రాప్ హాలీ డే ఇచ్చారని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి గుర్తుచేశారు. క్రాప్ హాలీడే ఇచ్చిన ప్రాజెక్టు నుంచి నీళ్లు ఎత్తిపోస్తారా అని ప్రశ్నించారు. జూరాల నుంచి నీళ్లు ఎత్తిపోయడం అసాధ్యమని పేర్కొన్నారు. కాంగ్రెస్ నేతలు మళ్లీ తొండి మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ నేతలు అజ్ఞానంతో మాట్లాడటం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. బూత్‌పూర్ రిజర్వాయర్ నుంచి నీటిని ఎలా ఎత్తిపోస్తారని ప్రశ్నించారు. పాలమూరులో పడావు పడ్డ ప్రాజెక్టులపై గులాబీ పార్టీ సమరభేరీ మోగించింది. ఈ క్రమంలో జూరాల ప్రాజెక్టును మాజీ మంత్రులు నిం‌గిరెడ్డి నిరంజన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్‌లతో కూడిన బీఆర్ఎస్ ప్రతినిధుల బృందం సందర్శించింది. నార్లపూర్ పంప్‌హౌజ్, రిజర్వాయర్, ఏదుల పంప్‌హౌజ్, కరివెన రిజర్వాయర్లను సందర్శించారు. ప్రాజెక్టులను పడావు పెట్టిన ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అట్టర్ ఎ÷-లాప్ అవుతుందని విమర్శించారు. కొడంగల్ లిఫ్ట్‌తో ప్రజాధనం కచ్చితంగా వృథా అవుతుందని అన్నారు. కేసీఆర్ గొప్పగా ప్రాజెక్టు డిజైన్ చేస్తే.. దాన్ని పడావు పెట్టారని మండిపడ్డారు. కాల్వలకు టెండర్లు పిలిచి పూర్తి చేస్తే ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలకు నీళ్లు వస్తాయని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి అవగాహన లేకుంటే నిపుణులతో మాట్లాడి తెలుసుకోవాలని సూచించారు. మొబిలైజేషన్ అడ్వాన్సులు ఇచ్చి కమిషన్లు దండుకున్న ఘనత కాంగ్రెస్ పాలకులదే అని లక్ష్మారెడ్డి విమర్శించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు 90 శాతం పూర్తయ్యాయని గుర్తుచేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చి ఉంటే ఆరు నెలల్లోనే పాలమూరు ప్రాజెక్టు పూర్తయ్యేదని అన్నారు. ప్రాజెక్టులు పూర్తి చేయకుండా నోటికొచ్చిన అబద్దాలు మాట్లాడుతున్నారని లక్ష్మారెడ్డి మండిపడ్డారు. చంద్రబాబుకు చెప్పి రాయలసీమ ప్రాజెక్టును ఆపించానని అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి అంటే.. ఆ వ్యాఖ్యలను ఏపీ ప్రభుత్వం తీవ్రంగా ఖండించిందని తెలిపారు.

## పాలమూరు మళ్లీ దివాలా తీసేలా కుట్రలు

**- కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ శ్రీనివాస గౌడ్**



**మహబూబ్‌నగర్,జనవరి6( వెలుతురు):** ఉమ్మడి ఏపీలో అత్యంత దారుణంగా నష్టపోయిన జిల్లా పాలమూరు అని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. పాలమూరు జిల్లాను మంత్రులు ఎవరూ పట్టించుకోలేదని తెలిపారు. ఆస్తులు కూడబెట్టుకున్నారు తప్ప రైతులను ఆదుకోలేదని విమర్శించారు. పాలమూరులో పడావు పడ్డ ప్రాజెక్టులపై గులాబీ పార్టీ సమరభేరీ మోగించింది. ఈ క్రమంలో జూరాల ప్రాజెక్టును మాజీ మంత్రులు నింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్‌లతో కూడిన బీఆర్ఎస్ ప్రతినిధుల బృందం సందర్శించింది. నార్లపూర్ పంప్‌హౌజ్, రిజర్వాయర్, ఏదుల పంప్‌హౌజ్, కరివెన రిజర్వాయర్లను సందర్శించారు. ప్రాజెక్టులను పడావు పెట్టిన ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ఉమ్మడి ఏపీలో రెండు ట్రిబ్యునల్‌లు ఏర్పాటైనా పాలమూరును పట్టించుకోలేదని అన్నారు. జూరాల ప్రాజెక్టు మొత్తం ఎండిపోతుందని శ్రీనివాస్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. యాసంగి పంటలకు జూరాల ఆయకట్టుకు క్రాప్ హాలీడే ఇచ్చారని తెలిపారు. ఈ జూరాల నుంచి 70 టీఎంసీల నీటిని ఎత్తిపోస్తారా అని ప్రశ్నించారు. ఇదేం ప్రభుత్వం? అసలు నీళ్ల మీద సోయి ఉందా అని నిలదీశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును 90 శాతం పూర్తి చేసుకున్నామని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. తట్టెడు మన్ను తీయకుండా బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తారా అని కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. పాలమూరు మళ్లీ దివాలా తీసేలా కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. పాలమూరును సస్యశ్యామలం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని స్పష్టం చేశారు. రాజకీయ కోణంలో చూడకుండా పాలమూరు బాగు చేయాలని సూచించారు. ఎట్టిపరిస్థితుల్లోనూ 45 టీఎంసీలకు ఒప్పుకోమని తెలిపారు. మా పాలమూరు జిల్లాకు కేటాయించిన నీళ్లు మాకు ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అప్పుడు మీరిచ్చిన నీళ్ల కంటే డబుల్ నీళ్లను కేటాయించుకుంటామని తెలిపారు.

## భోగాపురం పూర్తి చేసిన ఘనత బాబుదే

**- అన్ని పనులు దగ్గరుండి చేయించిన చంద్రబాబు**

**- వైకాపా పాత్ర కించిత్తు కూడా లేదన్న పట్టాభి**



**అమరావతి, జనవరి6 ( వెలుతురు) :** భోగాపురం విమానాశ్రయానికి అనుమతులు తీసుకుని రావడంతో పాటు, పూర్తి చేసిన ఘనత సిఎం చంద్రబాబుకు దక్కుతుందని తెదేపా నేత పట్టాభిరామ్ అన్నారు. పట్టుదలతో విమానాశ్రయం పూర్తి చేయించిన చంద్రబాబు అభినదనీయుడన్నారు. అయితే దీనికి అనుమతులు తెచ్చామంటూ వైకాపా అవాస్తవాలు ప్రచారం చేస్తోందని పట్టాభిరామ్ అన్నారు. 2016లోనే సైట్ క్లియరెన్స్ అనుమతులను సీఎం చంద్రబాబు సాధించారని చెప్పారు. భూసేకరణతో పాటు రైతులకు నష్టం జరగకుండా జీవో ఇచ్చారన్నారు. విమానాశ్రయానికి చంద్రబాబే అంకురార్పణ చేశారని వివరించారు. భోగాపురం విమానాశ్రయంపై పట్టాభి ప్రజెంటేషన్ ఇచ్చారు. భోగాపురం విమానాశ్రయానికి చంద్రబాబు ఎస్‌పీవీ ఏర్పాటుచేశారు. దీనికోసం అధికారులను నియమించారు. చంద్రబాబు క్రెడిట్ చోరీ చేస్తున్నట్లు వైకాపా పేటీఎం బ్యాచ్‌లు ఆరోపిస్తున్నాయి. వైకాపా పాత్ర ఇక్కడ ఏమీ లేకపోయినా తామే చేసినట్లు చెప్పుకొంటున్నారు. విమానాశ్రయం నిర్మాణాన్ని అడ్డుకుంటామని పార్టీ నేతలు గతంలో వ్యాఖ్యానించారు. భోగాపురం ఎయిర్‌పోర్టు క్రెడిట్ చంద్రబాబుకే దక్కుతుంది. ఈ ప్రాజెక్టు వేగవంతానికి 2017లోనే స్టీరింగ్ కమిటీ ఏర్పాటైంది. కీలకమైన పర్యావరణ అనుమతులు తీసుకొచ్చాం' అని పట్టాభి వివరించారు.

## తీవ్రం అవుతున్న పిచ్చికుక్కల బెడద

**- భైంసాలో ఒక్కరోజే 50 మందిపై దాడి**



**నిర్మల్,జనవరి6( వెలుతురు):** కుక్కల స్వైర విహారంతో జనం బెంబేలెత్తి పోతున్నారు. అవి దాడి చేసినప్పుడు హడావిడి చేస్తున్న అధికారులు తరవాత మరిచి పోతున్నారు. గ్రామం నుంచి పట్టణం వరకు కుక్కల బెడద తీవ్రం అవుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. తాజా నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో ఓ పిచ్చి కుక్క బీభత్సం సృష్టించింది. సోమవారం ఒక్కరోజే 50మందిపై దాడిచేసి గాయపరిచింది. ఈ పిచ్చికుక్క దాడిలో నలుగురు చిన్నారులు, 20 మంది మహిళలు, 26 మంది పురుషులు తీవ్రంగా గాయపడ్డారు. బాధితులను వెంటనే ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. ఈ ఘటనతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. భైంసా ప్రభుత్వ ఆస్పత్రిలో కుక్క కాటు బాధితులు భారీగా చేరారు. ఆస్పత్రి వైద్యులు తక్షణం మెడికల్ సహాయం అందిస్తున్నారు. పిచ్చి కుక్కలను పట్టుకోవడంలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. పలుమార్లు ఫిర్యాదు చేసినా అధికారుల నుంచి సరైన పరిష్కారం రాలేదని ఆవేదన చెందుతున్నారు. శునకాల దాడులతో తీవ్ర భయాందోళన చెందుతున్నామని వాపోయారు. తమ ప్రాణాలను కాపాడటానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. పిచ్చి కుక్కల దాడులపై ప్రభుత్వం, మున్సిపల్ అధికారులు సరైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. శునకాల దాడులు ప్రతిరోజూ పెరిగిపోతున్నాయని చెబుతున్నారు. అధికారులు సకాలంలో స్పందించకపోతే తీవ్ర ఆందోళనలు చేపడతామని ప్రజలు హెచ్చరించారు. అధికారులు త్వరగా పిచ్చి కుక్కలను పట్టుకోవాలని, వాటి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆశిస్తున్నారు.

# భోగాపురం ఎయిర్‌పోర్ట్ ఘనత కూటమిదే

**- ప్రచారం చేసుకోవడం వైకాపాకు అలవాటే**

**- మండిపడ్డ ఎపి బిజెపి చీఫ్ పిఎన్‌వి మాధవ్**



**విశాఖపట్నం,జనవరి6( వెలుతురు):** భోగాపురం ఎయిర్‌పోర్ట్ ఘనత కూటమి ప్రభుత్వ విజయమని, ఈ ఘనత తమదేనంటూ ప్రచారం చేస్తున్న వైసీపీపై ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ మండిపడ్డారు. ఏ పనీచేయని వైకాపాకు ఇలాంటి ప్రచారాలు చేసుకోవడం అలవాటేనన్నారు. మంగళవారం విశాఖపట్నంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ భోగాపురం ఎయిర్‌పోర్ట్ ఘనత నూటికి నూరు శాతం కూటమిదేనని ఆయన స్పష్టం చేశారు. అందులో ఏ మాత్రం సందేహం లేదన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో అరాచకం సృష్టించి.. సంపద లేకుండా చేశారని మండిపడ్డారు. ఇప్పుడన్నీ తామే చేశామని వైసీపీ నేతలు చెబుతారని ఆయన వ్యంగ్యంగా అన్నారు. భోగాపురం ఏయిర్‌పోర్టు వల్ల మంచి జరుగుతుందని.. దీనిని స్వాగతించాలని వైసీపీ నేతలను తాను కోరుతున్నామని పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల నీటి ప్రాజెక్టులు, కృష్ణా, గోదావరి నదీ జలాల వాటా సమస్యలు పరిష్కరించుకోవడానికి ట్రిబ్యునల్స్ ఉన్నాయని గుర్తు చేశారు. బచావత్ ట్రైబునల్ కూడా సమావేశమైందన్నారు. ఏదైనా రాష్ట్రాల్లో నీటి సమస్యలు, అభ్యంతరాలు ఉంటే.. ఆయా రాష్ట్రాల ముఖ్య మంత్రులు చెబుతారని వివరించారు. ఆ సమస్యలను సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవాలని సూచించారు. ఏపీ ప్రభుత్వం వ్యూహాత్మకంగా కొన్ని కొత్త ప్రాజెక్టులను ప్రకటించిందన్నారు. అలాగే పాత ప్రాజెక్టులను పూర్తి చేసుకొని ముందుకు వెళ్తోందన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టు కెనాల్ పూర్తి చేసి.. కుప్పం వరకు నీళ్ల అందిస్తామని ఈ సందర్భంగా బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ ప్రకటించారు. త్వరలోనే పురుషోత్తపట్నం పూర్తి స్థాయి పనులు ప్రారంభమవుతాయని.. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పనులు వేగవంతం అవుతున్నాయని తెలిపారు. ప్రాజెక్టులన్నీ పూర్తయితే.. ఏపీ సమగ్రాభివృద్ధి శరవేగంగా జరుగుతుందని రాష్ట్ర బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ విశ్వాసం వ్యక్తం చేశారు.

## 10 నుంచి 16 వరకు సంక్రాంతి సెలవులు

**- తెలంగాణ ప్రభుత్వం ప్రకటన**




**హైదరాబాద్,జనవరి6( వెలుతురు):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్రాంతి సెలవులను ప్రకటించింది. జనవరి 10వ తేదీ నుంచి 16వ తేదీ వరకు అన్ని పాఠశాలలకు సంక్రాంతి సెలవులు ఇస్తున్నట్లు ప్రభుత్వం అధికారికంగా వెల్లడించింది. ఈ సెలవులు ప్రభుత్వ, ప్రైవేటు, వాణిజ్య పాఠశాలలకు వర్తిస్తాయని పేర్కొంది. జనవరి 16వ తేదీన కనుమ రోజును పురస్కరించుకుని ఐచ్ఛిక సెలవు కూడా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. కనుమ రోజున రైతులు తమ పండుగను ప్రత్యేకంగా చేసుకుంటారు. కనుమ రోజున ఉత్సవాలు, పండుగ సంబరాలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. జనవరి 17వ తేదీ నుంచి అన్ని పాఠశాలలు తిరిగి ప్రారంభమవుతాయని స్పష్టం చేసింది. ప్రభుత్వం సెలవులు ప్రకటించడంతో విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. హాస్టళ్లలో ఉండే విద్యార్థులను తమ ఇళ్లకు తీసుకురావడానికి తల్లిదండ్రులు ప్లాన్ చేసుకుంటున్నారు.




Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com